ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 161 పేజీలు: 12 వెల: 6.50

కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలిచ్చిన తమిళ సిఎం

ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర: ఇజ్రాయెల్ 9లో

# కట్టుకథల కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

### పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రి మండలి
### తప్పుడు ప్రచారాల బాధ్యులపై కేసులు కఠినతరం: సిఎం చంద్రబాబు
### అమరావతిలో రెండోవిడత భూములిచ్చే రైతులకు సాగు రుణమాఫీకి ఆమోదం
### ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలకు భూకేటాయింపు
### కేబినెట్ భేటీలో 30పైగా అంశాలకు ఆమోదం


శుక్రవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,జులై 10, ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లోను, కొన్ని మీడియా ప్రసారాల్లో వస్తున్న ఫేక్ వార్తలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులపరమైన అంశాలు, తప్పుడు వార్తలను కొందరు ఉద్దేశపూర్వకంగానే వేగంగా వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం వెంటనే టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 10 మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్‌కు రూ.9,355 కోట్ల మంజూరుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు 2,943 తాగునీటి పథకాలు రూ.1,811 కోట్లతో చేపట్టేందుకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో దాదాపు 30కి పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశంలో సోషల్ మీడియా అంశంపై ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై డీజీపీ, ఇతర పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియోలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను అడ్డం పెట్టుకుని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అనంతపురంలో తోపుదుర్తి దాడులకు కుట్రలు పన్ని రెచ్చగొట్టే ట్రాప్ వేశాడని మంత్రులు చర్చించారు. ఫేక్ వార్తల నియంత్రణకు హోం, న్యాయ శాఖలు కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించినట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. వాట్సాప్ యూజర్ నేమ్ వస్తే ఈ సమస్యలు మరింత పెరుగుతాయని డీజీపీ అభిప్రాయ పడ్డారు. సైబర్ క్రైమ్ సమస్యల పరిష్కారానికి ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై నిరంతరం నోటి విరోచనాలు చేసుకునే ఇటువంటి మానసిక రోగులకు చట్టం పవర్ చూపించాల్సిందేనని మంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చారు. సోషల్ మీడియా నేరగాళ్లపై నమోదవుతున్న కేసులను కోర్టుల్లో బలంగా వాదించడానికి, నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చేయడానికి అవసరమైతే ప్రత్యేకంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలని కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సైబర్ క్రైమ్ చట్టాలను మరింత కఠినంగా అమలు చేస్తూ, ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో విచారణ జరిపించేలా న్యాయపరమైన మౌలిక వసతులను బలోపేతం చేయాలని ఐటీ, హోంశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విశాఖలో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతి జిల్లాలో 63 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుపై చర్చ జరిగింది. పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్రంలో కాన్సర్ట్‌ల నిర్వహణ, కాన్సర్ట్‌లకు ప్రత్యేక విధానం ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అదేవిధంగా రూ.50కోట్లతో పర్యాటక ప్రచారానికి ఆమోదం >>2


శుక్రవారం ఆక్లాండ్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్ ప్రధాని లక్సన్

## ఆక్లాండ్‌లో ప్రధాని మోడీకి అపూర్వ స్వాగతం

### ప్రొటోకాల్ పక్కనపెట్టి మోడీకి స్వాగతం పలికిన న్యూజిలాండ్ ప్రధాని లక్సన్

**ఆక్లాండ్,జులై 10:** మూడు దేశాల విదేశీ పర్యటనలో భాగంగా చివరి దశలో న్యూజిలాండ్‌కు చేరిన ప్రధాని నరేంద్రమోడీకి న్యూజిలాండ్ ప్రధాని ఘనంగా స్వాగతంపలికారు. శుక్రవారం ఆయన ఆక్లాండ్‌నగరంలో అడుగు పెట్టారు. ఒక భారత ప్రధాని న్యూజిలాండ్లో పర్యటించడం ఇదే తొలిసారి కావడంవిశేషం. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ >>2

# కాల్పుల విరమణ ముగిసిందని చెప్పేశా

### ఇరాన్‌తో చర్చలకు అభ్యంతరంలేదు: ట్రంప్



**వాషింగ్టన్,జులై 10:** ఇరాన్ మళ్లీ చర్చలు కొనసాగించాలని అమెరికాను సంప్రదించిందని, అందుకు అమెరికా అంగీకరించినప్పటికీ ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న కాల్పుల విరమణ (సీజ్‌ఫైర్) ఇక ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ మేరకు ట్రంప్ పోస్టు చేశారు."ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ మాతో చర్చలు కొనసాగించాలని కోరింది. అందుకు మేము అంగీకరించాం. అయితే కాల్పుల విరమణ ఇక ముగిసిందని వారికి స్పష్టంగా తెలియజేశామని ట్రంప్ పేర్కొన్నారు. పోస్టు చివరలో ఈ విషయంపై మీ దృష్టికి ధన్యవాదాలు అంటూ తన సంతకం కూడా జత చేశారు. అమెరికా దౌత్యపరమైన చర్చలకు తలుపులు తెరిచి ఉంచినప్పటికీ, ప్రస్తుతం ఇరాన్‌తో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లో లేదని ట్రంప్ స్పష్టం చేశారు. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య జూన్ నెలలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కుదిరిన అవగాహన ఒప్పందంలో భాగంగా తాత్కాలిక కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం 60 రోజుల పాటు శత్రుత్వ చర్యలను నిలిపివేసి, ఇరాన్ అణు కార్యక్రమం, ఆర్థిక ఆంక్షల సడలింపు, హార్ముజ్ >>2

# భారీగా కొరియా పెట్టుబడులు

### శాశ్వత భాగస్వామ్యాలు నిర్మించడమే లక్ష్యం
### ఎపి పట్ల విశ్వాసానికి కియా మోటార్స్ పెట్టుబడి నిదర్శనం
### సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్, కొరియా రోడ్‌షోలో మంత్రి లోకేష్ పిలుపు



సియోల్‌లో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న ఎపి మంత్రి లోకేష్

**విజయవాడ,జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ, కొరియా భాగస్వామ్యంలో మరో అధ్యాయాన్ని లిఖించబోతున్నాం. పెట్టుబడిదారులతో శాశ్వత భాగస్వామ్యాలు నిర్మించడమే మా లక్ష్యమని ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. కొరియాతో ఆంధ్రప్రదేశ్ ది విజయవంతమైన భాగస్వామ్యం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో కొరియా కంపెనీలు భాగస్వామ్యం కావాలని విద్య, పిలుపునిచ్చారు. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా సియోల్ లో 31వ సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పార్ట్ నర్ షిప్ సమ్మిట్ సౌత్ కొరియా పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన రోడ్ షో లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సియోల్‌లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ మీ మధ్య ఉండటం ఎంతో గౌరవంగా ఉంది. అంతకంటే ముఖ్యంగా, ఇప్పటికే వేలాది మంది జీవితాలను మార్చిన, భవిష్యత్తులో ఆసియాలో అత్యంత కీలకమైన ఆర్థిక భాగస్వామ్యాల్లో ఒకటిగా నిలిచే సామర్థ్యం ఉన్న ఈ భాగస్వామ్యానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. పెట్టుబడిదారులతో శాశ్వత భాగస్వామ్యాలు నిర్మించడమే మా లక్ష్యం అన్నారు.ఏపీలో 2024లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నా లక్ష్యం ప్రపంచాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తీసు కురావడం అన్నారు., ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచానికి పరిచయం >>2

# ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువులు

### బఫర్ స్టాక్‌తో ప్రభుత్వం అప్రమత్తం
### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జులై 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతోపాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జులై 10వ తేదీ నాటికి 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలవారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను నిల్వ ఉంచామని, ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ గోదాముల్లో భద్రపరుస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 3,69,646 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో >>2

# ఎన్ఐఎ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు

### హైకోర్టులో 'రిజిస్ట్రార్' పోస్టుకు గ్రీన్ సిగ్నల్: మంత్రి ఎన్ఎండి ఫరూక్




**విజయవాడ, జులై 10,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో న్యాయ శాఖకు సంబంధించిన రెండు కీలకమైన ప్రతిపాదనలకు ఆమోదం లభించిన విషయాన్ని మంత్రి ఫరూక్ వెల్లడించారు.జాతీయ దర్యాప్తు సంస్థ చట్టం, 2008 కింద నమోదయ్యే కేసులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులను ఏర్పాటు చేయాలని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలకు ఆదేశించినట్లు ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో విజయవాడ, విశాఖలో ఎన్ఐఏ కేసుల విచారణ కోసం రెండు నోటిఫై చేసిన కోర్టులు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.కాగా రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 20 ఎన్ఐఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 19 కేసులు విశాఖపట్నంలోని 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టులో, విజయవాడలోని 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టులో ఒక కేసు పెండింగ్‌లో ఉందన్నారు.విశాఖలో ఎన్ఐఏ కేసుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం పరిధిగా ఉండేలా విశాఖలో జిల్లా మరియు సెషన్స్ జడ్జి స్థాయిలో ఒక ప్రత్యేక ఎన్ఐఏ కోర్టును ఏర్పాటు చేయడం అవసరమని హైకోర్టు అభిప్రాయ పడిందన్నారు. విశాఖలో జిల్లా మరియు సెషన్స్ జడ్జి స్థాయిలో ఒక ప్రత్యేక ఎన్ఐఏ కోర్టును ఏర్పాటు చేయడం, ఆ కోర్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం పరిధిగా ఉండేలా నిర్ణయించడం, అలాగే దీనిని నిర్వహించడానికి ఒక స్పెషల్ జడ్జితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని కేటాయించాలని చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం >>2

# మరో 100 ఎంబిబిఎస్ సీట్లు

### ఎన్ఎంసి గ్రీన్ సిగ్నల్
### రాష్ట్రంలో వైద్య విస్తరణకు కీలకముందడుగు



**విజయవాడ,జూలై 10.ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్య విస్తరణకు మరో కీలక ముందడుగు పడింది. 202627 విద్యా సంవత్సరానికిఅదనంగా కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో 75, నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 25 ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) లెటర్ ఆఫ్ పర్మిషన్ (ఎల్ఓపీ) మంజూరు చేసింది. దీంతో రాష్ట్రానికి మొత్తం 100 అదనపు ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంసీ తాజా అనుమతితో కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 175 నుంచి 250కు పెరిగింది. నెల్లూరులోని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ల సంఖ్య 175నుంచి 200కు చేరుకుంది. ఈ పెంపుతో రాష్ట్రంలో >>2

# జనాభా దామాషాలో బిసి రిజర్వేషన్లు


### సమగ్ర కులగణన చేపట్టాలి
### రిజర్వేషన్లపై విధించిన 50శాతం పరిమితిని తొలగించాలి
### బిసి రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తేవాలి: మహాధర్నాలో బిసి నేతలు


మహాధర్నా నిర్వహిస్తున్న బిసి నేతలు


**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** సమగ్ర కులగణన చేసి జనాభా దామాషాలో బీసీ రిజర్వేషన్లు పెంచాలి , రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితి ఎత్తివేయాలి. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి, కులగణన చేపట్టిన తర్వాతే ఏపీలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి. బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తేవాలి, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి, విద్యా ఉద్యోగాల వలె బిసి రాజకీయ రిజర్వేషన్లలో ఏబిసిడి లుగా వర్గీకరించాలి. బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించకపోతే ఆగస్టులో ఢిల్లీని ముట్టడిస్తాం అని బీసీ మహాధర్నా లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్ >>2

# కడపలో మరో కరోనా కేసు

### పాజిటివ్ నిర్ధారణ వ్యక్తిని పరామర్శించిన కమిషనర్, ఎంహెచ్ఓ



**కడప కార్పొరేషన్, జులై 10 ప్రభాతవార్త:** కరోనా కేసులు (కోవిడ్ 19) నమోదు కలకలం రేపుతోంది. కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. కడప నగర పరిధిలోని మాసాపేట ప్రాంతంలో కరోనా వైరస్‌కు సంబంధించి పాజిటివ్ కేసు నమోదైన నేపథ్యంలో కడప నగరపాలక సంస్థ కమిషనర్ డా. పి. భవాని ప్రసాద్, ప్రజా వైద్య అధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ లు శుక్రవారం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వ్యక్తిని స్వయంగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అలాగే వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి >>2



శుక్రవారం మెల్‌బోర్న్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనితో ప్రధాని మోడీ

# ప్రధాని మోడీకి అపూర్వ స్వాగతం

>> లక్సన్ స్వయంగా విమానాశ్రయానికి విచ్చేసి, ప్రధాని మోడీని ఆలింగనం చేసుకుని అత్యంత ఆత్మీయంగా, ఘనంగా స్వాగతం పలికారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా పర్యటనల అనంతరం ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా వన్ ప్రత్యేక విమానం ఆక్లాండ్ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. విమానం దిగి వచ్చిన ప్రధాని మోడీకి న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ప్రోటోకాల్‌ను పక్కనబెట్టి మరీ ఘనంగా స్వాగతం పలికారు. ఇద్దరు ప్రపంచ దేశాల నేతలు ఎంతో ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. గడచిన నాలుగు దశాబ్దాలకు పైగా కాలంలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో జరుపుతున్న తొలి అధికారిక పర్యటన ఇదే కావడం విశేషం. ప్రధాని లక్సన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు నరేంద్ర మోడీ ఇక్కడ రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. గతేడాది 2025 మార్చిలో న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ భారతదేశంలో అధికారిక పర్యటన జరిపిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన ఇరు దేశాల బంధానికి కొత్త ఊపునివ్వగా, భారత్‌న్యూజిలాండ్ మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా కుదిరింది. ఆ ఒప్పందం జరిగిన కొన్ని నెలలకే ప్రధాని మోడీ ఈ పర్యటనకు రావడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక సంబంధాల పూర్తి పరిధిని కవర్ చేస్తూ విస్తృతమైన చర్చలు జరుపుతారు. ముఖ్యంగా ఆర్థిక, వాణిజ్య, వ్యాపార సహకారాన్ని మరింత ఉన్నత స్థాయికి విస్తరించడంపై ఈ సమావేశంలో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. గత రెండేళ్లుగా భారత్, న్యూజిలాండ్ మధ్య వాణిజ్యం, వ్యాపారం, రక్షణ రంగాలలో సాధించిన గణనీయమైన పురోగతిని, తదుపరి కార్యాచరణను ఈ సందర్భంగా ఇద్దరు నేతలు సమీక్షిస్తారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రధాని మోడీ చేపట్టిన ఆరు రోజుల విదేశీ పర్యటన ఈ న్యూజిలాండ్ పర్యటనతో ముగియనుంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను పురస్కరించుకుని ఆక్లాండ్ నగరం సరికొత్తగా ముస్తాబైంది. ఇరు దేశాల స్నేహానికి ప్రతీకగా ఆక్లాండ్లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన 'స్కై టవర్ ను శుక్రవారం రాత్రి భారత త్రివర్ణ పతాక వర్ణాల విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా పంచుకుంటూ, ప్రధాని మోడీకి ఆక్లాండ్లో అపూర్వ స్వాగతం లభించిందని పేర్కొన్నారు. ప్రధాని లక్సన్ ప్రోటోకాల్‌ను పక్కనబెట్టి విమానాశ్రయంలో స్వాగతం పలకడం, స్కై టవర్ను త్రివర్ణ శోభితం చేయడం ఇరు దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధానికి నిదర్శనమని, ఈ పర్యటన పలు రంగాలలో సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# కాల్పుల విరమణ ముగిసిందని చెప్పేశా

>> జలసంధిలో సముద్ర భద్రత వంటి కీలక అంశాలపై చర్చలు జరపాలని నిర్ణయించారు. అయితే ఖతార్‌లో జరిగిన పరోక్ష చర్చలు ఎలాంటి ఫలితాన్నీ ఇవ్వలేదు. అనంతరం ఇరు దేశాలు పరస్పరం సైనిక దాడులకు దిగడంతో మరోసారి ఉద్రిక్తతలు పెరిగి, యుద్ధ భయం నెలకొంది. ఇంతకుముందు నాటో సదస్సు సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, టెహ్రాన్‌తో చర్చలు సమయ వృథాగా మారాయని వ్యాఖ్యానించారు. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, వారితో వ్యవహరించాలనే ఆసక్తి తనకు లేదన్నారు. అమెరికా చర్చల బృందం దౌత్యపరమైన చర్చలను కొనసాగించేందుకు స్వేచ్ఛగా ఉందని తెలిపారు. టర్కీలో జరిగిన నాటో సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్, ఇరాన్‌తో కుదిరిన తాత్కాలిక ఒప్పందం ఇప్పటికీ అమల్లో ఉందా అనే ప్రశ్నకు స్పందిస్తూ, అది ఆసక్తికరమైన ప్రశ్న. నా అభిప్రాయం ప్రకారం అది ముగిసిపోయింది. వారితో నేను వ్యవహరించాలనుకోవడం లేదని అన్నారు. తదుపరి మాట్లాడుతూ, ఇరాన్‌తో మరో ఒప్పందం కుదిరినా అది కొనసాగుతుందనే నమ్మకం నాకు లేదు. వారు విశ్వసనీయత లేని వ్యక్తులుగా కనిపించారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే ఈ వివాదం పూర్తిస్థాయి యుద్ధంగా మారే అవకాశాలు తక్కువేనని, ఏదైనా జరిగినా చాలా త్వరగా ముగుస్తుందని, దాంతో చమురు సరఫరా సహా భద్రత మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ట్రూత్ సోషల్‌లో మరో పోస్టులో ట్రంప్, తాజా సైనిక చర్య వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు ప్రతీకార చర్య అని పేర్కొన్నారు. "నిన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై జరిపిన దాడులకు ప్రతిస్పందనగానే ఈ చర్య చేపట్టాం. మళ్లీ ఇలాంటి ఘటనలు జరిగితే పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుంది" అని ఆయన హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు గౌరవం

## జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మతాల మధ్య చిచ్చుపెట్టి, అలజడులు సృష్టించేందుకు వైసీపీ తెరవెనుక పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతోందని జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ ఆడుతున్న ఈ ప్రమాదకరమైన రాజకీయ క్రీడను ప్రజలంతా గమనించాలని కోరారు. రాష్ట్రంలో సనాతన ధర్మం, హిందుత్వంపై కావాలనే కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విజయ్ మండిపడ్డారు. ఏలూరు సభలో జడ శ్రవణ్ అనే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం వెనుక తాడేపల్లి పెద్దల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. మత ఘర్షణలకు ప్లాన్ చేస్తున్న ఈ ముఠాకు, తాడేపల్లికి ఉన్న ఆర్థిక, రాజకీయ సంబంధాల గుట్టును పోలీసులు పూర్తిగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జగన్‌కు వ్యతిరేకంగా తానే రూ. 25 కోట్లు ఖర్చు పెట్టానని చెప్పుకుంటున్న జడ శ్రవణ్‌కు అసలు అన్ని కోట్ల డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రశాంతంగా ఉన్న సమాజంలో విషం చిమ్మేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. యూట్యూబర్ రావణ్, నటుడు ప్రకాశ్ రాజ్, అలాగే జడ శ్రవణ్‌లకు అసలు సనాతన ధర్మం అంటే ఏంటో తెలుసా? అని ప్రశ్నించారు. వీరంతా కేవలం ఒక అజెండా ప్రకారం పనిచేస్తున్న ఖిపెయిడ్ ఆర్టిస్టులుఖి అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అన్ని కులాలకు, మతాలకు సమాన గౌరవం లభిస్తుందని స్పష్టం చేసిన ఆయన... హిందుత్వంపై, సనాతన ధర్మంపై ఇలాంటి కుటిల యత్నాలు కొనసాగిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# ఇథనాల్ వినియోగంతో ఇంధన సామర్థ్యం తగ్గుదల: అంగీకరించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జులై 10:** ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ని20) వాడకం వల్ల వాహనాలు పాడైపోతున్నాయన్న ఆందోళనలు ఓవైపు చెలరేగుతుండగా.. కేంద్రం మాత్రం దాన్ని సమర్థించుకుంటూ రోజూ ప్రకటనలు విడుదల చేస్తోంది. వాహనాల్లో ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను మాత్రం అంగీకరించింది. 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ కొన్ని వాహనాల్లో ఇంధన సామర్థ్యాన్ని 35 శాతం వరకు తగ్గించగలదని చమురు మంత్రిత్వ శాఖ ఇవాళ స్పష్టత ఇచ్చింది. ఈ ప్రభావం కంటే అధిక ఆక్టేన్ రేటింగ్, మెరుగైన యాంటీనాక్ లక్షణాలు, వేగవంతమైన దహనం, మెరుగైన పికప్, సున్నితమైన త్వరణం, శుభ్రమైన ఇంజిన్ పనితీరు ,తక్కువ జీవితకాల కార్బన్ ఉద్గారాలు వంటి ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయని కేంద్ర వాదిస్తోంది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ కార్యక్రమంపై వస్తున్న విమర్శలను ఎదుర్కోవడానికి జారీ చేసిన ఒక వివరణాత్మక పత్రంలో పెట్రోలియం ,సహజ వాయువుల మంత్రిత్వ శాఖ, ని10 లేదా స్వచ్ఛమైన పెట్రోల్ కంటే ని20 ఒక శుభ్రమైన, అధికనాణ్యత గల, మరింత సమర్థవంతమైన ఇంధనమని పేర్కొంది. అలాగే సంవత్సరాల తరబడి శాస్త్రీయ పరీక్షలు, ఆటోమొబైల్ తయారీదారులతో సంప్రదింపులు ,దేశీయ ఇథనాల్ ఉత్పత్తి విస్తరణ తర్వాత మాత్రమే దీనిని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమాన్ని చాలా తొందరగా అమలు చేశారన్న ఆందోళనలను మాత్రం చమురు శాఖ తోసిపుచ్చింది. భారతదేశపు ఇథనాల్ మిశ్రమం కార్యక్రమం 2001లో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టుల నుండి మొదలైందని, 2006 నాటికి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో 5 శాతం మిశ్రమాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేసింది.

# బలపడుతున్న సూపర్ ఎల్ నినో

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** ప్రస్తుత సీజనులో వర్షాలు ముమ్మరంగా కురవాల్సిన సమయంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎండలు చోటు చేసుకుంటున్నాయి. రెండ్రోజులుగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. సూర్యాపేట జిల్లా చేవెళ్లలో అత్యధికంగా 38.2 డిగ్రీ సెల్సియస్ ల ఉష్ణోగ్రత నమోదైంది. అంతేకాకుండా సుమారు 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 35 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదయ్యాయి. ఇక ఈ నెల 11నుంచి 15 మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయి. ముఖ్యంగా 12 నుంచి 15 వరకు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండనుంది. తూర్పు తెలంగాణ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 37 నుండి 40 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నగరంలో సైతం ఉష్ణోగ్రతలు 35 నుండి 37 డిగ్రీ సెల్సియస్ వరకు చేరి, జనాలను ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేయనున్నాయి. తీవ్రమైన ఎండల కారణంగా అక్కడక్కడా స్థానికంగా మేఘాలు పట్టి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ, జూలై నెల సగటు వర్షపాతంతో పోలిస్తే చాలా తక్కువ శాతమేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

# కట్టుకథల కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

>> తెలిపిన కేబినెట్, నెల్లూరులో ఐటీసీ హోటల్, కడపలో మాధవి హోటల్‌కు, విజయవాడలో సరోవర్ పోర్టికో హోటల్‌కు, కడపలో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్‌మెంట్ పార్క్‌కు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయించింది. విశాఖ, గుంటూరు, నెల్లూరులో అంబేద్కర్ గురుకుల సీవోఈల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఐఐటీ జేఈఈ, నీట్‌కు రెసిడెన్షియల్ కోచింగ్ ప్రతిపాదనలకు అనుమతి ఇచ్చింది. పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణకు, కుప్పంలో ఫీడర్ ఛానెల్స్, బీరగానిపల్లె రిజర్వాయర్‌కు ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ సిఫార్సులతో భారీ పెట్టుబడులకు ప్రోత్సాహకాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదించిన సంస్థలకు భూకేటాయింపులకు అనుమతులు ఇచ్చింది. మంత్రి మండలిలో అన్ని అంశాలపై కీలకంగానే చర్చించారు. అమరావతిలో రెండో విడతకు భూములిచ్చే రైతులకు సాగు రుణమాఫీకి ఆమోదం మంత్రి ఆమోదం తెలిపింది, భూమి సమీకరించే 7 గ్రామాల రైతులకు రూ. లక్షన్నర వరకు రుణమాఫీకి ఆమోదం తెలిపింది, 2026 జనవరి 6 కంటే ముందు తీసుకున్న రుణాలకు మాఫీ వర్తింపు చేసింది, భూములిచ్చిన, ఇవ్వబోయే రైతులకు వార్షిక కౌలు పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది, మెట్ట రైతులకు రూ.40 వేలకు, జరీబు రైతులకు రూ.60 వేలకు కౌలు పెంపునకు ఆమోదం, మెట్ట రైతులకు ఏటా రూ.3 వేలు, జరీబు రైతులకు రూ.5 వేల చొప్పున కౌలు పెంపు, రెండో విడత భూసమీకరణ గ్రామాల్లోని ఇనాం భూములకు పరిహారానికి ఆమోదం కేబినేట్ ఆమోదించింది. 307 ఎకరాల ఇనాం భూములకు దేవదాయశాఖకు రూ.159 కోట్ల పరిహారం ఎన్ఎఫ్‌డీబీకి భారీ అక్వేరియం, కార్యాలయం కోసం భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది, ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది .ఇటీవల 19వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపిన 11 ప్రాజెక్టులకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని వలర .రూ.9,076 కోట్ల పెట్టుబడులుతో 10,531 ఉద్యోగాలకు అవకాశాలు లభిస్తాయి,

**తప్పుడు ప్రచారాలను తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టండి:** అభివృద్ధి, సంక్షేమం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే విపక్షాలు పలు ఎత్తుగడలు వేస్తున్నాయని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇందులో భాగంగానే పలు అంశాల్లో ప్రజలను పక్కత్రోవ పట్టించే దిశలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు., మంత్రి మండలి సమావేశం అనంతరం ఆయన మంత్రులతో మాట్లాడుతూ ప్రతి పథకంపైన పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారు. ఈ తంతంతా కూటమి నేతలను రెచ్చగొట్టే ఉద్దేశంతో చేస్తున్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా మనవాళ్లు రెచ్చిపోవద్దని, సంయమనం పాటించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం తదితర చోట్ల జరిగిన కొన్ని ఘటనలను ఆయన ప్రస్తావించారు. జిల్లాల్లోని ప్రతి అంశంపైనా, ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపైనా ఇన్‌ఛార్జ్ మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం నుంచి దృష్టి మరల్చేందుకు కొత్తగా కావాలని ఎమ్మెల్యేలను రెచ్చగొడుతున్నారని, వైసీపీ వాళ్లు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సూచించారు. వైసీపీ ట్రాప్‌లోకి లాగేందుకు చూస్తోందని జాగ్రత్తగా ఉండాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లిన సమయంలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. రెవెన్యూ, ఇతర సమస్యలపై కూడా ఫోకస్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను వెంటనే కేబినెట్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

# భారీగా కొరియా పెట్టుబడులు

>>చేయడం అన్నారు.,గత రెండేళ్లలో దావోస్, సింగపూర్, జపాన్, రష్యా, మధ్యప్రాచ్యం, యూరప్, ఇప్పుడు కొరియా వంటి అనేక దేశాల్లో పర్యటించాం. మా లక్ష ్యం కేవలం ఎంవోయూలు కుదుర్చుకోవడం మాత్రమే కాదు. శాశ్వతంగా నిలిచే భాగస్వామ్యాలను నిర్మించడం మా లక్ష్యం. ఈ పర్యటనలో నా కొరియా మిత్రుల్లో ఒకరు నాకు ఇచ్చిన ప్రశంసను ఎంతో విలువైనదిగా భావిస్తున్నా. ఆయన నన్ను పల్లి పల్లి మంత్రి అని పిలిచారు. కొరియన్ భాషలో 'పల్లి పల్లి అంటే 'త్వరగా... త్వరగా(వేగవంతమైన) అని అర్థం. అదే విధంగా మా ప్రభుత్వం కూడా పనిచేయాలని మేం కోరుకుంటున్నామని పేర్కొన్నారు. 2016లో కియా మోటార్స్ ఏపీలో పెట్టుబడి పెట్టాలనే ధైర్యవంతమైన నిర్ణయంతో మా ప్రయాణం ప్రారంభమైంది. కియా మోటార్స్ ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం కేవలం ఒక పెట్టుబడి మాత్రమే కాదు. అది మాపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. అతి తక్కువ కాలంలోనే అనంతపురంలోని కియా ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా ఆ సంస్థకు అత్యుత్తమ ఉత్పాదకత కలిగిన తయారీ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామం మరింత ముఖ్యమైంది. కియా ఒంటరిగా రాలేదు. కియాతో పాటు మొత్తం ఎకో సిస్టమ్ ను తీసుకువచ్చింది. ఈరోజు అనంతపురం భారతదేశంలోని అత్యంత విజయవంతమైన కొరియన్ ఆటోమొబైల్ క్లస్టర్లలో ఒకటిగా ఎదిగింది. ఇప్పుడు మేం రెండో అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భారతదేశంలో తన మూడో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కోసం శ్రీసిటీని ఎంపిక చేసింది. నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ప్యాకేజింగ్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఈవీ కాంపోనెంట్స్, ఫుట్ వేర్, ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో కూడా కొరియా కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాం. ఈ పర్యటన మమ్మల్ని మరింత ముందుకు తీసుకెళ్లింది. నౌకా నిర్మాణం, సెమీకండక్టర్లు, భారీ పరిశ్రమలు, సముద్ర పరికరాలు, స్టార్టప్‌ల రంగాలకు చెందిన ప్రముఖులతో భేటీ కావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కొరియా మధ్య భాగస్వామ్యం కేవలం ఒక కంపెనీ గురించి కాదు.. పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం అన్నారు.

**సౌత్ కొరియా మ్యానుఫ్యాక్చరింగ్, లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీని తీర్చిదిద్దుతాం.** ఇటీవల భారత్ లో సౌత్ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ జరిపిన పర్యటన ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. రెండు దేశాల ప్రభుత్వాలు వచ్చే దశాబ్దానికి జాయింట్ స్ట్రాటజిక్ విజన్‌ను ఆమోదించడం జరిగింది. ఇకపై ఈ సంబంధం కేవలం వాణిజ్యానికే పరిమితం కాదు. సెమీకండక్టర్లు, ఏఐ, అడ్వాన్స్ డ్ మ్యానుఫ్యాక్చరింగ్, షిప్ బిల్డింగ్, మారిటైం సెక్యూరిటీ, క్రిటికల్ మినరల్స్, క్లీన్ ఎనర్జీ, ట్రస్టెడ్ సప్లై చెయిన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీ రంగాలకు విస్తరించింది. ప్రస్తుతం భారత్‌కొరియా ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 27 బిలియన్ డాలర్లకు చేరింది. 2030 నాటికి దీన్ని 50 బిలియన్ డాలర్లకు చేర్చాలని రెండు దేశాల ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆ లక్ష్యాన్ని మనం సాధించడమే కాకుండా అధిగమిస్తామని కూడా నమ్ముతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ 190 బిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ఏటా దాదాపు 21 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసే భారతదేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఏపీ ఒకటి అన్నారు.

**స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ మా విజయ రహస్యం:** ఏపీ ప్రత్యేకతల గురించి చాలా మంది అడుగుతారు. అందుకు మూడు 'ఎస్' లు ప్రధాన కారణాలుగా చెబుతాను. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్. ప్రతి విజయవంతమైన పెట్టుబడి గమ్యస్థానం వెనుక ఒక సమర్థవంతమైన పెట్టుబడి ప్రోత్సాహక సంస్థ ఉంటుంది. మా వద్ద అది ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు, భారతదేశంలోని అత్యుత్తమ పెట్టుబడి ప్రోత్సాహక సంస్థల్లో ఇదొకటి. ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డుకి ఒక విషయం స్పష్టంగా చెప్పా. వారు కేవలం పెట్టుబడులను తీసుకురావడమే కాదు... భారతదేశ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. ఎంఓయూతో ఈడీబీ పని ముగిసిపోదు. అసలు పని అప్పుడే ప్రారంభమవుతుంది. పెట్టుబడిదారులకు భూమి గుర్తించడం, అనుమతుల ప్రక్రియలో మార్గనిర్దేశం చేయడం, ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయడం, సరఫరాదారుల వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమస్యలను పరిష్కరించడం, విస్తరణలో సహకరించడం వంటి ప్రతి దశలో ఈడీబీ తోడ్పడుతుంది. సంక్షి ప్తంగా చెప్పాలంటే. మీ మొత్తం పెట్టుబడి ప్రయాణంలో ఈడీబీ మీ భాగస్వామి అన్నారు. కొరియా ఏం సాధ్యమో చూపించింది. ఎల్జీ తదుపరి అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఇప్పుడు మరెన్నో కొరియా కంపెనీలు కూడా ఈ ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కొరియా భాగస్వామ్యంలోని మొదటి అధ్యాయం ఆటోమొబైల్ రంగం ద్వారా ఖించడం జరిగింది. రెండో అధ్యాయం ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇప్పటికే కొనసాగుతోంది. మూడో అధ్యాయాన్ని మనమందరం కలిసి సెమీకండక్టర్లు, షిప్ బిల్డింగ్, ఏఐ, క్లీన్ ఎనర్జీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో లిఖించబోతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్, కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆసియా, పసిఫిక్ వ్యవహారాల బ్యూరో డైరెక్టర్ జనరల్ శ్రీమతి లీ మిన్‌క్యోంగ్ ఇన్వెస్ట్ కొరియా కమిషనర్ డా. కిమ్ టే హ్యుంగ్ (హ్యుంగ్ కిమ్) సీఐఐ ఆంధ్రప్రదేశ్ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) ఛైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ ఫ్యాక్టరీ ప్రాజెక్ట్ లీడర్ సంగ్ హియో, సోలమ్ సీవోవో జే గ్యాబ్ హోటా కోట్రా అవుట్‌బౌండ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఎం ఏ టీమ్ డిప్యూటీ డైరెక్టర్ డే క్యున్ కిమ్, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఏపీ ఇండస్ట్రీస్

# జనాభా దామాషాలో బిసి రిజర్వేషన్లు

>> రావుల హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీల వాటా బీసీలకే దక్కాలంటే దేశవ్యా ప్తంగా సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్ రావు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని ధర్నా చౌక్ లో బీసీ డిమాండ్లపై మహా ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు ముఖ్యఅతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు, బీసీ రిజర్వేషన్లు పెంచకపోవడం వలన బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు తక్షణమే జోక్యం చేసుకొని ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతి జనగణనలో బిసి కులగణన చేపట్టేలా ప్రధాని నరేంద్ర మోడీతో చర్చించి ఆమోదింపచేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోట కల్పించకపోతే మహిళా బిల్లు లక్ష్యం నెరవేరదని బిసి మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లును బిసి'లు ఒప్పుకోరని వారు హెచ్చరించారు. ఏపిలో స్థానిక సంస్థల ఎన్నికలు కులగణాంకాలు చేపట్టిన తర్వాత, కూటమి ప్రభుత్వం బిసి'లకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్ల హామీని నెరవేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆగస్టు మాసంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి ఢిల్లీని కూడా ముట్టడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్, కేసిన శంకర్ రావులు హెచ్చరించారు.



శుక్రవారం అమర్‌నాథ్ యాత్రకు తరలుతున్న భక్తులు

# ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువులు

>> ఉండగా, ఇది ఖరీఫ్ అవసరాల్లో 85 శాతం మేరకు సరిపోతుందని మంత్రి తెలిపారు. అలాగే 85,683 మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు ఉండగా, ఇది ప్రస్తుత సీజన్ అవసరాల్లో 64 శాతం మేర అందుబాటులో ఉందన్నారు. అవసరానికి అను గుణంగా నిరంతరం అదనపు ర్యాకులు రాష్ట్రానికి చేరుతున్నాయని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా సరఫరా కొనసాగుతోందని స్పష్టం చేశారు. యూరియా నిల్వల పరంగా అన్ని జిల్లా ల్లో అవసరమైన బఫర్ స్టాక్‌ను ఉంచామని, డీఏపీ పంపిణీ కూడా ప్రణాళిక ప్రకారం కొనసాగుతోందని తెలిపారు. జిల్లాల వారీగా నిల్వలు, వినియోగాన్ని ప్రతిరోజూ సమీక్షిస్తూ అవసరమైన చోట వెంటనే అదనపు నిల్వలు తరలిస్తున్నామని చెప్పారు. విజయనగరం జిల్లాలోని ఆర్.అముదాలవలస మండలం సంకిలి రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. సంకిలి ఆర్ఎస్‌కే పరిధిలో 731 ఎకరాల వరి, 90 ఎకరాల ఉద్యాన పంటలు, 80 ఎకరాల చెరకు సాగు పరిధి ఉండగా, ప్రస్తుతం 90 ఎకరాల వరి, 80 ఎకరాల చెరకు మాత్రమే సాగు జరిగిందన్నారు. ఈ ఆర్ఎస్‌కే పరిధిలోని సంకిలి, చిన్నయ్యపేట, బొడ్డవలస, అప్పాపురం, ఎం.ఆర్.పేట గ్రామాలకు తొలి దఫా అవసరంగా 811 బస్తాల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటికే బొడ్డవలస, అప్పాపురం గ్రామాలకు 225 బస్తాలు పంపిణీ పూర్తయిందని, మిగిలిన గ్రామాలకు 219 బస్తాల పంపిణీని యూరియా కార్డులు, తిశితిలీళీ ద్వారా చేపట్టే సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో అదనపు డిమాండ్ ఏర్పడిందన్నారు. అదనంగా వెంటనే 444 బస్తాల యూరియాను సమీప రైతు సేవా కేంద్రం నుంచి తెప్పించి అదే రోజు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి, టోకెన్ విధానం, క్యూలైన్ ఏర్పాటు చేసి పంపిణీని కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 9,987 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అందులో మార్క్‌ఫెడ్ వద్ద 4,850 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైన ఎరువులను ప్రభుత్వం సమయానికి అందిస్తుందని భరోసా ఇచ్చారు.

# కడపలో మరో కరోనా కేసు

>> బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కరోనా వ్యాప్తిని నివారించేందుకు అవసరమైన అన్ని నివారణ చర్యలను వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచించారు. కడపలోని మాసాపేటలోకు చెందిన వ్యక్తి అనారోగ్యంతో కడప రిమ్స్‌లో వైద్యం తీసుకుంటున్న సమయంలో అతనితోపాటు ఉన్న తన తనయుడు ఆరిఫ్ అక్కడే ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అతనికి కరోనా పాజిటివ్ వచ్చింది. ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్లో ఆరిఫ్ ఉన్నాడు.

# ఎన్ఐఎ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు

>> జరిగిందన్నారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో జిల్లా న్యాయమూర్తి స్థాయికి చెందిన, రెగ్యులర్ ప్రాతిపదికన రిజిస్ట్రార్ ( కోర్టు కేస్ అండ్ మేనేజ్మెంట్ )పోస్టు సృష్టికి కూడా మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. సుప్రీంకోర్టు సుమోటో రిట్ పిటిషన్ (క్రిమినల్)నెంబర్ 4/2021 లోని ఆదేశాలు, సుప్రీంకోర్టు కేస్ ఫ్లో మేనేజ్‌మెంట్ కమిటీఖి చేసిన సిఫార్సుల మేరకు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని ఖిస్టేట్ కోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ కమిటీఖికి చెందిన న్యాయమూర్తులు రాష్ట్ర హైకోర్టులో జిల్లా న్యాయమూర్తి స్థాయికి సమానమైన రిజిస్ట్రార్ (కోర్ట్ అండ్ కేస్ మేనేజ్‌మెంట్)ఖి పోస్టును సృష్టించాలని నిర్ణయించిన మేరకు ప్రభుత్వం రిజిస్ట్రార్ పోస్టు సృష్టికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కొత్త పోస్టు ఏర్పడటం వల్ల జిల్లా న్యాయస్థానాలలో పెండింగ్ కేసులను తగ్గించేదుకు వీలు కలుగుతుందని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## మరో 100 ఎంబిబిఎస్ సీట్లు

>> వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, అధ్యాపక సిబ్బంది నియామకం, ఎన్ఎంసీ ప్రమా ణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల ఫలితంగానే ఈ అనుమతులు లభించాయని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణు వర్ధన్ తెలిపారు ఈ సందర్భంగా కడప, నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## రాష్ట్రానికి 14 మంది కొత్త ఐపిఎస్‌లు

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్తగా 14 మంది ఐపీఎస్ అధికారులను కేటాయించింది. ఇటీవల విడుదలైన యూపీఎస్సీ 2024 ఫలితాల ఆధారంగా ఈ కేటాయింపులు జరిగాయి. రాష్ట్రానికి కేటాయించిన ఐపీఎస్‌లలో చక్కా స్నేహిత్, చల్లా పవన్ కల్యాణ్, ఉర్మి సిన్హా, ముకుంద్ సింగ్, ఆశిష్ రఘువంశీ, వికాస్, రోనక్ ఆశారామ్ మీనా ఉన్నారు. వీరితో పాటు శివం సింగ్, శ్రేయస్ రావు, షా మహ్మద్ ఇమ్రాన్, నిఖిల్ యాదవ్, వీర్ రిషికేష్ నాగనాథ్, దోనేపూడి విజయ్ బాబు, పెండెం ప్రతీష్‌లను ఏపీకి కేటాయిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**ఐదుగురు అధికారులకు ఐఏఎస్ హోదా** రాష్ట్రంలో ఐదుగురు అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించారు. అధికారులు గోపీనాథ్, బాలకృష్ణ, జయకృష్ణ, పద్మావతి, వరప్రసాద్‌కు ఐఏఎస్ హోదా కల్పించారు. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌తో సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అమరావతిలో సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా జడ్జీల నివాస సముదాయాలు, ఎన్జీవో భవనాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అమరావతిలో కొత్తగా నిర్మిస్తున్న తమ సొంత నివాస భవనాన్ని సీఎం దంపతులు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## వారం - వర్జ్యం

11-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
ద్వాదశి రా.2.03
కృత్తిక ఉ.11.01
వర్జ్యం : రా.1.19-రా.2.45
దు.శె.5.41-ఉ.7.21
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయ సహకారాలు అందుకుంటారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం:** చర్మ సంబంధిత బాధలు కలుగకుండా జాగ్రత్తలు పాటించండి. పనులు సక్రమంగా పూర్తి చేస్తారు.

**మిథునం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు. వ్యవహారాలలో నిదానం.

**కర్కాటకం:** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది.

**సింహం:** సంతానాన్ని సక్రమైన పంథాలో నడిపించటానికి విశేషంగా కృషి చేస్తారు. సౌందర్య చిట్కాలపట్ల ఆకర్షితులవుతారు.

**కన్య :** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. శుభవార్తలు వింటారు.

**తుల :** సంఘంలో ఉన్నతమైన వారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలిగించే అంశమవుతుంది.

**వృశ్చికం:** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు. వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. వాహనసౌలభ్యం కలదు.

**ధనుస్సు:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. పురాతన వస్తు సేకరణ చేస్తారు. వివాహ యత్నాలుచేస్తారు.

**మకరం :** మొండితనం కన్నా సర్దుకు పోవటమే మేలని అనుకుంటారు. వ్యవహారాలలో పెద్దల సలహాలు పాటించండి.

**కుంభం:** ఒత్తిడుల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం:** అప్పుచేయక పోవటమే నిజమైన పొదుపని గుర్తిస్తారు. పెండింగ్ కేసులు పరిష్కార బాటలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-7Pg3exHMNWJQEKO_11-7Pg3exHMNWJQEKO.qxd 11/Jul/26 12:00 AM Page 1



# ఎపిలో కోట్రా ఇన్వెస్ట్ కొరియా ఆఫీస్ పెట్టండి

- ఇన్వెస్ట్ కొరియా కమిషనర్ డాక్టర్ కిమ్ టే హ్యూంగ్‌తో మంత్రి లోకేష్ భేటీ
- గృహోపకరణాల యూనిట్‌ను ఏర్పాటు చేయాలి
- కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌ఒడి చోహన్ చుల్‌కు వినతి
- శ్రీసిటీలో మోటివ్ లింక్ ప్రాజెక్టు నెలకొల్పండి
- ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిఇఒ ముందు ప్రతిపాదనలు పెట్టిన మంత్రి లోకేష్
- ఎపిలో బ్యాటరీ యూనిట్‌కు డెల్టా ఎక్స్ సానుకూలం
- డెల్టా ఎక్స్ ఫౌండర్, సిఇఒ స్టీఫెన్ కిమ్‌తో మంత్రి



**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్వెస్ట్ కొరియా సంస్థ కమిషనర్ డాక్టర్ కిమ్ టే హ్యూంగ్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్‌లో భేటీ అయ్యారు. అమరావతి లేదా విశాఖపట్నంలో ఒక ప్రత్యేక కోట్రా/ ఇన్వెస్ట్ కొరియా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. మెట్రో నగరాలు మినహా దక్షిణ భారతదేశంలో ఇది మొదటి ఉప జాతీయ కోట్రా కార్యాలయం అవుతుంది. ఇది ఎపిలో అంతర్భాగంగా ఉండే కోట్రా డెస్క్ నుండి పూర్తిస్థాయి కార్యాలయంగా దశలవారీగా అభివృద్ధి చెందుతుంది. దీనికి సియోల్‌లోని కోట్రా / ఇన్వెస్ట్ కొరియాకు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ డెస్క్ పనిచేస్తుంది. దీని ద్వారా ఎపిఇడిబి- కోట్రా నడుమ బలమైన బంధం ఏర్పాటై పరిశ్రమ దారులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పెట్టుబడిదారుల అవసరాలు, కమ్యూనిటీ అవసరాలపై నాలెడ్జ్ పార్టనర్‌గా ఉమ్మడిగా ఒక ప్రత్యేక కొరియా ఇండస్ట్రియల్ పార్క్ / కొరియా క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఎపిలోని శ్రీసిటీ, విశాఖపట్నం, అనంతపురం/ కియా ఎకోసిస్టమ్‌కు కొరియన్ వ్యాపార ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించండి. సిఐఐ-పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 (12-13 నవంబర్ 2026,ఎపి)లో కొరియా సంస్థలు పెద్దఎత్తున హాజరయ్యేలా ప్రోత్సహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌ఒడి చోహన్ చుల్‌తో మంత్రి లోకేశ్ భేటీ:** దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఆరో రోజు ప్రముఖ సంస్థ కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌ఒడి చోహన్ చుల్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఎపిలో గృహోపకరణాల యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే ఎపిలోని శ్రీసిటీలో గృహోపకరణాల క్లస్టర్ ఉందని, అనేక ప్రముఖ సంస్థలు అక్కడ కార్యకలాపాలు సాగిస్తున్నాయని వివరించారు. భారతదేశంలో తయారవుతున్న ఎసిలలో 40శాతం, టివిలలో 35శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయని లోకేశ్ స్పష్టం చేశారు.

పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ వర్క్ ఫోర్స్ రాష్ట్రంలో పుష్కలంగా అందుబాటులో ఉందని, ఇక్కడి నుంచి ఆగ్నేయ, మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతులు చేయడం చాలా సులభమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, దక్షిణ భారతదేశంలో ఎసిల వినియోగం చాలా ఎక్కువగా ఉందని వివరించగా, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

**ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిఇఒతోనూ...:** ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిఇఒతో కూడా మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శ్రీసిటీలో మోటివ్ లింక్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఈవీ విడిభాగాలు, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్ యూనిట్లను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన విద్యుత్, నీరు, లాజిస్టిక్స్ వంటి అన్ని రకాల మౌలిక సదుపాయాలు శ్రీసిటీలో సిద్ధంగా ఉన్నాయని మంత్రి వారికి వివరించారు. వీటితో పాటు రక్షణరంగ తయారీ యూనిట్లలో కూడా పెట్టుబడులు పెట్టాలని, కొరియన్ కంపెనీల సహకారంతో మోటివ్ లింక్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

**ఎపిలో బ్యాటరీ యూనిట్‌కు డెల్టా ఎక్స్ సానుకూలం:** సియోల్‌లో డెల్టా ఎక్స్ ఫౌండర్, సిఇఒ స్టీఫెన్ కిమ్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ, 25 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టుల లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ ప్రణాళికలకు అనుగుణంగా రాష్ట్రంలో సోలార్ మాడ్యూళ్లు, బ్యాటరీ సెల్స్ తయారీకి అనువైన పర్యావరణాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. పోర్టులు, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్న ఎపిలో ఒక బిఇఎస్ఎస్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డెల్టా ఎక్స్‌ను కోరారు. దీనికి డెల్టా ఎక్స్ సిఇఒ స్టీఫెన్ కిమ్ సానుకూలంగా స్పందించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో తయారీ యూనిట్ ఏర్పాటుపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన మంత్రికి తెలిపారు.

**శాంసంగ్‌కు భారీ ప్రతిపాదనలు:** అనంతరం, ప్రపంచ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ జో యున్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తూ పలు ప్రతిపాదనలు చేశారు.

**ఎఐ, డేటా సెంటర్ హబ్:** రాష్ట్రంలోని 10 గిగావాట్ల డేటా సెంటర్ పైప్‌లైన్‌ను ఉపయోగించుకుని, ఏఐ కంప్యూట్, సర్వర్ తయారీ, సర్వీసింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను శాంసంగ్‌కు ప్రధాన కేంద్రంగా మార్చాలని లోకేశ్ కోరారు. ఎపిలో ఒక డిస్‌ప్లే ఫ్యాబ్, విశాఖపట్నంలోని ఐఎస్ఎం ఒఎస్ఎటి క్లస్టర్‌ను ఆధారంగా చేసుకుని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మొబైల్స్ కోసం ఒక సెమీకండక్టర్ యూనిట్ (ఒఎస్ఎటి) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు మద్దతుగా మొబైల్, డివైస్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

**అమరావతిలో భాగస్వామ్యం:** రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనలో శాంసంగ్ భాగస్వామి కావాలని ఆహ్వానించారు. అమరావతి క్వాంటం వ్యాలీలో శాంసంగ్ ఆర్‌డి విభాగాన్ని నెలకొల్పాలని సూచించారు.

**శాంసంగ్ సిటీ:** శాంసంగ్ బహుళ విభాగాలకు ఒకేచోట నిలయంగా ఉండేలా ఎపిలో ఒక ప్రత్యేక 'శాంసంగ్ సిటీ'ని నిర్మించాలన్న భారీ ప్రతిపాదనను కూడా లోకేశ్ వారి ముందుంచారు. మంత్రి లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదనలపై శాంసంగ్ ప్రతినిధులు స్పందిస్తూ, తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు.

# రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

## - సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడుల పెట్టేందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్య.వ్యాపార రంగాల్లో దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని ఏపీ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంత్రి సచివాలయంలోని ప్రచార విభాగ సమావేశ ప్రాంగణంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పెట్టుబడులకు ముందుకు వస్తున్న సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది, సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఆమోదించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం ముద్రవేసిందన్నారు. మొత్తం 13 ప్రాజెక్టులకు సంబంధించి రూ.31,431 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటి ద్వారా రాష్ట్రంలో 31,431 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తిరుపతి జిల్లా శ్రీసిటీలో మాండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1801 కోట్లతో ఏర్పాటు చేయనున్న చాక్లెట్ తయారీ యూనిట్ వీటన్నింటిలో ముఖ్యమైనది. ఈ యూనిట్ ద్వారా దేశంలోనే కోకో వినియోగించి చాక్లెట్లు తయారు చేయడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానానికి చేరుకుంటుందని మంత్రి వివరించారు. అలాగే వేస్ట్ ఆయిల్స్‌ను ఏవియేషన్ ఫ్యూయల్‌గా మార్చేందుకు ఎస్ఏఎఫ్ఎఫ్ ఇండియా ఏర్పాటు చేయనున్న పరిశ్రమకు కూడా ఆమోదం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక బలోపేతం, సంక్షేమ పథకాల అమలు, పేద విద్యార్థుల ఉపాధిపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. తప్పుడు ప్రచారాలు, వ్యక్తిత్వ హననం వల్ల సమాజం, పాలనా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని డీజీపీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాజకీయ ప్రత్యర్థులపై సోషల్ మీడియా ద్వారా కొందరు ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్నారని, వీటికి కొన్ని పార్టీలు ఆర్థిక సాయం కూడా చేస్తున్నాయని విమర్శించారు. సంప్రదాయ మీడియాకు ఉన్న నైతిక విలువలు వీరికి లేవన్నారు.

మహిళలు, బాలికలను కించపరిచే పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం సహించదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై ఫిర్యాదుల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో ప్రత్యేక రెస్పాన్స్ సెల్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్వేషాలు వ్యాప్తి చేసే వారిని గుర్తించేందుకు ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ వాడాలని నిర్ణయించారు. ఈ అంశంపై పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. సైబర్ నేరాల విచారణకు నిపుణులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలని సీఎం సూచించారు. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి దేశ విదేశాల్లో అమలులో ఉన్న చట్టాలపై జీఓఎం అధ్యయనం చేయాలని ఆదేశించారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చేందుకు మూడు "సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్" ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని విశాఖపట్నం, నెల్లూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏర్పాటు చేస్తారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన శిక్షణ ఇచ్చి, పేద విద్యార్థులను ఐఐటీలు, ఐఐఎంలలో సీట్లు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి పార్థసారథి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో సంగీత కచేరీలు కార్నివాల్స్ వంటి భారీ ఈవెంట్లను నిర్వహించే వారికి ఖివయబిలిటీ గ్యాప్ ఫండింగ్ఖి కింద ఆర్థిక సహాయం అందించనుంది. 20,000 మంది లోపు హాజరైతే రూ.2 కోట్లు, 20,000 నుంచి 50,000 మధ్య హాజరైతే రూ.5 కోట్లు, 50,000 దాటితే రూ.5 కోట్ల వరకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తుంది. దీనికి తోడు, ప్రభుత్వ ఆధీనంలోని పెద్ద మైదానాలను ఉచితంగా వాడుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.





## మంత్రి ఆనంకు సిఎం చంద్రబాబు బర్త్ డే విషెస్



మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కేక్ కట్ చేయిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నిర్వహించిన కేబినెట్ సమావేశం అనంతరం సిఎం ప్రత్యేకంగా ఈ వేడుకను నిర్వహించారు. సహచర మంత్రుల సమక్షంలో ఆనం రామనారాయణరెడ్డితో సిఎం చంద్రబాబు కేక్ కట్ చేయించారు. అనంతరం ఆనంకు కేక్ తినిపించి, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ వేడుకతో కాన్ఫరెన్స్ హాలులో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర మంత్రులు కూడా ఆనం రామనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, సహచర మంత్రి పుట్టినరోజును గుర్తుపెట్టుకుని సిఎం చంద్రబాబు వేడుక జరపడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆనం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుదీర్ఘ కాలం దేశానికి సేవ చేయాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని సీఎం పేర్కొన్నారు. ఇక రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలు, సుదీర్ఘ జీవితం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు.

## రామాయపట్నం పోర్టు గడువు పెంపు

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయపట్నం వద్ద ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవు నిర్మాణ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈపీసీ పద్ధతిలో ఇక్కడ ఓడరేవు నిర్మిస్తున్నారు. ఈ పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టు సంస్థ ఎన్‌ఈసీఎల్‌కు డిసెంబర్ 30 వరకు గడువు పెంచారు. ఓడరేవు నిర్మాణ పనుల పూర్తికి ఎన్‌ఈసీఎల్‌కు గడువు పెంచడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

## మాతృశాఖకు విజయవాడ జిజిహెచ్ డిప్యూటీ సిఎంఆర్‌ఒ

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్ ఆసుపత్రిలో మృతదేహం తరలింపునకు అంబులెన్స్ సమకూర్చటంలో డిప్యూటీ సీఎంఆర్‌వో మంగాదేవి విఫలమయ్యారు. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు. మంత్రి ఆదేశాల మేరకు డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ చర్యలు తీసుకున్నారు. సర్వీస్ ప్రొవైడర్‌కు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు పేరుతో మోసం

# ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్ల అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 10 ప్రభాతవార్త:** స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రతి నెల స్థిరమైన లాభాలు అందిస్తామని ఖాతాదారులను మోసగించిన ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్లు పి.మోజేష్, లలితాంబికను కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రూ.లక్ష పెట్టుబడి పెడితే నెలకు రూ.15 వేల చొప్పున 10 నెలలు, రూ.12,500 చొప్పున మరో 10 నెలలు అసలు, లాభం కలిపి రూ.4 లక్షలు ఇస్తామని ఈ సంస్థ రూ.కోట్లలో సేకరించింది. కొన్ని నెలలు చెల్లించాక నిలిపేయడంతో ఇటీవల బాధితులంతా ఆల్మైటి జెనిసెస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఆరుగురు ఖాతాదారులు సర్పవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో సర్పవరం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఎఎస్‌పి ఎం.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఖాతాదారులకు సుమారు రూ.37 కోట్ల మేర చెల్లింపులు నిలిపేసినట్లు తెలిపారు. మోజేష్ బ్యాంకు ఖాతాల్లో తగిన నిల్వలు లేకపోవడం, ఆస్తులు కనిపించక పోవడం ఖాతాదారులను మోసగించాలనే ఈ సంస్థను నడుపుతున్నారని వివరించారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో డైరెక్టర్లను అరెస్టు చేసి స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు కాకినాడ ఎదుట హాజరుపరచున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సర్పవరం సిఐ సిహెచ్ ప్రకాష్, ఎస్ఐలు ఎం. ఏసుబాబు, జి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పునరుద్ధరించండి

- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఎపి ఛాంబర్స్, హోటల్స్ అసోసియేషన్ వినతి

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** హాస్పిటాలిటీ రంగ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌ను ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, ఎపి స్టార్ హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి హాస్పిటాలిటీ రంగానికి జిఎస్‌టి సంస్కరణలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వాణిజ్య ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 18శాతం జిఎస్‌టిని 5శాతానికి తగ్గించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రతినిధి బృందం మంత్రి దుర్గేష్‌కు విన్నించింది. కమర్షియల్ ఎల్‌పిజి వినియోగిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగిస్తున్న సంస్థలతో పోలిస్తే అధిక నిర్వహణ వ్యయాన్ని భరిస్తున్నాయని, దీంతో వ్యాపార నిర్వహణలో అసమాన పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఈ వ్యత్యాసాన్ని తొలగించి హాస్పిటాలిటీ రంగానికి సమాన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హాస్పిటాలిటీ రంగానికి జిఎస్‌టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పునరుద్ధరణ అత్యంత అవసరమని, ఐటిసి తొలగింపుతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వహణ వ్యయం, మూలధన వ్యయం గణనీయంగా పెరిగాయని, సుమారు 20శాతం వరకు పెరిగిన అద్దె భారం కారణంగా ఇప్పటికే తక్కువ లాభాలతో నడుస్తున్న హాస్పిటాలిటీ రంగంపై తీవ్ర ఆర్థిక ఒత్తిడి ఏర్పడిందని వివరించారు.

ఈ ప్రతిపాదనలపై మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులతో కేంద్ర ప్రభుత్వానికి పంపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జులై 14న టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫెడరేషన్, అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆంధ్ర డొమెస్టిక్ ఇన్‌బౌండ్ టూరిజం సంయుక్తంగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ భవానీపురంలోని బెర్మ్ పార్క్ హరిత రిసార్ట్‌లో 'ఆంధ్రప్రదేశ్ ట్రావెల్ ఏజెంట్స్ మీట్ / ఇన్‌బౌండ్ టూరిజం కాన్‌క్లేవ్'కు తమ పూర్తి సహకారం అందిస్తున్నందుకు మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కాన్‌క్లేవ్ ప్రభుత్వం, పర్యాటక రంగం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌బౌండ్ టూరిజం అభివృద్ధికి దోహదపడే ముఖ్య వేదికగా నిలవనుందని అన్నారు. మంత్రి దుర్గేష్‌ను కలిసిన వారిలో ఎపి ఛాంబర్స్ సలహాదారు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు పి. భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి.స్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్.మూర్తి చిట్టూరి, జాయింట్ సెక్రటరీ ఎం.వి. పవన్ కార్తీక్, ఎపి ఛాంబర్స్ సభ్యులు, టూరిజం కమిటీ మెంబర్ కళ్యాణి కాకాని ఉన్నారు.



## డిప్యూటి డైరెక్టర్‌గా రామాంజనేయులుకు పదోన్నతి



**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న వి.రామాంజనేయులుకు ఇటీవల ఉప సంచాలకులుగా పదోన్నతి లభించింది. గత పదేళ్ళుగా రాష్ట్ర సచివాలయంలో డిపిఆర్ఓగా, సహాయ సంచాలకులుగా సేవలు అందిస్తున్న ఆయనకు సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ వారి కార్యాలయంలో ఉప సంచాలకులుగా పదోన్నతి కల్పించి రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగం (పబ్లిసిటీ సెల్)లో విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కెఎస్ విశ్వనాథ్‌కి రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## జంట హత్యల కేసులో ముగ్గురు అరెస్ట్



**తిరుపతి, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలో జరిగిన జంట హత్యల కేసులో పోలీసులు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. కుటుంబ వివాహ వివాదాలే కారణంగా మారిన ఈ హత్యకు దారితీసిన వివరాలను తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి తెలిపారు. తిరుపతి తిరుచానూరు మార్గంలో పద్మావతి కళ్యాణ మండపం వద్ద 8వ తేదీ రాత్రి దాడిలో మునిరత్నం, మణికంఠ మృతిచెందిన విషయం విదితమే. లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో జరిగిన ఈ సంచలన హత్యలో సిసిటివి ఫుటేజీలను పరిశీలించి నిందితులు తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన వాసు దేవయ్య సునీల్, ఉపేంద్రలను అరెస్ట్

# సమాచార హక్కు అమలు.. సుపరిపాలనకు నిదర్శనం

- రాష్ట్ర సమాచార కమిషనర్ డా. రెహానా బేగం స్పష్టీకరణ
- ప్రజలకు సమాచారమే శక్తి.. ఆ హక్కు పరిరక్షణే అధికారుల బాధ్యత
- విజయవాడలో ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘించిన కార్యాలయాలకు షోకాజు నోటీసులు



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశను సంక్షేమ పథకాల డేటా అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర సమాచార కమిషనర్ డా. రెహానా బేగం

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మరింత బలోపేతమవుతాయని రాష్ట్ర సమాచార కమిషనర్ డా. రెహానా బేగం స్పష్టం చేశారు. ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి చట్టబద్ధమైన బాధ్యత అని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సమాచార కమిషనర్ డా. రెహానా బేగం విజయవాడలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సమాచార ప్రకటన నిబంధనల అమలు, ప్రజా సమాచార అధికారుల (పీఐవోలు) నియామకం, మొదటి అప్పీలేట్ అధికారుల వివరాల ప్రదర్శన, సమాచార హక్కు దరఖాస్తులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. తొలుత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం డీఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించి స.హ. చట్టం, 2005 అమలుతీరుతెన్నులను పరిశీలించారు. ఆపై ఆకస్మిక తనిఖీలలో భాగంగా దుర్గాపురం, గులాబీతోట స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు న్యూ జీజీహెచ్, వక్ఫ్‌బోర్డు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాలను తనిఖీ చేశారు. అయితే సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో దుర్గాపురం, గులాబీతోట స్వర్ణవార్డు కార్యాలయాలకు, అదేవిధంగా 4(1)(బి) రిజిస్టర్‌తో పాటు మరికొన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడంతో జీజీహెచ్‌కు నోటీసులు జారీచేశారు. ఈ సందర్భంగా డా. రెహానా బేగం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కేవలం సమాచారం అందించే చట్టం మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే కీలక సాధనమన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ముందస్తుగా అందుబాటులో ఉంచితే సమాచార హక్కు దరఖాస్తులు, అప్పీళ్ల సంఖ్య కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రజలకు సకాలంలో సమాచారం అందించి పారదర్శకతకు పెద్దపీట వేయాలని సమాచార కమిషనర్ డా. రెహానా బేగం సూచించారు.

**సమాచారహక్కు చట్టం అమలుపై ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు:** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలుపై రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నాయి. చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌తో పాటు ఇతర కమిషనర్లు జిల్లాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ ఆర్టీఐ చట్టం ఏ విధంగా అమలవుతోందో వారు క్షుణ్ణంగా పరిశీలించారు. లోపాలు ఉంటే సరిదిద్దుకోవాలని అధికారులకు సూచించారు.

11-7pg4_11-7pg4.qxd 10/Jul/26 10:31 PM Page 1



వార్త

జీవితంలో మమతలు పెంచుకున్నవాడు, అదే కాలంలో మృత్యుభయాన్ని హెచ్చించుకుంటాడు.

న- లావోస్టే

# 'అణు'బంధం

ఇంధన భద్రతపై ప్రపంచమంతా ఆందోళన చెందుతున్న తరుణంలో భారత్, ఆస్ట్రేలియాల మధ్య ఒక కీలక ఒప్పందం కుదిరింది. ఆస్ట్రేలియా నుంచి శాంతియుత అవసరాల కోసం భారత్‌కు యురేనియం ఎగుమతులకు అన్నివిధాల మార్గం సుగమమైంది. ఇరాన్ యురేనియం ముడిసరుకు కోసం అమెరికా ఖర్గే నుంచి ఎలుక కన్నాల వరకు తొలిచేస్తోంది. అదే సమ యంలో ఎలాంటి వివాదమూ రాజుకోకుండా భారత్‌కు ఆస్ట్రేలియా యురేనియం సరఫరాలో ఒక అడుగు ముందుకేసింది. ఇరుదేశాలు ఆస్ట్రేలియాల నుంచి భారత్‌కు యురేనియం సరఫరాను కార్యరూపంలోకి తెచ్చే పరిపాలనా ఆమోదాలను సిద్ధం చేసుకోవడం కీలకమైన ముందడుగే. నిజానికి తొలి అడుగు ఏనాడో 2014లోనే పడింది.ఆనాడు కుదిరిన పౌర అణు ఒప్పందానికి ఇప్పుడు ఆచరణాత్మక రూపం లభించిందన్న మాట. దీనిని కేవలం ఇంధన వాణిజ్య ఒప్పందంగా భావించకూడదు. ఇంధన భద్రత, ఇండో పసిఫిక్ ప్రాంతీయ సమతుల్యత, సరఫరా గొలుసుల స్థిరత్వం వంటి అంశాలతో ముడిపడి ఉన్నవ్యూహాత్మక భాగస్వా మ్యంగానే గుర్తించాలి. ఆస్ట్రేలియాలో భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటన సందర్భంగా వార్షిక ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశం తర్వాత భారత ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌లు సంయుక్తంగా తమ ఒప్పందంలోని కీలక అంశాలను తెలియ చేశారు.తమ ఒప్పందా నికి బాసటగా ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ భద్రతా నిబంధనలు అమల్లో ఉంటాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల పర్యవసానంగా ఈ రెండు దేశాల మధ్య ఏర్పడిన ఒప్పందం ఉభయ తారకమే.ఇంధన సంక్షోభ సమయంలో భారత్, ఆస్ట్రేలియా స్నేహ హస్తం అందుకోవడం లాభదాయకమే. ప్రపంచ ఇంధన సరఫరా ధరలపై యుద్ధ ప్రభావం గణనీయంగాఎక్కువే. ఈ సందర్భంలో ద్రవీకృత సహజ వాయువు సరఫరాలో, ద్రవ ఇంధనాలు, పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా లో ఈ రెండు దేశాల భాగస్వామ్యం మంచిదే. భారత్ 2047 నాటికి అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణ నీయంగా పెంచేలక్ష్యంతో ముందుకు సాగుతోంది.బొగ్గుపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ తక్కువ కార్బన్ ఉద్గా రాలతో స్థిరమైన విద్యుత్‌ఉత్పత్తిని విస్తరించడానికి యురేనియం అవసరమని అంచనా. భారత్‌కు దేశీయంగా ఉన్న యురేనియం నిల్వలు సరిపోవు. ప్రపంచంలోనే ఆస్ట్రేలియా అతిపెద్ద యురేనియం నిల్వలు కలిగిన దేశం కావున ఆ దేశం భారత్‌కు భారత ఇంధన వ్యూహానికి దీర్ఘకాలిక భరోసానిస్తోంది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న చైనా ప్రాబల్యమే కాకుండా సముద్రభద్రతపై నెలకొన్న ఆందోళనలు, సరఫరా గొలుసుల వైవిధ్యీకరణ,ఆవశ్యకత భారత్‌ఆస్ట్రేలియా సంబంధాలను మరింత సమర్థవంతంగా దగ్గర చేస్తున్నాయి. క్వాడ్ భాగస్వామ్య దేశాలుగా ఇరు దేశాలు రక్షణ సముద్ర భద్రత, సాంకేతికత, కీలకఖనిజరంగాల్లో సహకారాన్ని అందచేసుకుంటాయి. యురేనియం సరఫరా కారణంగా భారత్ ఉన్నట్టుండి అణుశక్తిరంగం ఒక్కసారిగా విప్లవాత్మ కంగా మారుతుందని చెప్పలేం. కొత్త అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణం, భద్రతా ప్రమాణాలు, పెట్టుబడులు, సాంకేతిక సామర్థ్యం, వ్యర్థాల నిర్వహణ వంటి అనేకసవాళ్లు సవాళ్లుగానే మిగిలిపోయి ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న పరిస్థితుల రీత్యా అంతర్జాతీయ అణుశక్తి సంస్థ భద్రతా ప్రమాణాలకు లోబడి, దేశశాంతియుత అవసరాల మేరకు మాత్రమే భారత దిగుమతి చేసుకున్న యురేనియంను వినియోగించాల్సి వస్తుంది. భారత్‌తో చేసుకున్న ఒప్పంద రీత్యా ఇకపై ఆస్ట్రేలియా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే అవకాశముంది. విశ్వసనీయ భాగస్వామిగా భారత్‌తోఇంధన వాణిజ్యాన్ని విస్తరణ అణుఇంధన రంగంలో కొత్త మార్కెట్ వచ్చి చేరుతుంది. కీలక ఖనిజాల అవసరమూ ఏర్పడుతుంది. ఈదృష్ట్యా ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద విస్త రణకు కూడా ఆస్కారం ఉంటుంది. అణు శక్తిని స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయాలనే సంకల్పానికి ఇదొక పునర్నిర్వచనం చెబుతోంది. అంటే భారత్ స్వావలంబన దిశగా స్థిరమైన అడుగులు వేయనున్నది. ఈ పర్యటనలో మొత్తం 18 ఒప్పందాలపై భారత్, ఆస్ట్రేలియాల మధ్య సంతకాలు జరిగాయి. వీటిలో భారత్ తీర రక్షక దళం,ఆస్ట్రేలియాకు చెందిన మారిటైమ్ బోర్డర్ కమాండ్‌ల మధ్య ఒప్పందం కూడా ఇమిడి ఉంది. ఇది సముద్ర చట్టాల అమలు, సముద్ర ప్రాంతాలపై అవగాహన, సరిహద్దుల రక్షణ వంటి అంశాలలో పరస్పర సహకారానికి దోహదపడుతుంది. ఈ చర్చలు,ఒప్పందాలు ఇరుదేశాల మధ్య అసాధారణమైన అంశాలుగా ప్రధానులిద్దరూ అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా కేవలం శిలాజరహిత ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికే భారత్‌కు యురేనియం ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బానీస్ ప్రకటించారు. ఇకపై తమ భాగస్వామ్యం గతంలో ఎన్నడూ లేనంత పటిష్టంగా ఉండబోతుందన్న ఆశాభావాన్ని ఉభయులూ ప్రకటించారు. ఆస్ట్రేలియాలోని అతిపెద్ద సూపర్ ఫండ్ ఆస్ట్రేలియా భారతదేశంలో రూ.3,311కోట్లు అదనపు పెట్టుబడి పెట్టనుంది. భారత ఆర్థికవ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసానికి ఇదే నిదర్శనమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఇండియా, ఆస్ట్రేలియా సిఇఒల ఫోరమ్‌లో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తాజా పెట్టుబడితోభారత ఆర్థికరంగంలో ఆస్ట్రేలియన్ సూపర్ మొత్తం పెట్టుబడి 3.3 మిలియన్ డాలర్లకు చేరనుంది. 28ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాలో పర్యటించిన తొలిభారత ప్రధాని తానేనని నరేంద్రమోడీ ఎంతో సంతోషంగా ముచ్చటించారు. ఈ పర్యటన భారత్, ఆస్ట్రేలియాల మధ్య ఎంతో పటిష్ట బంధాన్ని నిలబెట్టిందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



మనకు ఉన్న సంపదతో సంతృప్తిపడడం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.

సర్వేపల్లి రాధాకృష్ణన్



నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.

బెర్నార్డ్ షా

# తిప్పలు పెడుతున్న రెవెన్యూ చట్టాలు!

**'భూ భారతి' చట్టం కూడా విధానపరంగా ఎంతో కొంత ఆశాజనకంగానే కన్పిస్తున్నది. కానీ అమలులో సమస్యలు తక్కువేమీ లేవు. వందలాది కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. అవినీతి కూడా ఏమాత్రం తగ్గలేదు. తమ చుట్టూ ప్రదక్షిణలు చేసే భజనపరులతో కాకుండా తమకు ఉన్న ఏజెన్సీల ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే కొత్త చట్టానికి అర్థం పరమార్థం ఉంటుంది. ఇక కౌలురైతుల, పోడు భూముల సమస్యలు రగులుతూనే ఉన్నాయి. వాటిని పరిష్కరిస్తామని పాలక పెద్దలు ప్రకటించారు. లక్షలాది మంది గిరిపుత్రులు, కౌలురైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సమస్యలు ఎంతో సున్నితమైన భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో మనసు పెట్టి ఆలోచించి ఆచితూచి అడుగులు వేయాలి.**

దామెర్ల సాయిబాబ

కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లుగా ఉంది. భూముల వ్యవహారంలో కొందరు పాలక పెద్దలు, మరికొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు. సంస్కరణలు, చట్టాలు ఎన్ని తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. అందులోని కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యం అవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వీటన్నింటిని మించి సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం వారికుందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలుచేయాలి. అప్పుడే ఆ చట్టాలు చేసిన నేతలకు ప్రజాభిమానం పెరుగుతుంది. భూముల రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నో చట్టాలు చేశారు. ఎంతో మంది అధికారులను నియమించారు. కానీ సమస్యలు పెరిగాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్‌ప్రభుత్వం 'భూ భారతి' చట్టాన్ని సరికొత్తగా ప్రవేశపెట్టింది. అంతకు ముందు తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం 'ధరణి పోర్టల్' అనే నూతన చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఆ చట్టం రికార్డుపరంగా ఎంత ఉపయోగకరంగా కన్పించినా ఆచరణకు వచ్చేసరికి అన్నీఇన్నీ ఇబ్బందులు కాదు. ఎంతో వ్యయం చేసుకున్నా రికార్డులు సరిచేయించలేక, జరిగిన పొరపాట్లతో కొందరు రైతులు ప్రభుత్వాల నుంచి పొందాల్సిన ప్రయోజనాలను పూర్తిగా పొందలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టాన్ని పక్కనబెట్టి ఇప్పుడు కొత్తగా 'భూ భారతి' చట్టాన్ని ప్రవేశపెట్టింది.ఎంత పటిష్టంగా,పకడ్బందీగా నిబంధనలు ఏర్పాటు చేసినా శతకోటిదరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఏదోరకంగా దళారులు,మరికొందరు రియల్టర్‌ల నుండి ముఖ్యంగా ప్రభుత్వం భూములను కాపాడలేకపోతున్నారు. భూముల రేట్లు అత్యధికంగా పెరిగిన హైదరాబాద్‌తోపాటు చుట్టూ ఉన్న రంగారెడ్డి తదితర జిల్లాల్లో అక్రమాలకు అంతేలేకుండా పోతున్నది. అంతెందుకు తెలంగాణలో 'హైడ్రా'ను ప్రవేశపెట్టిన తరువాత వెలుగు చూసిన ప్రభుత్వ భూములు, ప్రధానంగా చిన్ననీటి వనరులను ఆక్రమించుకొని ఏకంగా పెద్దపెద్ద భవనాలే కాదు కాలనీలకు కాలనీలే నిర్మించుకొన్న ఉదంతాలు బయటపడ్డాయి. కొన్నింటిని కూల్చి వేసి తిరిగి హైడ్రా ప్రభుత్వానికి స్వాధీనం చేసింది. ఒకటి రెండు కాదు వేలాది ఎకరాల అత్యంత విలువైన భూములున్నాయి. ఈ అక్రమాలు నిర్మాణాలన్నీ ఒక్కరోజులోనో, ఒక నెలలోనో జరిగినవి కాదు. దశాబ్దాల తరబడి జరిగాయి, జరుగుతున్నాయి. చాలావరకు అనుమతులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల నుండి పొందారు. ఇందులో నష్టపోయింది, పోతున్నది అమాయక కొనుగోలుదారులే. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా చెప్పుకొనే ప్రజాప్రభుత్వంలో వేలాదిరూపాయలు జీతభత్యాలు రూపేణ నెలనెలా ప్రజాధనాన్ని తీసుకొంటున్న సంబంధిత అధికారగణం ఏంచేస్తున్నట్లు అనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ చేస్తున్న ఆకస్మిక తనిఖీల్లో ఆదాయానికి మించిన వందలాది కోట్లరూపాయల విలువైన అక్రమాస్తులు బయటపడుతుండటం పరిశీలిస్తే చట్టాలకు ఎలా తూట్లు పొడుస్తున్నారో అర్థమౌతుంది.వాస్తవంగా చూసినా భూముల విషయంలో నిజాంపాలన నుండి పటిష్టమైన చట్టం లేదని చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరి

## ఒక్క మాట

పాలన హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం 1936 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రెగ్యులరైజేషన్ చట్టాన్ని 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టాన్ని రద్దు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్తకాల చట్టం చేశారు. ఇలా ఎన్నో మార్పులు, చేర్పులు చేసినా ఖచ్చితమైన రికార్డులు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ప్రభుత్వ, దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈ ఆక్రమణలపై చర్చలు జరిగాయి. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం ఆ తర్వాత భూకామందుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలు పంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి, ఇప్పటికీ అంతో ఇంతో మిగిలి ఉండడానికి ప్రధాన సమస్య అదే.భూమి ముఖ్యమైందన్న విషయం నిర్వివాదం. భూముల విషయంలో ఇప్పటికీ ఎన్నిచట్టాలు చేశారో, ఎన్ని సవరణలుచేశారో, ఇంకెన్ని మినహాయింపులు ఇచ్చారో లెక్కకు అందదు. రాజకీయాల అవసరాలకోసం భూమి చూపి పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్న విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి.పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూపోతున్నారు. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్ట పరిమితిని తీసుకురావడంతో కొంత కదలిక వచ్చిందని చెప్పొచ్చు. 1973లో జనవరి ఒకటిన అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం చట్టం చేసింది. కానీ అమలు చేయడానికి చట్టం వచ్చిన రెండేళ్ల తర్వాత 1975 జనవరి నుంచి శ్రీకారం చుట్టారు. ఈ రెండేళ్ల వ్యవధిలో చాలామంది పెద్దలు తమ భూములను సర్దుబాటు చేసుకునే అవకాశం దొరికింది. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను పెద్దలు నయానో, భయానో ఆక్రమించి అమ్ముకుంటున్నారని అలా వీలుకాకుండా పటిష్టమైన 9/77చట్టాన్ని తీసుకువచ్చారు. అయినా అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు ఆగలేదు. ఇందుకు రాజకీయ జోక్యం, అవినీతి కారణం. పట్వారీతో పంచాయతీ పెట్టుకుంటే పొలం పోయి గుట్టెక్కుతుంది. గుట్ట వచ్చి పొలంలో కూర్చుంటుందనే నానుడి అప్పట్లోనే ఉండేది. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఏకంగా ఆ వ్యవస్థనే రద్దు చేశారు. అయినా ఆ జాడ్యం ఆగలేదు. ఏదో ఒక రూపం లో కొనసాగుతూనే ఉంది. ఇలాంటి వాటిని అధిగమిం చేందుకు భూహక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించ డానికి భూమి అమ్మకాలు, కొనుగోళ్లు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కు పత్రం ఇవ్వడానికి భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం 'ధరణి' పోర్టల్ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. భూ రికార్డుల నిర్వహణలో అధునాతనమై పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పట్టాదారు పాసుపుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం, భూపరిపాలన, అవినీతిని నిర్మూలించడం లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఏకగవాక్ష విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకే రోజు ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలు పొందుపరిచారు. ఇవన్నీ తు.చ తప్పకుండా అమలు చేసి పొరపాట్లు జరగకుండా చేయగలిగితే రైతులకు ఎంతో మేలు జరిగేది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరయ్యాయి. సమస్యలు పెరిగిపోయాయి. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా రికార్డులు తప్పువచ్చేలా చేసి అవి సవరించడానికి వేలు కాదు, లక్షలు వసూలు చేశారు. సమస్యలను భూతద్దంలో చూపి మాయమాటలతో నమ్మించి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.'భూ భారతి' చట్టం కూడా విధానపరంగా ఎంతో కొంత ఆశాజనకంగానే కన్పిస్తున్నది. కానీ అమలులో సమస్యలు తక్కువేమీ లేవు. వందలాది కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. అవినీతి కూడా ఏమాత్రం తగ్గలేదు. తమ చుట్టూ ప్రదక్షిణలు చేసే భజనపరులతో కాకుండా తమకు ఉన్న ఏజెన్సీల ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకోగలిగితే కొత్త చట్టానికి అర్థం పరమార్థం ఉంటుంది. ఇకకౌలురైతుల, పోడు భూముల సమస్యలు రగులుతూనే ఉన్నాయి. వాటిని పరిష్కరిస్తామని పాలక పెద్దలు ప్రకటించారు. లక్షలాది మంది గిరిపుత్రులు, కౌలురైతులు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యలు ఎంతో సున్నితమైన భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లు కాల్చుకున్న పెద్దలున్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకొని అన్నికోణాల్లో మనసు పెట్టి ఆలోచించి ఆచితూచి అడుగులు వేయాలి. ●

# జనాభా కాదు... జనశక్తిని నిర్మించాలి

వంగవోలు రవి

భారత్ అభివృద్ధి భవిష్యత్తు జనాభా పరిమాణంపై కాదు, యువతకు విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, ఉపాధి, స్వేచ్ఛ కల్పించడంపైనే ఆధారపడి ఉంది.ప్రపంచ జనాభా దినోత్సవం వచ్చినప్పుడల్లా మన చర్చ ఇప్పటికీ "జనాభా ఎంత పెరిగింది?" అనే ప్రశ్న చుట్టూనే తిరుగుతోంది. కానీ నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అసలు ప్రశ్న అది కాదు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి 2026 ప్రపంచ జనాభా దినోత్సవానికి ప్రకటించిన 'రిలైజింగ్ ద హోప్స్ అండ్ ఆస్పిరేషన్స్ ఆఫ్ యంగ్ పీపుల్ టుడే అండ్ ఫర్ ద ఫ్యూచర్' అనే థీమ్ కూడా ఇదే విషయాన్ని గుర్తుచేస్తోంది. జనాభా ఎంత ఉందన్నది కాదు ఆ జనాభా ఎంత ఆరోగ్యంగా ఉంది, ఎంత చదువుకుంది, ఎంత నైపుణ్యం సంపాదించింది, ఎంత స్వేచ్ఛగా తన జీవితాన్ని నిర్మించుకోగలుగుతోంది అనేదే దేశ భవిష్యత్తును నిర్ణయించే అంశంగా మారింది. ఒకప్పుడు జనాభా పెరుగుదలనే అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకిగా భావించేవారు.ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఐక్యరాజ్యసమితి లెక్కలప్రకారం అనేక దేశాలు వృద్ధాప్య జనాభా, తగ్గుతున్న జననాల రేటు, కార్మికుల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యధిక జనాభాతో పాటు, అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశంగా భారత్‌కు ఒక చారిత్రక అవకాశం లభించింది. అయితే ఈ అవకాశాన్ని నిజమైన జనశక్తిగా మార్చగలుగుతున్నామా? అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన సమయం వచ్చింది. ఒక దేశ భవిష్యత్తును కేవలం జనాభా సంఖ్య నిర్ణయించదు. ఆ జనాభాలో ఎంతమంది ఆరోగ్యంగా ఉన్నారు? ఎంతమంది నాణ్యమైన విద్య పొందుతున్నారు? ఎంతమందికి అవసరమైన నైపుణ్యాలున్నాయి? ఎంతమందికి గౌరవప్రదమైన ఉపాధి లభిస్తోంది? అన్నదే దేశ పురోగతిని నిర్ణయిస్తుంది.యువశక్తికి నాణ్యమైన విద్య, సరైన శిక్షణ, మెరుగైన ఆరోగ్యం, తగిన ఉపాధి అవకాశాలు కల్పించకపోతే అదే జనాభా నిరుద్యోగం, అసమానత, సామాజిక అసంతృప్తికి కారణమయ్యే ప్రమాదం కూడా ఉంది. అందుకే జనాభా సంఖ్య కంటే మానవ వనరుల నాణ్యతపై పెట్టుబడి పెట్టడం అత్యవసరమైంది. విద్యారంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. యుడిఐఎస్‌ఇ 2023-24 గణాంకాల ప్రకారం పాఠశాల స్థాయిలో బాలికల నమోదు అబ్బాయిలతో దాదాపు సమాన స్థాయికి చేరుకుంది. కానీ ఈ గణాంకాలు మరో ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయి. చదువు పూర్తయిన ప్రతి యువకుడు, యువతి ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారా? పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు వారికి అందుతున్నాయా? మారుతున్న సాంకేతిక ప్రపంచానికి తగిన సామర్థ్యాలను విద్యా వ్యవస్థ పెంపొందిస్తోందా? ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత విద్య పూర్తిచేసి ఉద్యోగ మార్కెట్‌లోకి అడుగు పెడుతున్నారు. కానీ వారందరికీ వారి నైపుణ్యాలకు తగిన ఉపాధి లభిస్తోందా? అనేది కీలకమైన ప్రశ్న. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం మహిళల శ్రామిక భాగస్వామ్యం పెరుగుతున్నప్పటికీ, ఆ పెరుగుదలలో గణనీయమైన భాగం స్వయం ఉపాధి లేదా అనౌపచారిక రంగంలోనే ఉంది. మరోవైపు యువత నిరుద్యోగం, నైపుణ్యాలకు తగ్గఉద్యోగాల కొరత ఇంకా సవాళ్లుగానే ఉన్నాయి. ప్రపంచ జనాభా దినోత్సవం మనకు గుర్తు చేయాల్సిన సందేశం ఒక్కటే. జనాభా సంఖ్యను లెక్కించడం కంటే, ప్రతి మనిషిలోని సామర్థ్యాన్ని పెంపొందించడం చాలా ముఖ్యం.నాణ్యమైన విద్య, ఆరోగ్యం, నైపుణ్యాలు, గౌరవ ప్రదమైన ఉపాధి, లింగ సమానత్వం, నిర్ణయ స్వేచ్ఛ ఇవే భవిష్యత్ భారతాన్ని నిర్మించే అసలు పునాదులు. ప్రతి యువకుడికి, ప్రతి యువతికి తమ సామర్థ్యాన్ని వికసింప జేసుకునే అవకాశాలను కల్పించినప్పుడే జనాభా నిజమైన జనశక్తిగా మారుతుంది. ●


# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



గంగాపురం స్థితప్రజ్ఞ

ఒక్కరైతే ఒంటరే... ఒక్కటైతే ఉప్పెనే' అనే నినాదంతో,లక్షలాది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యా యుల సామాజిక భద్రతే ధ్యేయంగా జనం నుండి ఉద్భవించిన మహా ప్రవాహం .. తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్‌ఈయు). 2016 లో ప్రారంభమైన ఈ సంఘం, సిపిఎస్ విధానం పట్ల ఉద్యోగుల్లో ఉన్న అంధకారాన్ని తొలగించి, వారిలో అవగాహన కల్పించేందుకు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో విస్తృతంగా సదస్సులు, సమావేశాలను నిర్వహించింది. నాటి నుండి నేటి వరకు రాజీలేని పోరాటాలతో పాత పెన్షన్ (ఓపిఎస్) సాధనకై ఈ యూనియన్ దేశవ్యాప్త ఉద్యమానికి ఇరుసుగా నిలిచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2016వరకు లేని 16 లక్షల విలువక్ డెత్ కామ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీతోపాటు ఉద్యోగి సర్వీస్‌లో ఆకస్మికంగా మరణిస్తే వారి కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్‌ఆర్థిక రక్షణను కల్పించాయి. ఇది కేవలం 10 ఏళ్లలోనే సాధించింది. అనేక శక్తి యుక్తులతో, అనంతమైన మేధోశక్తితో, కఠినమైనపోటీని తట్టుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల భవితను పిఎఫ్ఆర్డీఏ అనే చట్టం ద్వారా ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం అంధకారమయం చేసింది. మార్కెట్ ఒడిదొడుకులపై పెన్షన్ ఆధారపడటం : పాత పెన్షన్ విధానంలో (ఓపిఎస్) ఉద్యోగి రిటైర్ అయ్యేనాటికి వచ్చిన చివరి జీతంలో సగం మొత్తాన్ని పెన్షన్‌గా ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చేది. కానీ సిపిఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుండి కట్ చేసిన సొమ్మును షేర్ మార్కెట్లలో పెట్టుబడిగా పెడుతున్నారు. మార్కెట్ ఒడిదొడుకుల వల్ల రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెన్షన్ కేవలం కొన్ని వందల రూపాయలకే పరిమితం అవుతోంది.

**జీవన భృతికి చాలని పెన్షన్లు:** ముప్పై, నలభై ఏళ్ల ప్రభుత్వానికి సేవలందించి రిటైర్ అయిన ఉద్యోగులకు నేడు నెలకు రూ. 1000 నుండి రూ. 2000 లోపే పెన్షన్ వస్తున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. ఈ కాలంలో ఈ అరకొర డబ్బులతో ఒక వృద్ధాప్య కుటుంబం కనీసం మందుల ఖర్చులు కూడా వెళ్లదీసుకోలేని దుస్థితి నెలకొంది. ఆత్మగౌరవానికి దెబ్బ: జీవితాంతం గౌరవప్రదమైన హోదాలో బతికిన ఉద్యోగి, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులపై లేదంటే ఇతరులపై ఆధారపడాల్సి రావడం వారి ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. సామాజిక భద్రత కరువై,విశ్రాంత జీవితం నిస్సహాయంగా మారుతోంది. ఈ అన్యాయమైన విధానానికి వ్యతిరేకంగా టిఎస్‌సిపిఎస్‌ఈయు నేతృత్వంలో సాగినఉద్యమ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు




ఉన్నాయి. శంఖారావం (ఫిబ్రవరి 26, 2017): నిజాం కాలేజ్ మైదానంలో లక్షలాది మందితో నిర్వహించిన ఈ సభ రాష్ట్రంలో పెనుదుమారాన్ని రేపింది. దీని ఫలితంగానే డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ (జి.ఓ 60)సాధించబడింది. సామూహిక సెలవు, ధర్మదీక్ష (సెప్టెంబర్ 1, 2017): సంఘం ఇచ్చిన పిలుపుతో 85పైగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి, జిల్లా కేంద్రాల్లో ధర్మదీక్షలు చేపట్టి తమ దృఢ సంకల్పాన్ని చాటారు. ఆయుత ధర్మదీక్ష (జనవరి 7, 2018): నాటి ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ గడ్డపై వేలాది మందితో ఆయుత ధర్మదీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఆత్మగౌరవ జన జాతర, ఓట్ ఫర్ ఓపిఎస్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో లక్షకుపైగా కుటుంబాలతో భారీ బహిరంగ సభ నిర్వహించి, "పాత పెన్షన్ ఇచ్చే పార్టీలకే మా ఓటు" అని ప్రతిజ్ఞ చేసి సిపిఎస్ ఐక్యతను చాటారు. రాజకీయ నిర్ణయం మేనిఫెస్టోలో హామీ: దేశవ్యాప్తంగా ఎన్.ఎం.ఓ.పి.యస్ ద్వారా ఉద్యమాన్ని విస్తరింపజేసి ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరణకు కారణమైంది సిపిఎస్ యూనియన్. తెలంగాణలో సైతం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను కలిసి సమస్య తీవ్రతను వివరించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో "సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ" హామీని చేర్చేలా ఈ యూనియన్ నేతలు క్రియాశీలక కృషి చేశారు. గతంలో ఇచ్చిన హామీలు, సిపిఎస్ పెన్షన్ లోపాలవల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్ర అన్యాయాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి మరోమారు బలంగా గుర్తుచేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలనే ఏకైక డిమాండ్‌తో టిఎస్‌సిపిఎస్‌ఈయు మరో చారిత్రాత్మక ఉద్యమానికి శ్రీకారం చుడుతోంది. జులై 11 నుండి జన జాగరణ యాత్ర: ఈ సుదీర్ఘ పోరాట యాత్ర భద్రాద్రి జిల్లా నుండి ఘనంగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తూ ఈ యాత్ర సాగుతుంది. నియోజకవర్గ కేంద్రాల్లో సిపిఎస్‌ఉద్యోగులతో ప్రత్యేక అవగాహన, సమరశీల సమావేశాలు నిర్వహించి, ఆయా ప్రాంతాల స్థానిక శాసనసభ్యులను (ఎమ్మెల్యేలను) ప్రత్యక్షంగా కలిసి.ఎమ్మెల్యేల స్పందన కోరనున్నారు. 'నాడు ఓట్లు వేశాం.. నేడు మా పెన్షన్ సమస్యపై మీ స్పందన ఏంటి?' అని ప్రశ్నిస్తూ, నాటి ఎన్నికల మేనిఫెస్టో హామీని తక్షణమే జీవో రూపంలో అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతు కూడగట్టడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. ఆగస్టు 23చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ: జన జాగరణ యాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో మలిదశ చైతన్యంతో ఆగస్టు 23న హైదరాబాద్ నడిబొడ్డున చలో హైదరాబాద్ పేరిట 2.6లక్షలాదిమందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు.ఈ సభ ద్వారా సిపిఎస్ విధానంవల్ల రిటైర్డ్ ఉద్యోగులు పడుతున్నవేదనను, సమస్య తీవ్రతను ప్రభుత్వానికి కళ్లకుకట్టేలా వివరించి, పాత పెన్షన్ జీవోసాధన దిశగా అంతిమపోరాటం చేయనున్నారు. ●

**(రచయిత : రాష్ట్ర అధ్యక్షులు, టిఎస్‌సిపిఎస్‌ఈయు)**

# ప్రజావాక్కు



### ఒకరు వద్దు,ఇద్దరు ముద్దు నినాదం చాలు

ఇప్పటికిప్పుడే మన జనాభాను ప్రత్యేకంగా పెంచాల్సిన పని లేదు, ఇంకా పెరుగుతూనే వుంది, పెరుగుదల రేటు మాత్రం తగ్గింది. సమీప భవిష్యత్తులో యువతకు కొరత రాదు ఎప్పుడో విజన్ 2047 నాటికి ఆ పరిస్థితి వస్తే జపాన్ వలె పదవీ విరమణ వయస్సు పెంచీ, ఇరాన్ సైన్యం వలె ఉద్యోగ అర్హత వయసు తగ్గించి, ఆనాటి పరిస్థితులకి తగినట్లు ఆ పాలకులు చర్యలు చేపడతారు. నేడెందరో విద్యావంతులు, చిరుద్యోగులు విద్య, వైద్యం, పిల్లల పెంపకం వంటి కుటుంబ ఖర్చులు తట్టుకోలేక ఒక బిడ్డతోనే సరిపుచ్చుకుంటున్నారు. కనుక ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మూడో బిడ్డకి ఇస్తామంటున్న ముప్పై వేల రూపాయలను మొదటి బిడ్డకీ, నాలుగో బిడ్డకి ఇస్తామనే నలభై వేలని, రెండోబిడ్డకీ ఇచ్చి, గతంలో వలె అన్నిరాయితీలను అందిస్తే ఫలితం వుంటుంది. ఆ రెండో బిడ్డ, తొలి బిడ్డకి తోడై, వారి ఆటపాటలతో పెద్దలకీ కాలక్షేపంగా వుంటుంది. ఇక చదువుల కోసం బడిలో చేర్చే తల్లిదండ్రులిద్దరూ వుద్యోగులైతే పిల్లల సంరక్షణ కోసం, వారి కుటుంబపెద్దల్నీ తెచ్చుకుంటారు.ముఖ్యమంత్రి ఆశిస్తున్నట్లు వుమ్మడి కుటుంబ వ్యవస్థ వృద్ధి చెందుతుంది.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

### సంకల్ప బలం ముఖ్యం

16వ ఆర్థిక సంగం నిధులు గ్రామపంచాయితీలకు విధిల్చాలి అంటే పెట్టిన నిబంధనలు గ్రామపంచాయితీల మధ్య పోటీ తత్వం పెంచే విధంగా ఉన్నాయి. అవి స్వంత నిధులను పెంచుకోవడం వైపు మార్గాలు వెతకాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నాయి. అది హరిత హారం ద్వారా పెంచొచ్చు లేదా తెలంగాణకు ఉండే చారిత్రక జల సంపద ద్వారా కావొచ్చు. మొత్తం మీద కావాల్సినది సంకల్పం మాత్రమే.

- భారత అవినాష్, జనగాం

### పంటల మార్పిడి చేయాలి

నేటి కాలంలో పొలాలలో ఆధునికపద్ధతులను, యంత్రాలను ఉపయోగించి పంటల మార్పిడి విధానాన్ని చేపట్టి అధిక దిగుబడిని పెంపొందించుకోవాలి. రెండు కాలాలు ఒకే పంట వేసి నేల సామర్థ్యాన్ని తగ్గించడం కంటే మెరుగైన బహుళ జాతి పంటలు వేస్తే మద్దతు ధరతో పాటు దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.

- మోతె శివకుమార్, రంగారెడ్డి జిల్లా

### మాతృభాష మాధుర్యం

తెలుగు భాషలోని మాధుర్యం, సౌందర్య సౌరభాలు మరే భాషకులేవని ఘంటాపథంగాచెప్పవచ్చు.మాతృభాషను విస్మరించడం అంటే, అమ్మ భాషను మరిచిపోవటమే అవుతుంది. కేవలంరచయితల కల్పనలకే పరిమితమయ్యే దుర్గతి తెలుగుకు దాపురించిందంటే అతిశయోక్తి కాదు. దీన్ని అధికమించాలంటే మన పిల్లలకు చిన్నతనం నుంచి తెలుగుదనం అలవరచాలి.రామాయణ, భారతాల వంటి ఇతిహాసాలను పరిచయం చేస్తూ, ఆకథలను పిల్లలకు చెప్తూ మాతృభాషలోని తియ్యదనాన్ని వారికి రుచి చూపించాలి. వారికి తెలుగు మాట్లాడటం, చదవటం, రాయటం నేర్పించాలి.ప్రాథమిక పాఠశాలలో అర్హులైన తెలుగు ఉపాధ్యాయులను నియమించి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలి. పదవ తరగతి వరకు తెలుగు పాఠ్యాంశాన్ని తప్పనిసరి చేయాలి. తెలుగు మాధ్యమాలలో చదివిన వారికి ఉద్యోగాల్లో, ఇతరత్రా ప్రోత్సాహకాలు అందించాలి. తెలుగుభాషను బ్రతికించుకోవాలంటే, ప్రభుత్వ కార్యకలాపాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలకు తెలుగును ఉపయోగించాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విద్యుత్ పొదుపుపై అవగాహన అవసరం

దేశంలో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ శాఖలు విద్యుత్ పొదుపుపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, ఎంఎంటీఎస్, మెట్రోకేంద్రాల్లో రాత్రి వేళల్లో అవసరానికి మించి వెలిగించే దీపాలను తగ్గించడంద్వారా గణనీయమైన విద్యుత్ ఆదా సాధ్యమవుతుంది. ప్రయాణికుల రద్దీ తక్కువగా ఉండే అర్ధరాత్రి సమయాల్లో ప్రతి దీపాన్ని వెలిగించడం అవసరం లేదు. ప్రధాన స్టేషన్లు, లోకల్ రైలు కేంద్రాలు, మెట్రో స్టేషన్లలో కనీస భద్రతకు అవసరమైనంత వెలుతురు మాత్రమే ఉంచి, మిగతా దీపాలను నిలిపివేయవచ్చు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నత విద్య

వివిధ యూనివర్సిటీల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రత్యేకంగా ఉన్నత విద్య అవకాశాలు కల్పించాలి. ఈ కోర్సులకు గాను వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి. ప్రతి ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో ఆయా శాఖల అభివృద్ధికి గానునిధులు నియామకాలు సంక్షేమపథకాల ప్రచారం కొరకు పరిశోధనలు అవసరం. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులలో ప్రస్తుతం ఉన్నత విద్య డాక్టరేట్ పట్టా పొందిన వారి చేత పర్యవేక్షణ వీరి ద్వారా చేయించడం అవసరం.

- రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వ్యభిచారం గుట్టు రట్టు

గుంటూరు క్రైమ్, జులై9, ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న మసాజ్ సెంటర్ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు మహిళలు ఒక విటులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీఎపీ హోమ్ అపార్ట్మెంట్ నందు మసాజ్ సెంటర్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నరని టాస్కోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు గురువారం డియస్పి డిఎస్పీ ఆదేశాల ప్రకారం టాస్కోర్స్ సిఐ 2 కి తెలియపరిచి టాస్కోర్స్, నల్లపాడు ఎస్.ఐ స్టేషన్ సిబ్బందితో కలిసి రైడ్ చేసి ఇద్దరు మహిళలు, ఒక విటుడు, ఒక రూమ్ బాయ్, 4 సెల్ ఫోన్లు, 4 కండోమ్ ప్యాకెట్స్, వాడిన కండోమ్స్ ను సీజ్ చేసి ఆర్గనైజర్ మువ్వ శ్రీకాంత్ (విటులకు తన ఫోన్ వాట్సాప్ ద్వారా ఆన్లైన్లో ఆడవారి ఫోటోలను సెండ్ చేస్తున్నారు.) తదుపరి విచారణ కొరకు నల్లపాడు పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది.

## ఏఎన్‌యు పీజీ 4వ సెమిస్టర్ ఫలితాలు

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, జులై10, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో ఏప్రిల్ 2026లో జరిగిన పీజీ కోర్సుల 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఎ.వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో 9కి 9, ఎంఏ పొలిటికల్ సైన్స్ 25కి 23 ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 11కి 10, ఎంఏ రూరల్ డెవలప్‌మెంట్ 2కి 2, సంస్కృతంలో 6కి 6, తెలుగు 9కి 9, ఎంఎల్ఐఎస్సీ 11కి 11మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. రీవాల్యుయేషన్‌కు రూ.1860/, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190/లను ఈనెల 17లోగా చెల్లించాలని సూచించారు.

## గెస్ట్ ఫ్యాకల్టీలకు వేతనాలు పెంచాలని వినతి

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, జులై10, ప్రభాతవార్త: ఏఎన్‌యులో గెస్ట్ ఫ్యాకల్టీలుగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు వేతనాలు పెంచాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ శుక్రవారం వీసి ఆచార్య కె.గంగాధరరావును కలిసి వినతిపత్రం అందించారు. నెలకు అందించే రూ.30 వేలతో కుటుంబపోషణ



భారంగా మారిందన్నారు. నిత్యావసరాల పెరుగుదల, తమ పిల్లల స్కూల్ ఫీజులు ఇతరత్రా నెలకు 30వేలు సరిపోవడం లేదన్నారు. అలాగే తమకు ఇప్పటివరకు ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ హోదాను మార్చి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాను ఇవ్వాలని విన్నవించారు. తమ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మరొక ప్రధాన సమస్య క్యాజువల్ లీవ్‌లు లేకపోవడమని దీనివల్ల తమ వ్యక్తిగత, అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని మా సమస్యలను పరిష్కారించాలని కోరారు. వీటిపై వీసి గంగాధరావు సానుకూలంగా స్పందించారని డా. రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో పలువురు గెస్ట్ ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

## ప్రశ్న రావణ్‌పై ఉపా కేసు దుర్మార్గం : అవగాహన సంస్థ ఖండన

గుంటూరు కల్చరల్, జులై 10, ప్రభాతవార్త : యూ ట్యూబర్ ప్రశ్న రావణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఉపా చట్టం క్రింద కేసు పెట్టడం దుర్మార్గమని అవగాహన సంస్థ ఖండిస్తుంది. రావణ్‌పై అత్యంత నిరంకుశ ఉపా చట్టం క్రింద కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని దీనికి ఎలాంటి ప్రాతిపదికలేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. గన్నవరం పోలీస్టేషన్‌లో నమోదైన కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది. దేశద్రోహులకు మాత్రమే రాజద్రోహం చట్టం వర్తిస్తుందని విచక్షణ లేకుండా ప్రశ్నా రావణ్‌పై దీన్ని ప్రయోగించడం ఆమోదయోగ్యం కాదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.

## గందరగోళంగా మారిన "ఎస్ఐఆర్" ప్రక్రియ

గుంటూరు కల్చరల్, జులై 10, ప్రభాతవార్త : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గందరగోళంగా మారిందని ఈ ప్రక్రియకు అడుగడుగునా నిర్లక్ష్యం, పక్షపాత దోరణి నెలకొందని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం ఆందోళన వ్యక్తంచేసింది. సంస్థ కార్యాలయంలో "లోపభూయిష్టంగా ఎన్యూమరేషన్" అన్న అంశంపై జరిగిన సమావేశంలో పలువురు అవగాహన సంస్థ సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ఐ ప్రక్రియ కారణంగా వేలాది ఓట్లు తొలగింపుకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారని బూత్ లెవల్ ఆఫీసర్లు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశామని చెబుతున్నప్పటికీ సంబంధిత ఓటర్లకు అవి అందడం లేదని ఫిర్యాదులొస్తున్నాయన్నారు. బిఎల్వో ఇంటింటికి వెళ్ళలేదనే విమర్శలు వస్తున్నాయన్నారు. విశ్రాంత ఆర్టీసి ఉద్యోగ సంఘ నాయకులు ఎల్.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేకంగా మైనార్టీలు, దళితులు, పేద కూలీలు, మహిళల ఓట్లే ఎక్కువగా తొలగింపుకు అవకాశం ఉంటుందని రాజకీయ పార్టీల నేతలు మాటలేకానీ చేతల్లో చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని ఏ ఒక్కవార్డులో మొత్తం పరిశీలించినా వాస్తవాలు బయటపడతాయన్నారు. సమావేశంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం, కృష్ణారావు, కోటేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు.

## 12న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, జులై 10, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం లివర్, జీర్ణకోశవ్యాధులపై అవగాహన సభ ఏర్పాటు చేయబడింది. జులై 12ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నాగూర్ భాషా ప్రధానవక్తగాపాల్గొంటారన్నారు. జీర్ణకోశ ఇన్‌ఫెక్షన్లు, ఎండోస్కోపి, కోలోనోస్కోపీ సేవలు, కాలేయవ్యాధుల చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు

## యుద్ధానికి చరమగీతం పాడేలా ప్రపంచదేశాలన్నీ చిత్తశుద్ధితో కృషిచేయాలి

గుంటూరు కల్చరల్, జులై 10, ప్రభాతవార్త : సరఫరా గొలుసులను దెబ్బతీస్తూ ద్రవ్యోల్బణానికి కారణమవుతూ సామాన్య జనజీవితాలను దుర్భరం చేస్తు యుద్ధానికి చరమగీతం పాడే విధంగా అమెరికా, ఇజ్రాయేల్, ఇరాన్‌లను ఒప్పించడం ఇప్పుడు ప్రపంచ దేశాల సమిష్టి భాద్యత అని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీనియర్ అధ్యాపకులు సుబ్బారెడ్డి, విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య లు మాట్లాడుతూ మూడింట రెండువంతుల ఆర్థిక వ్యవస్థల తిరోగమనానికి కారణమవుతున్న వినాశకర సమరం ఇంకా కొనసాగితే కోట్లమంది దుర్భర దారిద్ర్యంలోనికి జారిపోతారనే అధ్యాయనాలు హెచ్చరిస్తున్నాయన్నారు. సమావేశంలో వాణిజ్యవేత్త బసవగుప్తా, ఇంజనీర్ సదాశివమ్, తదితరులు ప్రసంగించారు.

## సమాచార హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

### -సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ డాక్టర్ చావలి సునీల్

పొన్నూరు, జులై 10, ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టాన్ని ప్రతి కార్యాలయంలో పక్కాగా అమలు చేయాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ డాక్టర్ చావలి సునీల్ సూచించారు. పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, మునిసిపల్ కార్యాలయాలను ఆయన శుక్రవారం



సందర్శించి సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకొన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. నిర్ణీత గడువులోపే అడిగిన సమాచారాన్ని ఇవ్వాలి ్ఁదేన్నారు. కొంత మంది అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నీరు కార్చేందుకు చూస్తున్నారని, అలాంటి చర్యలను సహించబో మన్నారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులను విధిగా ఏర్పాటు చేయాల్సిందేనన్నారు. ప్రజలు కూడా సమాచార హక్కు చట్టం పట్ల అవగాహన కలిగి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ అధికారైన స్పందించకపోతే నేరుగా తమకు కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమాచారాన్ని పొందడం అనేది ప్రతి పౌరుని కర్తవ్యమన్నారు. సమాచార హక్కు చట్టంపై యువతలో, కళాశాల విద్యార్థుల్లో, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. తెల్లకాగితంపై అవసరమైన సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న సంబంధిత వ్యక్తులకు సమాచారం ఇవ్వాల్సిందేనన్నారు. తొలుత తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చిన కమిషనర్ డాక్టర్ చావలి సునీల్‌కు తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, సబ్‌రిజిస్ట్రార్ ఎ.శ్రీనివాసరావు తమ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలవుతున్న తీరును వివరించారు.

## క్రమశిక్షణతో చదివితే విజయం మీదే

### -లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు పరాశరం శేషుకుమారి

పొన్నూరు, జులై 10, ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో చదితే విజయాలను సొంతం చేసుకోవచ్చని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు పరాశరం శేషుకుమారి అన్నారు. పాతపొన్నూరులోని మునిసిపల్ ఉర్దూ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిళ్ళు, కలాలు, తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ



ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని తెలివితేటలు పెంచుకోవాలని సూచించారు. లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ బేతాళ ఝాన్సీరాణి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, చదువు పట్ల శ్రద్ధ అలవరచుకోవాలన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి, జి.కృష్ణకుమారి, బి.నాగమంజరి, బి.శబలాదేవి,

# గుంటూరు వార్త

## భార్యను హతమార్చిన భర్త

### తెనాలి మండలం అంలకుదురులో దారుణం

తెనాలి జులై10(ప్రభాతవార్త): అక్రమ సంబంధం అనుమానంతో భార్యను కత్తితో నరికి హత్య చేసిన భర్త తెనాలి మండలం అంగలకుదురు గ్రామం శ్రీనగర్ కాలనీలో జరిగిన ఘటన. మృతురాలు నూజండ్ల కు చెందిన మన్నే సంధ్యారాణి. నిందితుడు తెనాలికి చెందిన మన్నే నరేంద్రబాబు అలియాస్ నాని వీరికి వివాహం జరిగి 10 ఏళ్లు, వీరికి ఇద్దరు కుమారులు. హత్య చేసిన అనంతరం మృతురాలి



జుట్టు కత్తిరించిన నిందితుడు భర్త. అనంతరం ఇంటికి బయట నుంచి గడియ పెట్టి నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కత్తితో సహా లొంగిపోయిన భర్త నరేంద్ర బాబు. పోలీసుల కథనం ప్రకారం, అంగలకుదురులోని శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్న నరేంద్రబాబు అలియాస్ నాని అనే వ్యక్తి తన భార్య సంధ్యారాణిపై అనుమానంతో గొడవపడ్డాడు. గొడవ తీవ్రమవడంతో కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ఆమెను అక్కడికక్కడే చంపాడు. మృతురాలిది నూజండ్లకు చెందిన మన్నే సంధ్యారాణిగా గుర్తించారు. నిందితుడు నరేంద్రబాబు తెనాలికి చెందినవాడు. వీరికి వివాహమై 10 ఏళ్లు అవుతుంది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. హత్య చేసిన తర్వాత నిందితుడు మృతురాలి జుట్టును కూడా కత్తిరించాడు. అనంతరం ఇంటికి బయట నుంచి గడియ పెట్టి నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాడిన కత్తితో సహా లొంగిపోయాడు. సమాచారం అందుకున్న తెనాలి రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## యూరియా అధిక వినియోగంతో పంటలకు తీవ్ర నష్టం

### ఆత్మ పిడి వెంకటేశ్వరరావు

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 10, ప్రభావవార్త : యూరియా అధిక వినియోగంతో పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆత్మ పీడి జీ. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బ్రహ్మేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి, పత్తి, మిరప పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు, యూరియా వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ పీడీ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ..అధిక యూరియా వినియోగంతో రైతులు తక్షణ పంట దిగుబడి పెరుగుతుందనే భ్రమలో యూరియాను అధికంగా వాడుతున్నారని చెప్పారు. అవసరానికి మించి వాడితే భూమికి, పంటలకు, పర్యావరణానికి, మనిషి ఆరోగ్యానికి తీవ్ర




నష్టం జరుగుతుందని వివరించారు. కొద్దిరోజుల్లో పంటలు ఆకుపచ్చగా కనిపించినా, దీర్ఘకాలంలో భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయన్నారు. యూరియా అధిక వాడకం వల్ల మట్టిలో ఆర్గానిక్ కార్బన్ తగ్గి, భూమి గట్టిపడుతుందిని పేర్కొన్నారు. ఎన్పికే నిష్పత్తుల నత్రజని అధికమై, భాస్వరం మరియు పొటాషియం లోపం ఏర్పడటం వల్ల పైర్ల ఎదుగుదల లోపిస్తుందని తెలియజేశారు. తాత్కాలిక లాభం కనిపించినా, దీర్ఘకాలంలో పంట ఉత్పాదకత తగ్గుతుందని, భూగర్భజలాల్లో నైట్రేట్ స్థాయిలు పెరిగి నీరు కలుషితమవుతుందని వెల్లడించారు. గుంటూరు వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్.మోహన్రావు మాట్లాడుతూ..యూరియా అధిక వినియోగంతో నైట్రేట్ కలుషిత నీరు సేవించడం వల్ల బ్లూబేబీ సిండ్రోమ్ వంటి వ్యాధులకు కారణం అవుతుందని వివరించారు. భూమిలో ఉపయోగకర సూక్ష్మజీవులు తగ్గి, మట్టి జీవవైవిధ్యం కోల్పోతుందని, ఎద ఖర్చులు పెరిగి, రాబడి పట్ల సాగుఖర్చు పెరిగి లాభాలు తగ్గుతాయని చెప్పారు. రసాయన శిలీంధ్రనాశిని మరియు జీవశుద్ధి (ట్రైకోడెర్మా) రెండింటినీ ఒకేసారి విత్తనాలకు ఉపయోగించకూడదన్నారు. ముందుగా రసాయన శుద్ధిచేస్తే, 24 గంటల తర్వాత మాత్రమే జీవ శుద్ధి చేయాల్సి ఉంటుందన్నారు. ఆత్మ డిపిడి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ..రసాయన, నత్రజన్య ఎరువులను పూర్తిగా లేదా కొంతమేర తగ్గించాలనుకుంటే జీవ ఎరువులు మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయన్నారు. రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పిరిల్లం, అజోలా, నీలిఆకుపచ్చ శైవలాలు, ఈ జీవ ఎరువులు భూమిలో నత్రజనిని స్థిరీకరించి పంటకు అందుబాటులోకి తీసుకువస్తాయని, వీటిని ఉపయోగించడం వల్ల సుమారు 20-25 కిలోల యూరియా అవసరం తగ్గినా, సాధారణంగా పంట దిగుబడిలో మార్పు ఉండదని తెలిపారు. అంతేకాకుండా భూమి సారవంతం మెరుగుపడి, నేల ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో లాంగ్ ఫ్రామ్ సైంటిస్ట్ ప్రిన్సిపాల్ హెచ్ సాంబశివరావు సైంటిస్ట్ ఏ. మనోజ్, ఏవో సునీత, విఏఏలు సాహిద్, వైష్ణవి, చరణ్, రమణ, లక్ష్మీ, గోపి, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలి: సిఐటియు డిమాండ్

పెదనందిపాడు జూలై 10 (ప్రభాతవార్త) కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని కోరుతూ, జూలై 31వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే స్కీం వర్కర్ల ధర్నా కు తరలిరావాలని, సి.ఐ.టి.యు. జిల్లా కార్య దర్శి జి. రమణ పిలుపునిచ్చారు. పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రజాసంఘాల విస్తృతస్థాయి సమావేశంలో రమణ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి సి.ఐ.టి.యు. మండల నాయకులు కందుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆశా, మధ్యాహ్నం భోజనం, అంగన్వాడి, పంచాయతీ కార్మికులు ,తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




అంగన్వాడీలకు గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె సందర్భంగా, నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని కనీస వేతనం పెంపుదల చేయాలని, వారి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్లకు 2026 మార్చి 5న ప్రభుత్వం ఇచ్చిన హామీ సర్క్యులర్స్ ,జీవోలు విడుదల చేయాలని ,కనీస వేతనం 26 వేలు చెల్లించాలని ,కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .స్కీం వర్కర్లు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పరిభారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కీం వర్కర్లకు ఇతర పనులు కేటాయించరాదని ,యాప్ ల భారాన్ని తగ్గించాలని ఆమె కోరారు .స్కీం వర్కర్లందరికీ, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ సదుపాయాలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సి.ఐ.టి.యు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ ,కార్మికులంతా ఐక్యంగా పోరాడితే ఏదైనా సాధించవచ్చునని, అందుకు కార్మికులంతా నడుం బిగించి ,జూలై 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వేతన పెంపుకు జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలిరావాలని కోరారు .మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిర్వాహకులను తొలగించి, స్వచ్ఛంద సంస్థకు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు .

కందుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం నిర్వాహకుల మెనూ బిల్లులు, ఏ నెలకు ఆనెల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు .ప్రస్తుతం ఇస్తున్న వేతనం కేంద్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నాయని, అది కూడా మూడు నెలలకు, నాలుగు నెలలకు ఒకసారి చెల్లిస్తున్నారని, అప్పులు తెచ్చి పిల్లలకు భోజనం పెట్టవలసి వస్తున్నదని అన్నారు. మెనూ బిల్లులు ,జీతాలు ఏ నెలకి ఆ నెల క్రమం తప్పకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు .ప్రస్తుతం ఇచ్చే మెనూ బిల్లులు నేటి ధరలకు అనుగుణంగా లేవని, వాటిని పెంపుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారుల వేధింపులు మానుకోవాలని అన్నారు. అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన నిర్వహకులకు ఇచ్చే గుడ్లు నాణ్యమైనవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, వారికి దుస్తులు, సబ్బులు, చెప్పులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు వై.బేబీ, డి ఉదయలక్ష్మి, కే పుష్పావతి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి .సరళా దేవి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు షేక్ షమీ, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఇనగంటి మోలా సాహెబ్ ,జంపని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సమాజ అభివృద్ధే మా లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే మా బాధ్యత

### -ఎఐబిఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబు నాయక్

వినుకొండ, జూలై 10, ప్రభాతవార్త: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబు నాయక్ గారు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్‌తో కలిసి వివిధ ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ని, అలాగే



పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, ని కలిసి తండాలలో బిటి, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, మొబైల్ నెట్‌వర్క్, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరంతరంగా కృషి చేస్తూ, బంజారా సమాజ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో ముందుకు సాగుతామని ప్రజల స్వరం, ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని ఎఐబిఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబు నాయక్ తెలిపారు.

## కోగంటి వారి పాలెంలో ప్రత్తి సాగుపై రైతులకు శిక్షణ

అచ్చంపేట జూలై 10 (ప్రభాత వార్త): అచ్చంపేట మండలంలోని కోగంటి వారి పాలెం రైతు సేవా కేంద్రంలో ప్రత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులను వినియోగించాలని సూచించారు. భూమిలో మొక్కలు గ్రహించలేని స్థితిలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలను జీవ ఎరువుల ద్వారా మొక్కలు సులభంగా గ్రహించేలా చేయవచ్చని, వీటి ధర కూడా తక్కువగా ఉంటుందని తెలిపారు. నత్రజని ఎరువులను అవసరమైన మోతాదులోనే వాడాలని, అధికంగా వినియోగిస్తే చీడపీడల ఉధృతి పెరిగి రైతులకు నష్టాలు కలుగుతాయని హెచ్చరించారు. ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు కాండం పూత పద్ధతిని అవలంబించాలని, రెక్కల పురుగుల ఉధృతిని గుర్తించేందుకు ఎకరాకు 6 నుంచి 10 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, అప్పుడే అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కౌలు రైతులు కూడా కౌలు రైతు కార్డులు పొందేందుకు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రవి ప్రకాష్, హర్ష, రఫీ, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## అధ్యాపకులు అత్యాధునిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రత్తిపాడు, జూలై10, ప్రభాత వార్త : ఆప్యాధునిక అంశాలపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాలని రూర్కే ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ సందీప్ దాస్ గుప్తా పేర్కొన్నారు. మండలంలోని యనమదల గ్రామం వద్దనున్న కిట్స్ అక్షర్ ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ జేఎన్‌టీయూ సహకారంతో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారంతో ముగిసిందని ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామకోటయ్య తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూర్కే ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ సందీప్ దాస్ గుప్తా హాజరై మాట్లాడుతూ..అడ్వాన్స్డ్ సెమికండక్టర్ టెక్నాలజీ, సీఎంఓఎస్ ఫ్యాబ్రికేషన్,



టీసీఏడీ సిమ్యులేషన్ మరియు పీసీబీ డిజైన్ అంశంపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కళాశాల చైర్మన్ డా.కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ..మారుతున్న సాంకేతిక కాలంలో అధ్యాపకులు ఇలాంటి అత్యాధునిక అంశాలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని సూచించారు. గత ఐదు రోజుల్లో నేర్చుకున్న నూతన టెక్నాలజీ అంశాలను విద్యార్థులకు అందించి, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న సాంకేతిక సదస్సులకు కిట్స్ అక్షర్ కళాశాల వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు నిర్వహించి విజయవంతం చేసినందుకు సంబంధిత సిబ్బందిని అభినందించారు. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా ఎఫ్డిఎఫ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందులకు కళాశాల యాజమాన్యానికి, హాజరైన వివిధ కళాశాల అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అతిధులను శాలువా, మొమెండోలతో కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో డైరెక్టర్ గోగినేని సాంబశివరావు (జిఎస్ఆర్), ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కె. ఆంజనేయులు, కార్యక్రమ కోఆర్డినేటర్లు డి.రాకేష్, డాక్టర్ కె. తిరుపతయ్య, నువ్వు దకళాశాలలకు చెందిన అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత



పెదనందిపాడు జూలై 10 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్న గర్భిణీ స్త్రీలకు . పెదనందిపాడు శ్రీ సత్య సాయి భజన మండలి తరఫున మేడూరు రాజ్యలక్ష్మి తదితరు సభ్యులు పౌష్టికాహార ప్యాకెట్లు తయారు చేసి గర్భిణీ స్త్రీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు భజన మండలి కన్వీనర్ వి.విద్యాసాగర్ . కో కన్వీనర్ అరవపల్లి రామ సుబ్బారావు.బాల వికాస్ టీచర్ బి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్డెన్ సర్చ్‌లో 34 బైక్‌లు, ఆటో స్వాధీనం

అమరావతి, జూలై 10 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని మునుగోడు గ్రామంలో శుక్రవారం కార్డనన్ సర్చ్ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని సుమారు వందమంది పోలీస్ సిబ్బందితో డిఎస్పి హనుమంతరావు పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న పంచాయతీ ఎలక్షన్లకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. యువత చెడు అలవాట్లకు లోనై గంజాయి, ఖైనీ, తంబాకు, మద్యం సేవించి, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.



వ్యసనాలను మానుకొని కుటుంబంతో ఆనందంగా జీవించాలని ఆయన కోరారు. సరైన పత్రాలు లేని 34 బైక్ లను ఒక ఆటోను కార్డినెన్స్ సెర్చ్ లో గుర్తించారు. ఈ కార్యక్రమంలో సీఐ అచ్చయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రాజశేఖర్, ఎస్సై గిరిబాబు, ఎస్సై రవిబాబు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## దినసరి ఉద్యోగులకు తోడుగా వికాస కార్యవర్గం

ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, జూలై10, ప్రభాతవార్త: ఏఎన్‌యులో దినసరి వేతన ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో వికాస సహకరిస్తుందని దినసరి ఉద్యోగుల సంఘం పేర్కొంది. శుక్రవారం వికాస కార్యదర్శి జె.శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేశారు. తమకు వేతనాల



పెంపులో, మెడికల్ బుక్స్ వచ్చేందుకు సహకారం అందించారన్నారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టుల భర్తీకోసం కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంలో అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షులు రమేష్. రత్తయ్య, ట్రెజరర్ రాజకుమార్, సభ్యులు సురేంద్ర, నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరెడ్డి, వెంకటకృష్ణ, మాజీ అధ్యక్షుడు ఆర్.ఆనంద్‌కిషోర్, మాజీ కార్యదర్శి ఎన్.సాంబయ్య, రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేని నిబంధనల పేరుతో రైతుల్ని భయాందోళనకు గురిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చకండి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్దేశం, లక్ష్యాలను కొందరు ప్రభుత్వాధికారులు, సిబ్బంది నీరుగారుస్తున్నారని, లేని నిబంధనల పేరిట ప్రజల్లో భయాందోళన రేకెత్తిస్తున్నారని, వారిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన





చిలకలూరిపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ప్రజలందించిన అర్జీలను పరిశీలించిన ప్రత్తిపాటి సంబంధిత అధికారులతో మాట్లాడి, అర్జీదారులను ఇబ్బంది పెట్టకుండా సకాలంలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు, కొందరు రైతులు తమ భూముల్లో బోర్లు వేసుకోవడానికి అధికారులు ఎన్.వో.సీలు అడుగుతున్నారని, అలానే తమకు ఇంకా పీఎంకిసాన్ నిధులు జమకాలేదన్న మరికొందరు రైతుల సమస్యలపై ప్రత్తిపాటి, పల్నాడు కలెక్టర్ తో మాట్లాడారు. ఆమె నుంచి రైతులకు స్పష్టమైన భరోసా ఇప్పించిన ప్రత్తిపాటి.. సమస్య పరిష్కరించే బాధ్యత తనదని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోర్లు వేసుకోవడానికి ఎలాంటి ఎన్.వో.సీలు అక్కర్లేదు. అధికారులు లేనిపోని నిబంధనలతో రైతుల్ని భయాందోళనకు గురి చేయడం సరికాదు. రైతులు తమ భూముల్లో కొత్తగా బోరు వేయించుకోవాలంటే తహసీల్దార్, లేదా భూగర్భ జలవనరుల విభాగం తరుపున ఎన్.వో.సీ ఇవ్వాలని కొందరు అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని, ఒల్టా చట్టం ప్రకారం భూగర్భ జలాలున్న చోట బోర్లు వేసేలా చూడాలనే నిబంధన ఉందిగానీ, ఇంకెలాంటి అభ్యంతరాలు లేవని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కొందరు రైతులు ఈ విధంగా ఎన్.వో.సీ అడుగుతున్నారని, తన దృష్టికి తీసుకొచ్చారని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేలా ఈ విధమైన భయాందోళనలు రేకెత్తించవద్దని వారికి సూచిస్తున్నామన్నారు. ఈ విధంగా ఎలాంటి ఎన్.వో.సీ నిబంధనలు లేవని కలెక్టర్ కూడా స్పష్టంగా చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. పీఎం కిసాన్ నిధులు అందలేదన్న రైతుల ఫిర్యాదుని పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు.. పీఎం కిసాన్ యోజనఅన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా ఇటీవల విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ సాయం తమకు అందలేదని కొందరురైతులు ఫిర్యాదు చేశారని, సమస్యను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఇప్పటికే 22 సార్లు పీఎం కిసాన్ సాయం పొందిన రైతులకు, 23వ సారి అందకపోవడంపై విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. 2019 ఆగస్ట్ కు ముందు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పీఎం కిసాన్ యోజన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. "సర్ పై కావాలనే వైసీపీ తప్పుడు ప్రచారం.. "సర్ పై వైసీపీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని, బీఎల్ ఏలు ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫామ్ లు అందించి, ఓటర్లు అందించిన సమాచారాన్ని బీఎల్ఓలకు అందిస్తే, ఆ వివరాలను పున:పరిశీలించి డిజిటలైజ్ చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తమ పార్టీల బీఎల్ఏలు ఓటర్ల సమాచారం సేకరించి, పూర్తిగా డిజిటలైజ్ చేస్తుంటే వైసీపీ దుష్ప్రచారం చేయడం ఏమిటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నిజంగా అర్హుల ఓట్లు తొలగిస్తే, ఆ పార్టీనేతలు ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మోలాలి, బీజేపీ నాయకులు గట్టా హేమ, సి.వి.ఏ.పి యూనిట్ సయ్యద్ మహమ్మద్ అలీ, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి తిరునాళ్లలో పాల్గొన్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: దాసరి కాలనీ లో ఏం చేసివున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 32వ తిరుణాళ్ల వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అర్చకులు ప్రత్తిపాటికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమం

చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమం చురుకుగా సాగుతోంది. బూత్ స్థాయి అధికారులు (తీలీవీ) ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి, పూర్తిచేసిన ఫారాలను స్వీకరించి ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేస్తున్నారు. జూలై 9 సాయంత్రం నాటికి నియోజకవర్గంలో 99.99 శాతం (2,26,957) ఫారాల పంపిణీ పూర్తికాగా, 73.94 శాతం (1,67,806) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయినట్లు ఎన్నికల ఓటర్ల నమోదు అధికారి బి. లీలారాణి ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఓటరు



జాబితా రూపకల్పనకు ప్రజలు తమ వివరాలు సరిచూసుకుని, అవసరమైన పత్రాలతో కూడిన ఫారాలను వెంటనే బీఎల్ఓలకు అందించి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## విజయవాడలో మైనార్టీల కోసం జరిపే మెగా జాబ్ మేళానుసద్వినియోగం చేసుకోవాలి: టీడీపీ నాయకులు


చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: చిలకలూరిపేట:నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలోఈ నెల 11వ తేదీ (శనివారం) విజయవాడలో ముస్లిం మైనారిటీల కోసం "మెగా జాబ్ మేళ్గాను నిర్వహించనున్నారు.



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఈ జాబ్ మేళాలో సుమారు 50 నుంచి 70 వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. దీని ద్వారా చదువు కున్న మైనారిటీ యువతీయువకులకు సుమారు 3000కు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. ఈ ఉపాధి అవకాశాలను చిలకలూరిపేట నియోజకవర్గ యువత పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవాలని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు. ఆయన పిలుపు మేరకు నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు యువతకు ఈ మేళాపై అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంసీ చైర్మన్ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్, సీనియర్ నాయకులు జామలబాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ రఫానీ, మాజీ కౌన్సిలర్ మోలాలి, అధికార ప్రతినిధి అజారుద్దీన్, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా కరీముల్లా సుభాని, యూనిట్ ఇంచార్జ్‌లు కరీముల్లా అబ్దుల్లా, ఖాజా, బాజీ తదితరులు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. అర్హత కలిగిన ముస్లిం మైనారిటీ యువతీయువకులందరూ విజయవాడలో జరిగే ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నియోజకవర్గ టీడీపీ మైనారిటీ సెల్ పట్టణ, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బాజీ, రియాజ్, కరీం, చోటు సుభాని ఒక ప్రకటనలో కోరారు.

## సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫోన్లు అందజేత


చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి యొక్క మొబైల్ ఫోన్స్ ను చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రత్యేక శ్రద్ధతో పోయిన సుమారు 12 ఫోన్ లను తమిళనాడు,



ఉత్తరప్రదేశ్, ఒడిస్సా తదితర ప్రాంతాల నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించడం అయినది. ఈ సందర్భంగా ఎస్ఐ గారు బాధితుల తో మాట్లాడి సెల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్ పోయిన వారిలో ఎక్కువమంది సైబర్ నేరాలకు గురి అవుతున్నారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## రాజకీయ పార్టీల నాయకులతో ఈఆర్వో సమీక్ష

చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: ఎన్నికల ప్రక్రియలో భాగంగా చిలకలూరిపేట తహశీల్దార్



కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఈఆర్వో లీలారాణి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా ,ఎన్నికల నిబంధనలు విధివిధానాలకు సంబంధించి పలు అంశాలపై ఈఆర్వో వివరించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల తహశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## నరసరావుపేటలో రూ.1,500 కోట్ల రుణమేళా

### ఎమ్మెల్యే డా. చదలవాడ, ఎస్బిఐ ఆర్ఎం రవికుమార్

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త: పల్నాడు జిల్లాలో స్వయం ఉపాధి, వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, సూక్ష్మ వ్యాపారాల అభివృద్ధికి ఊతమిచ్చేలా జూలై 17న నరసరావుపేటలో కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో భారీ రుణమేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వివరాలను



వెల్లడించారు. గత ఏడాది కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాలో పెద్దఎత్తున రుణాలు అందించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే సుమారు రూ.1,500 కోట్ల రుణాలను వివిధ సంక్షేమ, ఉపాధి పథకాల కింద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ముద్ర రుణాలు, ఎంఎస్ఎంఈ, వ్యవసాయ, విద్యా రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర పథకాల లబ్ధిదారులకు ఈ సందర్భంగా రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. పల్నాడు వెనుకబడిన జిల్లాగా ఉండటంతో పరిశ్రమలు, వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాలకు పెట్టుబడులు అందించే లక్ష్యంతో మిషన్ మోడ్‌లో రుణాల పంపిణీ చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. శివీనీళి పట్టాదారులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు సహా వివిధ వర్గాల వారికి ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గుర్తింపుగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా నరసరావుపేటకు విచ్చేసి లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ద్వాక్రా మహిళలు, రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి పొందాలనుకునే యువతకు బ్యాంకుల ద్వారా భారీ స్థాయిలో రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.300 కోట్ల రుణాలు విడుదలయ్యాయని, జూలై 17న మరో రూ.1,500 కోట్ల మేర రుణాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న టిడ్కో గృహాలకు కూడా రుణాలు అందించే చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నఅపారమైన అవకాశాలను వెలికితీసి ప్రజలను ఆర్థికంగా స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ ఏడాది జిల్లాలో 3.33 లక్షల యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందులో ఒక లక్ష యూనిట్లను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, రిటైల్ రుణాలను సమన్వయం చేస్తూ ప్రతి ప్రాంతంలో స్థానిక వనరులకు అనుగుణంగా ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని రవికుమార్ చెప్పారు. మునగాకు, పుట్టగొడుగులు, మిరపకాయల ప్రాసెసింగ్ యూనిట్లు, ఓలియోరెసిన్ తయారీ యూనిట్ల వంటి పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, వాసిరెడ్డి రవి పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

నరసరావుపేట టౌన్, జులై 10 ప్రభాతవార్త: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ శుక్రవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ ఇమేజింగ్ మరియు డిస్కవరీ కొరకు డిఫ్యూషన్ మోడల్స్ మరియు జనరేటివ్ ఏఐ వినియోగం కృత్రిమ మేధో సంపత్తు అనే అంశంపై అధ్యాపకులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ విద్యా వైద్య అనేక రంగాలలో అంతేగాని ఉపయోగపడు



తుందని ప్రిన్సిపాల్ డా. వై వి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఎన్ సమన్వయకర్త డాక్టర్ జి. మాధవి, డాక్టర్ ఎం అపర్ణ ,వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చదలవాడ ప్రజా వేదికలో 21 అర్జీలు

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదికను నిర్వహించారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. పెన్షన్లు, నివేశన స్థలాలు, మౌలిక సదుపాయాలు, శానిటేషన్ వంటి పలు సమస్యలకు సంబంధించి మొత్తం 21 అర్జీలు అందాయి. వాటిలో కొన్ని సమస్యలను ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## 17న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లా పర్యటన

### పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేయండి:...జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట,జూలై 10 ప్రభాతవార్త : ఈ నెల 17 న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ నరసరావుపేట లో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్థానిక కోడెల శివ ప్రసాద్ స్టేడియం లో జరుగుతున్న ఏర్పాట్ల ను పరిశీలించారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఇస్సపాలెం లో హెలిపాడ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 17న నరసరావుపేటలో నిర్వహించే క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలోనే



సుమారు రూ.1,500 కోట్ల రుణాలను వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ, ముద్ర, ఎంఎస్ఎంఈ, వ్యవసాయం, విద్య, కిసాన్ క్రెడిట్ కార్డు తదితర పథకాల లబ్ధిదారులకు రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బ్యాంకుల కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలకు సంబంధించిన అనుమతి పత్రాలను కూడా ఈ కార్యక్రమంలో అందజేయనున్నట్లు తెలిపారు. వెనుకబడిన పల్నాడు జిల్లాలో పరిశ్రమలు, వ్యవసాయం, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు రుణమేళా కీలకంగా మారుతుందని కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కపాలవాయి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరా నిలిపివేత :: కమిషనర్

నరసరావుపేట క్రైమ్, జూలై 10 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో నేడు (శనివారం) మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్ ఎస్ ఎన్ కాలేజీ వద్దనున్న ప్రధాన పైపులైనులకు (600 ఎం. ఎం. దయా జి.ఆర్.పి. లైను) లీకులు ఏర్పడ్డాయాని, ఆ లీకులను వెంటనే అరికట్టేందుకు నరసరావుపేట పట్టణములో ఈనెల 11న ఉదయం మరియు సాయంత్రం రెండు పుట్టాల మంచినీరు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం నుంచి యధావిధిగా సప్లై చేస్తామని తెలియజేశారు. కావున ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని రమ్య కీర్తన కోరారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

మాచర్ల టౌన్, జూలై 10, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక లాంటిదని,ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి



మల్లిఖార్జున రావు అన్నారు. ఓటు కోల్పోతే ప్రజాస్వామ్యంలో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయినట్లేనని ఆయన పేర్కొన్నారు. మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని సచివాలయాన్ని శుక్రవారం సందర్శించిన యాగంటి మల్లిఖార్జున రావు,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై బీఎల్ ఓ లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించిమాట్లాడుతూ...జూలై 14వ తేదీలోపు ప్రతి అర్హుడైన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని పిలుపునిచ్చారు. "ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజల ఓటు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకం. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత"అని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న శీఖ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి అందించే ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. "18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు,ప్రతి కుటుంబ సభ్యుడి పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలి. పేరు లేకపోతే వెంటనే బీఎల్‌ఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ప్రతి ఓటు లెక్కలో ఉండాలి" అని యాగంటి అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు. జూలై 21న ప్రకటించే ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు లేకుండా,పోకుండా ప్రతి ఒక్కరూ ఇప్పుడే అప్రమత్తం కావాలని సూచించారు. "ఓటు అనేది కేవలం గుర్తింపు కాదు, రాజ్యాంగం ప్రజలకు అందించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఆయుధం. ఒక్కో ఓటు దేశ దిశను నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి ప్రతి కుటుంబం తమ ఓటు హక్కును కాపాడుకోవాలని తెలిపారు. టీడీపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా సహకరించాలని యాగంటి మల్లికార్జున రావు పిలుపునిచ్చారు. సమయం తక్కువగా ఉన్నందున బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్... క్షేత్రస్థాయిలో సుర్రు...!

### 14తో ముగియనున్న గడువు... ఆశించిన ఫలితాలు వచ్చేనా...?

కారంపూడి, జూలై 10, ప్రభాతవార్త: సంక్షిప్త ఓటరు నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో సందిగ్ధ పరిస్థితుల్లో కొనసాగుతోంది. అత్యంత క్లిష్టంగా ఉన్న ఈ ప్రక్రియ సిబ్బందికి తలపోటుగా మారింది. 40 ఏళ్లుగా స్థానికంగా నివసిస్తున్న పలువురు ఓటర్ల పూర్వ వివరాలు కూడా యాప్‌లో అందుబాటులోకి రాకపోవడంతో సిబ్బంది ఏం చేయాలో అర్థంకాక అయోమయంలో పడుతున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో పనులు నెమ్మదిగా సాగుతున్నాయని సమాచారం. "సాధ్యమైనంత మేరకు శాయశక్తులా పని చేస్తున్నాం. అయితే ప్రజల సహకారం ఆశించిన స్థాయిలో లేకపోవడం, అవసరమైన సమాచారం సకాలంలో అందకపోవడం వల్ల లక్ష్యాలను చేరుకోవడం కష్టంగా మారుతోంది" అని క్షేత్రస్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువు ఈ నెల 14తో ముగియనుండటంతో ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ, లక్ష్యాల సాధనపై ఒత్తిడి కారణంగా క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో సంక్షిప్త ఓటరు నమోదు ప్రక్రియ ఆశించిన ఫలితాలను సాధిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు

## అర్హులైన వారికే ఓటు హక్కు

కారంపూడి, జూలై 10, ప్రభాతవార్త: కారంపూడి మండలంలో సర్ కార్యక్రమం పూర్తిస్థాయిలో జరుగుతుందని అరులైన వారికే ఓటు హక్కు కల్పించడం జరుగు తుందని తాసిల్దార్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. 46896 మంది ఓటర్లు ఉండగా శుక్రవారం నాటికి 35,265



మందికి ఓటు నమోదు ఆన్లైన్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఓటర్లు గ్రామాలలోని బిఎల్ఓ లకు సహకరించాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 15 రోజుల జైలు

దుర్గి , జూలై 10, ప్రభాతవార్త: దుర్గి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన ముత్యాల శాంతి రెడ్డి మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో 15 రోజుల జైలు శిక్ష పడింది. దుర్గి పోలీస్ స్టేషన్



ఎస్.ఐ బి. గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో శాంతి రెడ్డి పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి మాచర్ల 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి 15 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిందని ఎస్. ఐ. బి. గోపాల్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్.ఐ బి. గోపాల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుర్గి మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దుర్గి,జూలై 10, ప్రభాతవార్త: దుర్గి మండలంలో ఆర్డీఎస్ఎస్ పనులు మరియు మరమ్మతుల నిమిత్తం దుర్గి మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ శాఖ ఏ ఈ సీతారాం తెలిపారు .33/11కేవి దుర్గి సబ్ స్టేషన్ పరిధిలోని దుర్గి, ఓబులేశుపల్లె, జంగమేశ్వరపాడు గ్రామాలకు శనివారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఇతర సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా మిగతా గ్రామాలకు ఉదయం 10:00 నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సీతారాం తెలిపారు.

## అడిగొప్పల సచివాలయంలో ఎస్ఐఆర్ పనులపై సమీక్ష

దుర్గి,జూలై 10, ప్రభాతవార్త: దుర్గి మండలంలోని అడిగొప్పల సచివాలయం పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను శుక్రవారం దుర్గి తహసీల్దార్ వరకుమార్ సమీక్షించారు. సచివాలయాన్ని సందర్శించిన తహసీల్దార్ వరకుమార్ ఇంటింటి సర్వే, ఓటరు జాబితా నమోదు, కొత్త ఓటర్ల చేరిక, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు పనులను పరిశీలించారు. ఎస్ఐఆర్ పనుల్లో ఎలాంటి తప్పులు



లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కల్పించి అర్హులైన వారందరూ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా 100 శాతం లక్ష్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి జూలై 10, ప్రభాతవార్త: సత్తెనపల్లి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు





కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొం టున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను కన్నా స్వీకరించారు. అనంతరం కన్నా మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ప్రజలు తన దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారని, సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని 'కన్నా' హామీ నిచ్చారు.

## సత్తెనపల్లిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తెనపల్లి జూలై 10, ప్రభాతవార్త: సత్తెనపల్లిలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్ స్టేషన్ మరియు లైన్లు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ (ఒ) సత్తెనపల్లి టౌన్ జి. చినకోటయ్య శుక్రవారం ప్రకటన చేశారు. దీని కారణంగా సత్తెనపల్లి మున్సిపాలిటీ ఏరియాలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్తు వినియోగదారులు దీన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆహార తనిఖీ బోర్డు సభ్యుల పర్యటన

చిలకలూరిపేట, జూలై 10, ప్రభాతవార్త: మండలంలో రాష్ట్ర ఆహార తనిఖీ బోర్డు సభ్యులు పర్యటించారు. తొలుత నాదెండ్ల, ఆ తరువాత చిరుమామిళ్ళ గ్రామంలో పర్యటనఎం చివరగా చిరుమామిళ్ళ గ్రామంలోని మోడల్ స్కూల్ సందర్శన. విద్యార్థులతో ప్రత్యేక భేటీఅయ్యారు. ఉల్లిపాయలు, కోడిగుడ్లు, ఇతర నిత్యవసర వస్తువుల నిర్వహణలో లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేసి బాధ్యుల నుండి లిఖిత పూర్వక వివరణ స్వీకరించారు.



## జిల్లా క్రికెట్ జట్టుకు వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక

రొంపిచర్ల, జూలై 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేటలోని వి ఆర్ గ్రౌండ్స్లో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా, వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఐదుగురు విద్యార్థులైన ఐ. తిరుమల రావు, బి. వెంకట శివ, జి. వెంకటాచారి, జి. జ్ఞాన కుమార్, ఏ. కౌశిక్ హర్ష పల్నాడు జిల్లా క్రికెట్ జట్టు తరుపున ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ . సూదా సురేష్ బాబు తెలియజేశారు. ప్రతిభ కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైన విద్యా ర్థులను కళాశాల చైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై. సురేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులు జులై 10వ తేది నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని సెలక్షన్స్ కమిటి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ నర్రా శేషగిరి, నల్లపాటి శ్రీకాంత్, రాజ, పిడి వై. సురేష్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## ఛాంపియన్షిప్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఎంపిక పోటీలు

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సబ్జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలలో పల్నాడు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే జిల్లా జట్టును ఎంపిక చేయడానికి పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ (శిదీళీతి) ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నారు.పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి వివరాలు తెలియజేశారు. ఈ ఎంపికల ద్వారా ఎంపికైన క్రీడాకారులు జూలై 18,19 తేదీలలోవిశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. 12 జూలై ఆదివారంఎస్ ఎస్ అండ్ ఎన్ కాలేజ్ స్విమ్మింగ్ పూల్ నందు జరుగుతాయని పేర్కొన్నారు.పల్నాడు జిల్లాకు చెందిన బాలురు, బాలికలు అండర్ 12, అండర్ 14 సంవత్సరాలు,జూనియర్స్ 15, 16,17, 18 సంవత్సరాలు క్రీడాకారులు తమ పేర్లను శనివారం నమోదు చేసుకోవాలన్నారు. పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి వివరాలుతెలియజేశారు.

## ఏఎం.రెడ్డి కళాశాలలో ఘనంగా ఫైనల్ ఫీస్టా

నరసరావుపేట టౌన్, జూలై 10 ప్రభాతవార్త : నరసరావుపేట మండలం పెట్లూరివారి పాలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫైనల్ ఫీస్టా 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పరిశోధన పట్ల అంకితభావంతో పనిచేయాలని



సూచించారు. తద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రకాలైన ఫార్మా పరిశోధనలు జరుగుతున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు వారి ఆలోచనలను మలుచుకొని దేశ పురోగతిలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల గ్లోబల్ సెక్రటరీ అట్లూరి మానస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జున్, డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. కృష్ణారెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఎన్సీసీ ఎంపికలు

నరసరావుపేట, జూలై 9 ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 2026–27 శిక్షణా సంవత్సరానికి గాను 23 ఆంధ్ర బెటాలియన్, ఎన్సీసీ, చీరాల ఆధ్వర్యంలో ఎన్సీసీ ఎంపిక ప్రక్రియను గురువారం విజయవంతంగా నిర్వహించారు. బెటాలియన్ హవిల్దార్ మేజర్ పి. రమేష్ హాజరై ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ ఎన్. సబిత, ప్రిన్సిపాల్ తేజస్విని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాల శౌర్య, ఎన్సీసీ అధికారి సెకండ్ ఆఫీసర్ ఎం. భూపతి తదితరులు పాల్గొన్నారు. 8వ, 9వ తరగతుల విద్యార్థుల కోసం నిర్వ హించిన ఈ ఎంపికలో ప్రేరణాత్మక అవగాహన కార్యక్రమం, లిఖిత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్ష, వైద్య పరీక్ష, సాంస్కృతిక ప్రతిభా ప్రదర్శన నిర్వహించి, అభ్యర్థుల ప్రతిభ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను సమగ్రంగా అంచనా వేసి తుది క్యాడెట్లను ఎంపిక చేశారు. డైరెక్టర్ ఎన్. సబిత , ప్రిన్సిపాల్ తేజస్విని ఎంపికైన క్యాడెట్లను అభినందించారు.

## చంద్రబాబు అనుభవం.. ముందుచూపుతో ప్రజలకు సంక్షేమ పథకాలు.. రాష్ట్రానికి అభివృద్ధి : ప్రత్తిపాటి

యడ్లపాడు, జులై 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఘీస్ఖాన్ పేటలో రూ.15 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.నియోజకవర్గాన్ని, ప్రజల్ని గత పాలకులు గాలికి వదిలేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే ప్రజాసమస్యల్ని పరిష్కరించి, ఊహించలేని అభివృద్ధి సాధించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన యడ్లపాడు మండలం చెంగిజ్ ఖాన్ పేట పంచాయతీ బిస్మిల్లానగర్ లో రూ.15 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు, డ్రైన్లకు కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.చంద్రబాబు అనుభవం..ముందుచూపుతో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు..జగన్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా



మార్చి, ప్రజలపై భారం మోపితే, చంద్రబాబు తన అనుభవం, ముందు చూపుతో రుణభారాన్ని తగ్గిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి అభివృద్ధిని అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ పథకం అందని గడప లేదని, ప్రతి కుటుంబానికి క్రమం తప్పకుండా ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సాయం అందుతోందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల ప్రజా సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధి కోసం పడుతున్న కష్టాన్ని అందరూ గుర్తించాలన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వ సుపరిపాలన, జగన్ విధ్వంసపాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించి, సుదీర్ఘకాలం చంద్రబాబు నాయకత్వానికే మద్దతు తెలపాలని ప్రత్తిపాటి సూచించారు. చోడవరం ఎన్.హెచ్ నుంచి కొండవీడు కోటకు నేరుగా రోడ్డు మార్గం నిర్మించబోతున్నామని, త్వరలోనే ఈ ప్రాజెక్ట్ అమల్లోకి వచ్చి చెంగిజ్ ఖాన్ పేట వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. చెంగిజ్ ఖాన్ పేట, వంకాయలపాడు, గోపాలపురం పంచాయతీలను ప్రత్యేకంగా విభజించాక స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు తులవ మాణిక్యాలరావు, ఆదెమ్మ, ఈ అంజనేయులు, సి.హెచ్ నాగేశ్వరరావు, షేక్ బుజ్జే, లుడేష్, అన్సర్, పాస్టర్, నరసింహారావు, నారాయణ, డి.ఈ బాల కుమార్, ఎంపీడీవో హేమలత, లుర్దు కుమార్, అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమగ్ర సమరణ 81శాతం పూర్తి

యడ్లపాడు, జులై 10, ప్రభాతవార్త : గతంలో ఓటర్లను పూర్తిస్థాయిలో మ్యాపింగ్ చేయకపోవటంతో ఓటర్ల సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, దానిని అధిక మించి పూర్తిస్థాయిలో మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేస్తున్నామని తహశీల్దార్ విజయశ్రీ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహశీల్దార్ మాట్లాడారు. మండలంలో 44,597 మంది ఓటర్లు ఉన్నారన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా ప్రతిఓటరుకు ఎన్యూమరేషన్ పత్రాలు అందజేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు 81శాతం డిజిటలైజేషన్ చేసినట్లు తెలిపారు. 2024 ఓటర్ల జాబితాకు సంబంధించి 67 శాతం మాత్రమే మ్యాపింగ్ జరిగిందన్నారు. తాజాగా మ్యాపింగ్, డిజిటలైజేషన్ పనులు ఒకేసారి చేయాల్సివస్తుందన్నారు. పనులను వేగవంతం చేయటానికి ప్రతి 10 మంది బిఎల్వోలకు ఒక సూపర్వైజరును నియమించటం జరిగిందన్నారు. ఓటర్లు కూడా సహకరించాలని కోరారు. అర్హులకు ఖచ్చితంగా ఓటుహక్కు ఉంటుందని, అలాగే అనర్హుల ఓట్లు తొలగించటమే సర్ ప్రధాన ఉద్దేశమన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పని చేసే గడువు లోగా సర్ పనులు పూర్తి చేయటానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.



## పాఠశాలలో తనిఖీ



కాకుమాను ,జూలై 10 ప్రభాతవార్త : మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్. కెనడి మండల కేంద్రమైన కాకుమాను గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ను అసెంబ్లీ సమయానికి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కెన్నెడీ మాట్లాడుతూ పాఠశాలలోని అందరూ విద్యార్థులు క్రమశిక్షణతో ఏకరూప దుస్తులు ధరించి సమయపాలన పాటించటం అభినందనీయమని , విద్యార్థులందరూ ఇప్పటినుండే క్రమశిక్షణతో ఈ విద్యా సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమాలన్నీ ఒక పథకం ప్రకారం ఏ రోజు షెడ్యూల్ ఆ రోజు పూర్తి చేసుకోవాలని విద్యార్థులందరూ తమ తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగి ఉండాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు .అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి, పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పాఠశాలలోని విద్యార్థులందరూ భుజించే విధంగా చర్యలు తీసుకోవాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, త్వరలో జరిగే మెగా పేటీఎం కు తల్లిదండ్రులందరూ హాజరయ్యే విధంగా ఇప్పటినుండి తగు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ శిక్షణ తరగతులపై పోస్టర్ ఆవిష్కరణ

పెదకూరపాడు,జూలై 10 ప్రభాతవార్త : యుటిఎఫ్చే రూపొందించబడిన టెట్ 1ఎ పుస్తకాలను ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ డబ్ల్యు, 75 తాళ్లూరు పాఠశాలలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు బెల్లంకొండ శివశంకర్ రావు ఆవిష్కరించారు. టెట్ 2ఎ ప్రవేశ పరీక్ష పుస్తకాలను పెద్దకూరపాడు మండలంలో పల్నాడు జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు స్థానిక ఉన్నత పాఠశాల




ప్రధానోపాధ్యాయులు బి వి రమణచే ఆవిష్కరించారు. 12 వ తేదీ ఆదివారం జరిగే ఇంగ్లీష్ అవగాహన సదస్సు పోస్టర్ ను వారిచే ఆవిష్కరింప చేశారు. రమణ మాట్లాడుతూ యుటిఎఫ్ గతంలో కూడా డీఎస్సీ పరీక్షలకు శిక్షణ తరగతులు, మోడల్ ఎగ్జామ్స్ జరిపి అనేకమంది ఉపాధ్యాయులను తీర్చిదిద్దన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 12 వ తారీఖున ఏసీ కళాశాలలో జరిగే ఇంగ్లీషు అవగాహన సదస్సు కూడా ఎక్కువమంది పాల్గొని గతవారం జరిగిన సైకాలజీ సదస్సు ను విజయవంతం చేసినట్లే తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేస్తారని ఆకాంక్షించారు. అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పెషల్ టెట్ పెడతానని చెప్పడం శుభపరిణామమని ఇందులో అర్హత మార్కులు తగ్గించాలని , ఆఫ్ లైన్ లో పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు . ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ .. సబ్జెక్ట్ టీచర్లకు ఎవరి సబ్జెక్టులో వారికి మాత్రమే పరీక్ష నిర్వహించాలని కోరారు. పుస్తకాలను పెదకూరపాడు మరియు 75 తాళ్లూరు ఉన్నత పాఠశాలల కు అందించారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ పెదకూరపాడు అధ్యక్షులు నరేష్ బాబు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, హెచ్ఎం సిస్టర్ మరియమ్మ , శ్రీనివాస్ రెడ్డి యుటిఎఫ్ మండల కార్యదర్శులు శంకరయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

మంగళగిరి, జూలై 10, ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక వీటి జె యం డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్, రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు పూర్ణిమ లక్ష్మి మాట్లాడుతూ 1949 జూలై 9న ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను




దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు నిర్వహించడంతో పాటు, ఆర్టికల్ 370 రద్దు, 1991 చలో కాశ్మీర్ ,బంగ్లాదేశ్ అక్రమ చొరబాటు దారుల సమస్య, నక్సలైట్లకు వ్యతిరేకంగా అనేక జాతీయ ఉద్యమాలను విద్యార్థుల ద్వారా నిర్వహించి వారిని దేశభక్తి కలిగిన పౌరులుగా తీర్చిదిద్దామన్నారు. దేశవ్యాప్తంగా 80 లక్షల సభ్యత్వంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచిపోయిందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విద్యార్థుల ర్యాలీలు, సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గుంటూరు విభాగ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మంగళగిరి శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్యుమరేషన్ పత్రాన్ని నింపి బిఎల్వోలకు ఇవ్వాలి

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 10, ప్రభాతవార్త : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బిఎల్ఓ లకు అందివ్వాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ దగ్గర ఉన్న వైసిపి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బలసాని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ దరఖాస్తు పూర్తిచేసి గడువు తేదీలోగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందించి ఆన్లైన్ డిజిటలైజేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు.ఈ నెల14వ తేదీ మంగళవారంతో సర్ ప్రక్రియ ముగియనుందని చెప్పారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో గల ప్రతి ఓటరు మీయొక్క బూత్ లెవెల్ ఏజెంట్లులను సంప్రదించి త్వరగా ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. స్థానిక వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మన బూత్ లెవెల్ ఏజెంట్లతో కలసి, మీ బూత్లలో



పర్యటించి ఇంకా దరఖాస్తు పూర్తి చేయని వారితో ఎన్యుమరేషన్ ఫారం లను పూర్తిచేయించి బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందించి, ప్రతి ఓటరకు సహకారం అందించాలని కోరారు. ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ పత్రాన్ని పూర్తిచేసి బిఎల్ఓ కు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేరు ఉంటుందని పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేరు లేకపోతే ఫామ్ 6 ద్వారా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.


## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 10, ప్రభాతవార్త : మండలంలోని వట్టిచెరుకూరు, పుల్లడిగుంట 33/11కెవి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో రెండవ శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రవితేజ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ రవితేజ మాట్లాడుతూ..విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో ఉదయం గం.9 ల నుంచి మధ్యాహ్నం గం.2ల వరకూ విద్యుత్తు సరఫరా అన్ని గ్రామాలలో నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి యధావిధిగా అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కానున్నట్లు చెప్పారు.

## సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలి

### కిట్స్ చైర్మన్ డా.సుబ్బారావు

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), జూలై 10, ప్రభాతవార్త : సాంకేతిక విద్యార్థులు దేశానికి, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు విరివిగా చేపట్టాలని కిట్స్, కిట్స్ అక్షర ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి(ఏఐఎంఎల్) ఆధ్వర్యంలో మైండ్ రివిల్ టెక్నాలజీస్ సౌజన్యంతో ఏఐఓటి ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ పై వారం రోజుల పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ సుబ్బారావు హాజరై మాట్లాడుతూ.. నేటి యువత ఆలోచనలు, మేదో సంపత్తి సమాజంలో నెలకొన్న



సమస్యలకు పరిష్కార దిశగా ఉండడంతో పాటు మేలు చేకూర్చేలా ఉండాలన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోతున్నారని వారి ఆలోచనలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. ఏఐఓటి ద్వారా వ్యవసాయ, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే పరిశోధనల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ..భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజా భివృద్ధికి ఉపయోగిస్తూ వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని కోరారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో సెన్సార్ టెక్నాలజీ, స్మార్ట్ డివైస్ల అనుసంధానం, రియల్ టైం మోనిటరింగ్ ఏఐఓటి అప్లికేషన్స్ పై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఏడవ రోజు విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ప్రాజెక్ట్ ఎక్స్పో నిర్వహించారు. ఇందులో 35 జట్లు పాల్గొనగా మూడు బెస్ట్ థీమ్స్ గా ఎంపిక చేశారు. కళాశాల యాజమాన్యం వారికి నగదు బహుమతితో సత్కరించింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.బాబు, డైరెక్టర్ డా.కె.హరిబాబు, విభాగాధిపతి డా.జి.మురళి మరియు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు



తెనాలి మున్సిపాలిటీ జూలై 10(ప్రభాతవార్త): ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు, రికార్డుల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు నేతృత్వంలోని బృందం గురువారం తెనాలి పట్టణంలో పర్యటించింది. తెనాలి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయాల్లోని ఆర్టీఐ విభాగాలను కమిషనర్లు సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఆర్టీఐ దరఖాస్తుల రిజిస్టర్, సమాచారం అందించిన వివరాలు, నిర్ణీత గడువులోగా సమాధానాలు ఇచ్చారా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని, సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు హెచ్చరించారు.ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.ఈ తనిఖీలతో స్థానిక అధికారుల్లో కదలిక వచ్చింది.

## తెనాలి పట్టణంలో సచివాలయాల్లో కనిపించని ఆర్టీఐ బోర్డులు

### కమీషనర్ తనిఖీలపై ప్రజల అసంతృప్తి

తెనాలి మున్సిపాలిటీ జులై10(ప్రభాతవార్త): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టం అమలుపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు ప్రకటించినా,



తెనాలి పట్టణంలో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. తెనాలి పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించినట్లు చెబుతున్నా, ఒక్క గ్రామ/వార్డు సచివాలయంలో కూడా కమిషనర్ బృందం పర్యవేక్షణ నిర్వహించలేదని ప్రజలు వాపోతున్నారు.

సామాన్య ప్రజలకు నేరుగా సేవలు అందించే సచివాలయాల్లోనే ఆర్టీఐ దరఖాస్తులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉంటాయి. కానీ అక్కడికి ఎవరూ వెళ్లకపోవడంతో పాటు, చాలా సచివాలయాల్లో తప్పనిసరిగా ఉండాల్సిన ..ఆర్టీఐ సమాచార బోర్డులు కూడా కనిపించడం లేదు.. అని స్థానికులు ఆరోపిస్తున్నారు. "ఎవరు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఎంత ఫీజు, ఎన్ని రోజుల్లో సమాచారం ఇస్తారు అనే వివరాలు బోర్డుపై ఉండాలి. కానీ తెనాలి పట్టణంలోని చాలా సచివాలయాల్లో ఆ బోర్డులే లేవు. అధికారులను అడిగితే సరైన సమాధానం కూడా ఇవ్వడం లేదు" అని స్థానికులు వాపోతున్నారు. పైస్థాయి కార్యాలయాలకే పరిమితమైన తనిఖీల వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న అవకతవకలు వెలుగులోకి రావడం లేదని, నిజమైన పారదర్శకత రావాలంటే ప్రతి సచివాలయంలోనూ తనిఖీ చేసి, ఆర్టీఐ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తెదేపా నేతలు

తెనాలి మున్సిపాలిటీ జులై10(ప్రభాతవార్త): మానవత్వమే ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు.శుక్రవారం తెనాలి నియోజకవర్గంలోని,హాఫ్ పేట గ్రామానికి చెందిన ఘంటసాల ధనలక్ష్మి వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో



ముఖ్యమంత్రి సహాయనిధి లెటర్ అఫ్ క్రెడిట్ నుంచి రూ. 80,000/ మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి శుక్రవారం బాధితకుటుంబానికి 80,000/ ల చెక్కును, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,కేసన కోటేశ్వరరావు,మల్లవరపు విజయ్,ఫణిదపు దుర్గ,షావుల్ సయ్యద్,కన్నయ్య,రుద్రపాటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకై అవగాహన సదస్సు

తెనాలి జులై10(ప్రభాతవార్త): మహిళల రక్షణ అవగాహన సదస్సు మరియు డ్రగ్స్ వద్దు బ్రో (సంకల్పం) ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల పై జరుగుతున్న నేరాల గురించి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, తక్షణ చర్యలు తీసుకోవాలి,అనే అంశంపై, 2టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో, సీఐ రవీంద్రబాబు నేత్రుత్వంలో, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం




పట్టణంలోని గంగానమ్మపేట ఎన్ఆర్ఐ విద్యాసంస్థలో నిర్వ హించిన సంకల్పం కార్యక్రమంలో, డైల్ ,112 ఎమర్జెన్సీ 1098చైల్డ్ హెల్ప్ లైన్ , 1091ఉమెన్స్ హెల్ప్ లైన్ , 181 ఉమెన్స్ ఆన్ లైన్ కంప్లిమెంట్ , 1972 యాంటి డ్రగ్స్ గురించి వివరించారు. మహిళలపై ఇవ్ టిజింగ్ ,వెంటపడటం, లైంగికంగా వేధించటం,లాంటివి చేస్తే, మీకొరకు శక్తి టీమ్ అందుబాటులో ఉందని, పొక్సో కేసులు గురించి అవగాహన, ఎవరై ఆడవారిని వేధిస్తే 20 సంవత్సరములు నుండి లైఫ్ శిక్షలు అమలులో ఉన్నాయి అని రక్షణ చట్టాల గురించి భరోసా కల్పించారు. స్టూడెంట్స్ ను మత్తుపదర్థాలకు దూరం చేస్తున్న విధానాన్ని వివరించి ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం లేదా రవాణా లేదా మిమల్ని ప్రోత్సహించే వారి యెక్క సమాచారం డైల్ 1972 కి గానీ లేదా 112 గానీ తెలియపర్చమని, చదువుని నీర్లక్షం చేసి చెడు వ్యసనాలకు బానిసై, భవిషత్తును నాశనం చేసుకోవద్దని,టీచర్స్ కి తల్లి తండ్రులకు విధేయులై ఉండమని,మీ కాలేజీ కి మీ కుటుంబానికి మీ తెనాలి పట్టణానికి మంచిపేరు తేవాలని, మొదలగు జాగ్రత్తలు, భవిషత్ లక్ష్యం గురించి తెలియ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ సింహాద్రి శివనారాయణ, ఎన్ఆర్ఐ కళాశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరులో విజయ వంతంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

కొల్లూరు, జులై 10 (ప్రభాతవార్త) : మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, కొల్లూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థలను స్వయంగా స్వీకరించి ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. రెవెన్యూ, పంచాయితీరాజ్, త్రాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు వైద్యం వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి, అర్హత ఉన్న ప్రతి



వినతిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో నిరంజన్బాబు, వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.పూర్ణకుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు మండలానికి చెందిన కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చౌక డీపో డీలర్పై కేసు నమోదు

వేమూరు జులై 10 (ప్రభాతవార్త) : వేమూరు చౌక డిపో డీలర్పై కేసు నమోదు చేయడం జరిగిందని సివిల్ సప్లై డిటి ఫణికుమార్ తెలియజేశారు. శుక్రవారం వేమూరులో కొల్లూరు మండలాల్లో రేషన్



దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా వేమూరులో పులివర్తి మేరి ఏసుబాబు డీలర్ వద్ద స్టాకు నిల్వలో 772కిలోల బియ్యం, 20 ఫ్యాకెట్ల పంచదార తక్కువ మొత్తంలో ఉండటాన్ని గమనించారు. దీనిపై కేసు నమోదు చేసి జాయింట్ కలెక్టర్కు నివేదిక అందించడం జరుగుతుందని డిటి ఫణికుమార్ తెలియజేశారు. ఆయనతో పాటు వీఆర్వో జితేంద్ర ఉన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయం

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ధ్యేయంగా విద్యుత్‌శాఖ పనిచేస్తోందని టిఆర్ఇ ప్రొడక్షన్ విభాగం ఎడిఇ చిట్టిబాబు అన్నారు. స్థానిక సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. గతంలో ఇక్కడ ఎఈగా పనిచేసిన చిట్టిబాబు ఉద్యోగోన్నతిపై టిఆర్ఇ ప్రొడక్షన్ విభాగం ఎడిఇగా బదిలీ అయ్యారు. ఉద్యోగోన్నతి పొందాక తొలిసారిగా ఇక్కడి వచ్చిన చిట్టిబాబును స్థానిక అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. దుశ్శాలువాలతో సత్కరించారు. స్థానిక సబ్ స్టేషన్ ఐదు మెగావాట్ల ఆంపియర్ల సామర్థ్యంతో పనిచేస్తోంది. అయితే



విద్యుత్ వినియోగం ఎక్కువ అయినందున సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచేందుకు 8మెగావాట్ల ఆంపియర్లను వాడేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించారు. స్థానిక సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన ఇక్కడి విద్యుత్ వినియోగం, తదితర అంశాలను పరిశీలించారు. సబ్‌స్టేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంతోపాటు పారదర్శకమైన సేవలు అందించడమే ధ్యేయంగా విద్యుత్‌శాఖ పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఎడిఇ బి.అశోక్‌కుమార్, పట్టణ, రూరల్ ఎఇలు శంకరరావు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీసీఎస్ ప్రాంగణ ఎంపికల్లో విజ్ఞాన్స్ లారా విద్యార్థుల సత్తా

**-62మందికి ప్రముఖ ఐటీ సంస్థల్లో ఉద్యోగాలు**

**-రూ.9.09లక్ష వరకు వార్షిక వేతనం**

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న 62మంది విద్యార్థులు ప్రముఖ బహుళజాతి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆకర్షణీయమైన వార్షిక వేతనాలతో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్ర కుమార్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారిలో 12మంది రూ.9.09లక్షల వార్షిక వేతనంతో ప్రైమ్ రోల్‌కు, 36మంది



రూ.7.09లక్షల వార్షిక వేతనంతో డిజిటల్ రోల్‌కు, 14మంది రూ.3.46లక్షల వార్షిక వేతనంతో నింజా రోల్‌కు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థుల ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను గుర్తించి టీసీఎస్ సంస్థ ఈ అవకాశాలను కల్పించిందన్నారు.విభాగాల వారీగా ఎంపికైన వారిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ)నుంచి 30మంది, సీఎస్‌డీ నుంచి 11మంది, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్(ఏఐఎంఎల్)నుంచి 6గురు, కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్(సీఎస్ఎం)నుంచి 6గురు, ఎలక్ట్రానిక్స అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ) నుంచి 5గురు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) నుంచి ముగ్గురు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(సీఏఐ)నుంచి ఒక విద్యార్థి ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కోడింగ్, ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్, మాక్ ఇంటర్వ్యూలు, ప్రత్యేక ప్లేస్‌మెంట్ శిక్షణను అందిస్తున్నామని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సమగ్ర శిక్షణ ఫలితంగానే ప్రతి సంవత్సరం ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలను సాధిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించి, ప్రతి విద్యార్థికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించడమే విజ్ఞాన్ లక్ష్యమని వారు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.ఫణీంద్రకుమార్, వివిధ విభాగాల అధిపతులు, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ ఉద్యోగ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**-వైద్యాధికారి డాక్టర్ కొత్తపల్లి బాబూరావు**

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వేజండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కొత్తపల్లి బాబూరావు సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డెంగ్యూ వ్యాధి వైరస్ వల్ల వస్తుందన్నారు.కానీ ఒకరి నుంచి ఒకరికి దోమ కాటువల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. డెంగ్యూని ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే సులభంగా చికిత్స చేయించుకొని పూర్తిగా నయం చేయించుకోవచ్చున్నారు. ప్రజలు సొంత వైద్యం చేసుకోకుండా దగ్గర్లోని ప్రభుత్వాసు పత్రిలో వైద్యుల సలహా మేరకు మందులు



వాడాలన్నారు. డెంగ్యూ వ్యాధిలో జ్వరము, తలనొప్పి, కండరాల నొప్పులు, కనుగుడ్ల నొప్పులు, ఒంటిపై దద్దుర్లు వంటి లక్షనాలు కనబడతాయన్నారు.ఈ లక్షణాలు కనిపిస్తు వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించాలన్నారు. తెనాలి యుయల్‌బి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ ఏడిస్ దోమకాటు వల్ల ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. దోమ ఎకు ్వగా మంచినీటిలోనూ, వర్షపునీటిలోనూ గుడ్లు పెడుతుందని, తద్వారా తన సంతతిని పెంచుకొంటుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోపాటు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వజ్జా రామారావు, సోమిశెట్టి సాయిబాబు, కొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కారుమూరి రాజేంద్రప్రసాద్, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి బాణావత్ నాగేంద్రం భాయ్, యంఎల్‌హెచ్ శీలం అనూష, ఆశాకార్యకర్తలు స్రవంతి, దేవమణి, బుజ్జి, ఉమారాణి, సుమతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-మాదక ద్రవ్యాల రహిత సమాజస్థాపనలో భాగస్వాములు కావాలి**

**-అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్**

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజస్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవు శ్రీనివాస కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంకల్పం అవగాహనా సదస్సు జరిగింది. సిఐ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ సంకల్పం అంటే ఒక మంచి లక్ష్యాన్ని సాధించడానికి తీసుకునే దృఢమైన నిర్ణయమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,



పట్టుదల, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతోపాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయన్నారు. డ్రగ్స్ అనే సామాజిక రుగ్మతను పూర్తిగా నిర్మూలించేందుకు విద్యార్థులు చైతన్యవంతులై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంత ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా రూపొందించిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా వీడియోలను విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ వీడియోల ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలను సరళమైన భాషలో వివరించారు. విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్సై బలగాని జగన్మోహనరావు, సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి: బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

రేపల్లె, జూలై 10 ప్రభాతవార్త:జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు.శుక్రవారం ఇసుకపల్లి శ్రీ భ్రమరాంబ చెన్న మల్లేశ్వర స్వామి పురాణ కాలక్షేప మండపంలో రేపల్లె నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.కొందరికి అక్కడికక్కడే పరిష్కార మార ్గం చూపించారు.మరి కొందరి సమస్యల అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీని నిశితంగా చదివి అర్థం చేసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు.పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందే ప్రతి అర్జీ ముఖ్యమైనదిగా భావించాలని సూచించారు.అధికారులు నిర్వహించే పనులను తక్షణమే ఆన్‌లైన్‌లో ఎక్సెల్ షీట్‌లో పొందుపరచాలని అధికారులకు తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటూ జిల్లాను ర్యాంకింగ్‌లో 1-3 స్థానాలలో నిలపాలని ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు.ప్రస్తుతం బాపట్ల జిల్లా స్థాయిలో ప్రభుత్వ శాఖల వారీగా ఆయా విభాగాలలో ఏ స్థానంలో ఉన్నారో గమనించి పురోగతి సాధించాలని వినోద్‌కుమార్ స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలపై సత్ఫలితాల ఆధారంగా అవార్డులు అందజేస్తామని ఆయన చెప్పారు.పోటీతత్వంతో విధులను నిర్వహించాలని ఆయన తెలిపారు.









**ప్రపంచ జనాభా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ..** శనివారం జరిగే ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన వాల్ పోస్టర్,బ్యానర్‌ను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి విజయమ్మ,రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిణి బి.శ్రీదేవి,రేపల్లె డిఎస్పీ అబ్దుల్ అజీజ్,జిల్లా,మండల,మున్సిపల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**అర్జీదారుని సమస్యకు పరిషా ్కరం..**రేపల్లె ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఫోన్‌లో అర్జీదారుడు పాలడుగు వెంకటేశ్వర్లుతో మాట్లాడారు.భూ వివాద సమస్య,గొడవల గురించి తెలుసుకున్నారు.చెరుకుపల్లి ఎస్‌హెచ్‌వోతో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్ వెంటనే వెంకటేశ్వర్లును పిలిపించి ఎండారె ్స్మంట్ ఇవ్వాలని ఆదేశించారు.దీంతో అర్జీదారు సంతృప్తి చెందారు.

**ఇసుకపల్లి చేనేత సంఘం పరిశీలన..** ఇసుకపల్లి చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించారు.వస్త్రాల నాణ్యత,వస్త్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు చేనేత వస్త్రాలను కలెక్టర్ కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి సిహెచ్.ప్రశాంత్,నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిచేయాల్సిందే: కలెక్టర్

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిచేయాల్సిందేనని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చెప్పారు.శుక్రవారం రేపల్లె పురపాలక సంఘంలోని యానాది కాలనీ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.25వ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి ఎస్ఐఆర్ ప్రక్రియ 58 శాతం మాత్రమే పూర్తిచేయుటకు గల కారణాలపై బిఎల్‌వోను ప్రశ్నించారు.ఈ నెల 14వ తేదీతో ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ జాబితా ప్రక్రియ పూర్తవుతున్నందున వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల విషయమై బిఎల్ఏలతో బిఎల్‌వోలకు సమావేశాలు నిర్వహించాలన్నారు.ఓటరు జాబితాలో మరణాలు,ప్రాంతాలు మారటం,డూప్లికేటింగ్ వంటి వాటిని గురి ్తంచి బిఎల్ఏలతో చర్చించి అన్ మ్యాపింగ్ చేసి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూపర్‌వైజర్లకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి,రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు,మున్సిపల్ కమీషనర్ కాకర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ తగదు

రేపల్లె, జూలై 10 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరం చేసే విధంగా జీవో 396ను తీసుకురావడం తగదని రేపల్లె డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బాలమురళీకృష్ణ రాజు అన్నారు.శుక్రవారం రేపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం విధులను విస్మరించి పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు రద్దు చేయకుంటే దస్తావేజు లేఖర్లు,స్టాంప్ వెండర్ల జీవనోపాధికి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దస్తావేజు లేఖరి మొగసాటి రవీంద్ర మాట్లాడుతూ సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే సబ్ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను కార్పొరేట్ వ్యవస్థకు బదలాయించేందుకు ప్రభుత్వం 396 ఉత్తర్వును తీసుకురావడం అన్యాయమన్నారు.ఇప్పటికే ఓటిపి విధానాల వలన ఆస్తిపరులు,కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు.సాంకేతిక పరమైన సమస్యలు,సర్వర్ లోపాల కారణంగా రిజిస్ట్రేషన్లు ఆలస్యమవడం వలన ప్రజలు నష్టపోతున్నారని ఆయన చెప్పారు.రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ వలన ఎనో ్న సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునేంత వరకు దస్తావేజు లేఖర్లు,స్టాంప్ వెండర్లు పోరాటం కొనసాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రవీంద్ర పేర్కొన్నారు.దస్తావేజు లేఖర్లు,స్టాంప్ వెండర్ల పెన్ డౌన్ కార్యక్రమం వలన రేపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది.ప్రభుత్వ ఆదాయానికి రూ.లక్షల్లో నష్టం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పసుపులేటి గోపాల్,కార్యదర్శి బెల్లంకొండ మురళి,కోశాధికారి కాలేషా,దస్తావేజు లేఖర్లు అడిగొప్పుల ప్రసాద్,చాట్రగడ్డ వెంకటరమణ,యల్లాప్రగడ భాస్కరరావు,కొండవీటి వీరబాబు,ఆంజనేయులు,వలీ,పడమట సుబ్బారావు,యుగంధర్,శ్రీధర్,ఒల్లు శ్రీనివాసరావు,అమ్ముల నాగేంద్రకుమార్,కుంచాల చంద్ర,స్టాంప్ వెండర్స్ ఉల్లంగుంట వెంకటేశ్వరరావు,బత్తుల రంగారావు,తూనుగుంట్ల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి తథ్యం:సి.వి.మోహన్‌రావు

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:ద్వితీయ శ్రేణి స్థాయి కలిగిన రేపల్లె పురపాలక సంఘానికి స్పెషల్ గ్రేడ్ హోదా లభించిన నేపథ్యంలో నెరవేరిన ప్రజల చిరకాలవాంఛకు తగిన విధంగా అభివృద్ధి నెరవేరుతుందని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి.మోహన్‌రావు చెప్పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలోని జనాభా 56 వేలకు చేరుకుని 36 వార్డులకు విస్తరించడంతో పాటు ఆదాయ వనరులు,ఆర్థిక ప్రమాణాలు పెరగడంతో స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత ్యప్రసాద్,స్పెషల్ ఆఫీసర్ బి.మాధవి,మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావుల నిర్ణయంతో రేపల్లెకు ప్రయోజనం చేకూరిందని వివరించారు.కౌన్సిల్ అనుమతితో రూ.కోటి విలువైన పనుల అమలుకు తీర్మానం చేసే అధికారం లభిస్తుందని,స్పెషల్ గ్రేడ్ స్థాయిలో అధికారులు,సిబ్బంది,కార్మికుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు.ఇంటి,నీటి పన్నులు,వ్యాపార లైసెన్స్ ఫీజులు,బిల్డింగ్ నిర్మాణ ఫీజులు,ఇతర ఆదాయవనరులు పెరిగి పురపాలక సంఘం సా ్మర్ట్‌సిటీగా రూపాంతరం చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రేపల్లె పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ సౌకర్యం,రహదారులు, తాగునీటి సరఫరా,మౌలిక వసతులు నెరవేరుతాయని ఆయన తెలిపారు.



## కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తే న్యాయ పోరాటం చేస్తాం: పీటా నాగమోహన్‌కృష్ణ

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:కూటమి పాలనలో ప్రజలపై కక్షసాధింపు చర్యలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్,మున్సిపల్ కమీషనర్ పాల్పడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ విమర్శించారు.శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షసాధింపు చర్యలు కొనసాగిస్తే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.పురపాలక సంఘంలోని 15,16 వార్డులలో 40 సంవత్సరాలుగా నివసిస్తూ చిన్న షాపుల నిర్వహణ ద్వారా జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాలపై కక్షసాధింపుకు పాల్పడతున్నారని ఆరోపించారు.కాఫీ విత్ కేడర్ కార్యక్రమం పర్యటన సమయంలో ఆ రెండు కుటుంబాలవారు తనను సన్మానించారనే అక్కసుతో వారికి చెందిన షాపులు పోరంబోకు స్థలంలో ఉన్నాయని కూల్చివేయాలంటూ మున్సిపల్ కమీషనర్‌తో నోటీసులు జారీచేయించారని పీటా నాగమోహన్‌కృష్ణ వెల్లడించారు.పేద ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.



## రేషన్ డీలర్‌పై కేసు నమోదు

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:పట్టణంలోని రెండో నెంబరు రేషన్ షాపుపై శుక్రవారం సివిల్ సప్లై శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.స్టాక్‌ను పరిశీలించగా 68 క్వింటాళ్ళ రేషన్ నిల్వ ఉండాల్సి ఉండగా కనిపించలేదు.రేషన్ డీలరు కె.నాగబాబుపై 6ఏ కేసు,క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు డిఎస్‌వో జగన్మోహనరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.టి ఓంకార్,సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:పట్టణంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు,సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ డి.శ్యామ్ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు.33 కె.వి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఇసుకపల్లి,నిజాంపట్నం రోడ్,బస్టాండ్ సెంటర్,ఓపెన్ థియేటర్,బేతపూడి,ఉయ్యూరువారిపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.భట్టి ప్రోలు మండలంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.



## నాణ్యమైన ఎరువులను విక్రయించాలి

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే విక్రయించాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అద్దేపల్లి లక్ష్మి స్పష్టం చేశారు.శుక్రవారం రేపల్లె పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు.రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ఏపిఏఐఎంఎస్ 2.0 యాప్,ఐఎఫ్ఎంఎస్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాలు,రైతుల వివరాల నమోదు విధానం నిబంధనల ప్రకారమే జరగాలని చెప్పారు.బయోమెట్రిక్,ఓటీపీ ఆధారంగా ఎరువుల పంపిణీ జరగాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విధానాన్ని ఎరువుల డీలర్లు అనుసరించాలని చెప్పారు.ఎరువుల పంపిణీలో పారదర్శకతతో పాటు అర్హులైన రైతులకు సకాలంలో ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రమేష్‌బాబు, రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.మహేష్‌బాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పిజిఆర్ఎస్‌కు 59 అర్జీలు

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:రేపల్లె పట్టణంలోని ఇసుకపల్లిలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార ్యక్రమంలో రేపల్లె నియోజకవర్గానికి చెందిన 59 మంది అర్జీలను అందజేశారు.ప్రతి సమస్యపై కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పూర్తి వివరాలను తెలుసుకున్నారు.పరిశీలించి పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీనిచ్చారు.కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెనూ ్య అధికారి గంగాధర్‌గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి విజయమ్మ,రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి అర్జీలను స్వీకరించారు.

## విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెరగాలి

రేపల్లె, జూలై 10, ప్రభాతవార్త:విద్యార్థులలో నాయకత్వం అనేది గౌరవంతో పాటు గొప్ప బాధ్యత అని గుంటూరు రైల్వే డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజరు సిహెచ్.ప్రదీప్ అన్నారు.శుక్రవారం



స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.లిటరీ,కల్చరల్,స్పోర్ట్స్, ఎడ్యుకేషన్,సోషల్ సర్వీస్ విభాగాలకు సంబంధించిన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ నిజాయితీ,అంకితభావం,సమయపాలనతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో విజయవాడ సెయింట్ మ్యాథ్యూస్ పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి,ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌కుమార్,వైఎస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు అమెజాన్ మద్దతు

విజయవాడ, జులై 10, ప్రభాతవార్త : మహిళా పారిశ్రామికవేత్తల ఈకామర్స్ వృద్ధికి ఊతమిచ్చేందుకు ఎఫ్‌సీసీఎఫ్ఎల్‌వో తో జాతీయ స్థాయి భాగస్వామ్యం చేసుకున్నట్లు అమెజాన్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఎఫ్ఐసీసీఐఎఫ్ఎల్‌వోకు అనుబంధంగా ఉన్న అర్హతగల మహిళా నేతృత్వంలోని వ్యాపారాలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలు అమెజాన్ సహేలి కార్యక్రమం ద్వారా అమెజాన్ లో తమ ఉత్పత్తులను విక్రయించే అవకాశం పొందనున్నాయన్నారు. అలాగే విక్రేతలకు శిక్షణ, ఖాతా నిర్వహణ, మార్కెటింగ్ మార్గదర్శకత్వం అందించి దేశవ్యాప్తంగా మార్కెట్‌ను చేరుకునేలా మద్దతు ఇస్తామన్నారు.

## శుక్రవారం డ్రై డే - ఎన్‌విబిడిసిపి కార్యక్రమం

విజయవాడ, జులై 10, ప్రభాతవార్త : శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ అవగాహన ర్యాలీ రామవరప్పాడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహించారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఈ క్రింది సూచనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్‌వైజర్స్ సాంబశివరావు, పద్మావతి, సిహెచ్‌ఓ జెహరా, ఎఎన్ఎం




రంగమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఆశ పాల్గొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించండి. కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు వంటి నీరు నిల్వ ఉండే వస్తువులను శుభ్రపరచండి. పూర్తి చేతుల దుస్తులు ధరించి, దోమతెరలు మరియు దోమల నివారణ చర్యలు పాటించండి. జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి తదితర సూచనలు చేశారు.

## 12న ఉచిత డయాబెటిక్ శిబిరం

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: ఈ నెల 12వ తేదీన లయన్స్‌క్లబ్, లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ, లయన్స్‌క్లబ్ ఫ్రెండ్లీ వాకర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్లీక్లబ్ అధ్యక్షుడు సీఎస్ఆర్కే శర్మ తెలిపారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 7గంటల నుంచి 10గంటల వరక జరిగే ఈ శిబిరాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో గుంటూరుకు చెందిన కొనాక్ డయాగ్నోస్టిక్స్ సిబ్బంది పాల్గొని షుగర్ నిర్ధారణా పరీక్షలు చేస్తారన్నారు. శిబిరానికి వచ్చేవారు పరగడుపున(ఏమి తినకుండా, త్రాగకుండా)రావాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు.

**ప్రతి ఓటు కీలకమే..**

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటు కీలకంగా భావించి ఎన్యూమరేషన్ ఫారాలను బిఎల్‌వోలకు ఓటర్లు అందజేసి డిజిటలైజేషన్ చేయించుకోవాలని నాగమోహన్‌కృష్ణ విజ్ఞప్తి చేశారు.కొన్ని చోట్ల తెలుగుదేశం పార్టీ ఎస్ఐఆర్ ప్రక్రియలోకి ప్రవేశించి అధికార దుర్వినియోగానికి పాల్పడతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో వైకాపా బిఎల్ఏలు,స్థానిక నాయకులు సహకరిస్తూ సేవలు అందిస్తున్నారని ఆయన అభినందించారు.ఈ సమావేశంలో వైకాపా రేపల్లె పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

## నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి విజయ్

## ఆ ఘటన తనకు మానని గాయమైందన్న తమిళ సిఎం



శుక్రవారం కరూర్‌లో బాధితులకు ఉద్యోగనియామకపత్రాలు అందజేస్తున్న తమిళ సిఎం విజయ్

**కరూర్,జులై 10:** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుక్రవారం కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక (కంపాషనేట్ అపాయింట్‌మెంట్) ఉత్తర్వులను అందజేశారు. కరూర్ ఘటన తన హృదయంలో ఇప్పటికీ మానని గాయంగా మిగిలిపోయిందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు కరూర్‌లో నిర్వహించిన టీవీకే ఎన్నికల ప్రచార సభలో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రస్తుతం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ కొనసాగుతోంది.ఈ ఘటన అనంతరం తమిళనాడు ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించగా, టీవీకే పార్టీ అదనంగా రూ.20 లక్షల పరిహారాన్ని అందించింది.బాధిత కుటుంబాల పునరావాస చర్యల్లో భాగంగా సీఎం విజయ్ కరూర్‌కు వెళ్లి అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. అట్లాస్ అరేనాలో నిర్వహించిన కార్యక్రమంలో 32 బాధిత కుటుంబాలకు చెందిన ఒక్కో సభ్యుడికి వారి విద్యార్హతలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలను అందజేశారు. అయితే ఇదే సమయంలో బాధిత కుటుంబాలకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ విచారణ చేపట్టింది. ప్రస్తుతం లబ్ధిదారులకు తాత్కాలిక నియామకాలు మాత్రమే ఇవ్వాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం విజయ్ భావోద్వేగానికి లోనయ్యారు. "నా హృదయంలో నిలిచిపోయిన కరూర్ సోదర, సోదరీమణులందరికీ నా హృదయపూర్వక అభివాదాలు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మనసులోని గాయాలు, బాధలు ఎప్పటికీ మరచిపోలేం. ఎన్నోకష్టాలు, మానసిక వేదనలు దాటుకుని ఈరోజు మీ ముందుకు వచ్చాను" అని అన్నారు. కరూర్ ఘటన నాకు తీవ్ర మనోవేదన కలిగించింది. అక్కడ నా సోదరులను, సోదరీమణులను, అమాయక చిన్నారులను కోల్పోయాను. ఆ విషాదం నా గుండెల్లో ఇప్పటికీ మానని గాయంగా ఉంది. ఆ ఘటనకు నన్నే బాధ్యుడిగా చూపించే ప్రయత్నం చేశారు. కానీ ప్రజల కోసమే నేను రాజకీయాల్లోకి వచ్చాను. ఇలాంటి విషాదాలు మళ్లీ జరగకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావడమే నా లక్ష్యమని విజయ్ స్పష్టంచేశారు. ప్రతిపక్షాలపై కూడా సీఎం విజయ్ విమర్శలు గుప్పించారు. శాసనసభలో పార్టీ ఫండ్ అనే పదం ప్రస్తావనకు రాగానే ప్రతిపక్ష సభ్యులు సభనుంచి బయటకు వెళ్లిపోయారని ఆరోపించారు. గతంలో ప్రభుత్వ శాఖల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు, అవినీతి గణనీయంగా తగ్గాయని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని మరోసారి పునరుద్ఘాటించిన సీఎం విజయ్, మాజీముఖ్యమంత్రి సి.ఎన్. అన్నాదురై జయంతి సందర్భంగా జన్మించిన శిశువులకు మేనమామ తరఫున బంగారుఉంగరం బహూకరించే పథకాన్ని కూడా హామీఇచ్చినట్లుగానే అమలు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమం చివర్లో బాధిత కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు పంపిణీ చేయగా, ఈచర్య ద్వారా కుటుంబ పోషకులను కోల్పోయిన వారికి దీర్ఘకాలిక ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.



# పేలుళ్లతో దద్దరిల్లిన ఇరాన్


## తమకు సంబంధం లేదన్న అమెరికా

**టెహ్రాన్, జులై 10:** ఇరాన్‌లో గురువారం సాయంత్రం నుంచి పలుచోట్ల భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని స్థానిక వార్తా సంస్థలు, అధికారులు ధ్రువీకరించారు. ఇరాన్‌లోని అణు విద్యుత్ ప్లాంట్ ఉన్న బుషెహర్ వద్ద సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని దాడి జరిగింది. ఈ విషయాన్ని అక్కడి పొలిటికల్ అండ్ సెక్యూరిటీ గవర్నర్ ఇసన్ జహనియన్ వెల్లడించారు. మరోవైపు కొనారాక్‌లోని నేవల్ జోన్‌లో శత్రు దేశ ఫైటర్ జెట్లు రెండు విడతల్లో దాడులు చేసినట్లు ఇరాన్ అధికారి మహమ్మద్ యూనిస్ హక్కానీ పేర్కొన్నారు. అయితే అమెరికా మాత్రం ఈ దాడులతో తమకు సంబంధం లేదని పేర్కొంది. తమ దళాలు తాజాగా ఎటువంటి దాడులు నిర్వహించలేదని తేల్చి చెప్పింది. ఇక ఇజ్రాయెల్ అధికారి ఒకరు అమెరికా మీడియా సంస్థతో మాట్లాడుతూ దాడుల్లో తమ మిలిటరీ ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి సమాచారం లేదని చెప్పారు. మరి తాజా దాడులకు పాల్పడింది ఎవరనే అంశంపై స్పష్టం రాలేదు. ఇరాన్ మాత్రం అమెరికా–ఇజ్రాయెల్ హస్తంఉండొచ్చని చెబుతోంది. అమెరికా గురువారం తెల్లవారుజామున చేసిన దాడుల్లో కూడా బుషెహర్‌ను లక్ష్యంగా చేసుకొంది. ఈ సమయంలో అణుప్లాంట్‌ను టార్గెట్ చేసినట్లు ఇరాన్ ఆరోపించింది. గురువారం మొత్తం 90 లక్ష్యాలపై దాడి చేసిన విషయం తెలిసిందే.

# తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత

## వాళ్ల బాగోగులు చూడకపోతే ఆస్తులు వెనక్కి

## బాంబే హైకోర్టు కీలక తీర్పు!



**ముంబై, జులై 10:** తల్లిదండ్రుల నుంచి ఆస్తులు పొంది వారి సంరక్షణ విషయంలో నిరక్ష్యంగా, అశ్రద్ధతో వ్యవహరించే పిల్లలకు కనువిప్పు కలిగేలా బాంబే హైకోర్టు ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. వృద్ధాప్యంలో తమను చూసుకుంటారనే షరతుతో ఆస్తిని పిల్లలకు బదిలీ చేసినతల్లిదండ్రులు, ఆ షరతును కనుక పిల్లలు నెరవేర్చకపోతే వారు తమ ఆస్తిని తిరిగి వెనక్కి తీసుకోవచ్చునని బాంబే హైకోర్టు తీర్పు చెప్పింది. తల్లిదండ్రులు ఆర్థికంగా స్థితిమంతులైన ప్పటికీ ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. లోయర్ పారెల్‌లోని ఫ్లాట్‌ను తన 68 యేండ్ల తండ్రికి స్వాధీనం చేయాలంటూ కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ 42యేళ్ల వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర చుగే, జస్టిస్ గౌతమ్ అంఖడ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. వృద్ధులైన తల్లిదండ్రులకు ప్రాథమిక సౌకర్యాలు, శారీరక అవసరాలు కల్పిస్తాననే షరతులో ఆస్తి బదిలీ జరిగి, అలా చేయడంలో విఫలమైతే, ఆ బదిలీని రద్దు చేసే అధికారం ట్రిబ్యునల్‌కు ఉందని సీనియర్ సిటిజన్స్ చట్టం, 2007 సెక్షన్ 23 చెబుతున్నదని పేర్కొన్న హైకోర్టు ట్రిబ్యునల్ తీర్పును సమర్థించింది.

# కేతన్ హత్యకేసు విచారణకు ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ఏర్పాటు చేయాలి

## రాష్ట్రపతికి లేఖరాసిన పుణే వ్యాపారి కేతన్ అగర్వాల్ తండ్రి



**పుణె,జులై 10:** నగరానికి చెందిన యువ వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసును త్వరగా విచారించి, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేతన్ తండ్రి విశాల్ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, ఈ కేసు త్వరగా ముందుకు సాగేలా సహాయం చేయాలని ఆయన కోరారు. కొడుకును పోగొట్టుకున్న 20 రోజుల్లోనే తాను తండ్రిని కూడా కోల్పోయానని, తమకు న్యాయం చేయాలని ఆయన భావోద్వేగంతో రాష్ట్రపతికి లేఖ రాశారు. కేతన్ మరణాన్ని తట్టుకోలేక అతడి తాత గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి సెక్రటరీకి పంపిన విశాల్ అగర్వాల్ బుధవారం పంపిన ఈమెయిల్‌లో తమ కుమారుడు మరణం తర్వాత కుటుంబం ఎదుర్కొంటున్న బాధను పంచుకున్నారు. ఓ వ్యాపారవేత్తగా లేదా ప్రభావశీలివ్యక్తిగా తాను ఈ లేఖ రాయడం లేదు. కేవలం ఓతండ్రిగా ఆవేదనతోనూ ఇది రాస్తున్నానని వాపోయారు. కేతన్ అంటే తన తండ్రికి ఎంతో ఇష్టమని, ఎంతగానే ప్రేమించే మన వడు మరణంతో ఆయన మనోవేదనకు గురై గుండెపోటుతో చనిపోయారని అన్నారు. తమ కుటుంబానికి ఇది తీరని వేదనను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఈ కేసును విచారించేలా చూడాలని, దోషులకు చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చూడాలని విశాల్ కోరారు.

# ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర: ఇజ్రాయెల్



**టెల్ అవీవ్,జులై 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ఇరాన్ మరోసారి కుట్ర పన్నుతోందని అమెరికాను ఇజ్రాయెల్ హెచ్చరించిందన్న సమాచారం వైరల్ అయింది. అందుకే ట్రంప్ ఇరాన్‌పై దాడులు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం ఇజ్రాయెల్ ఇటీవల పెంటగాన్‌కు అందించిన నిఘా నివేదికలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ రూపొందించిన ప్రత్యేక ప్రణాళికను ఇజ్రాయెల్ అగ్రరాజ్యానికి అందజేసింది. అయితే ఈ సమాచారాన్ని అమెరికా నిఘా సంస్థలు ఇప్పటివరకు స్వతంత్రంగా నిర్ధారించలేదని తెలుస్తోంది. ఇజ్రాయెల్ హెచ్చరికకు ముందు అలాంటి కుట్రపై తమ వద్ద స్పష్టమైన ఆధారాలు లేవని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. కొంతమంది అమెరికా అధికారులు మాత్రం ఈ హెచ్చరిక వెనుక మరో కోణం ఉండొచ్చని భావిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌పై మరింత సైనిక చర్యలకు ట్రంప్‌ను ఒప్పించే ప్రయత్నంలో భాగంగానే ఇజ్రాయెల్ ఈ సమాచారం ఇచ్చి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇరాన్ మాత్రం చాలా కాలంగా ట్రంప్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బహిరంగంగానే హెచ్చరిస్తూ వస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చెందిన అగ్ర కమాండర్ ఖాసీ సులేమానీ హత్యకు అమెరికానే కారణమని టెహ్రాన్ ఆరోపిస్తోంది.

# కరిగిపోతున్న అమర్‌నాథ్ మంచులింగం

**శ్రీనగర్,జులై 10:** శతాబ్దాలుగా కోట్ల మంది హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ గుహలోని సహజసిద్ధ మంచు లింగం (బాబా బర్ఫానీ) యాత్ర ప్రారంభమైన కేవలం ఐదు రోజుల్లోనే 90 శాతానికిపైగా కరిగిపోవడం కలకలం రేపుతోంది. ఈ నెల 3న ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్రకు భక్తులు రికార్డు స్థాయిలో తరలివచ్చారు. అయితే, యాత్ర మొదలైన మొదటి వారంలోనే మంచు లింగం దాదాపు అదృశ్యమవడంతో దర్శనానికి వస్తున్న భక్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ మార్పుపై పీడీపీ నాయకురాలు ఇల్తిజా ముఫ్తీ సామాజిక మాధ్యమ వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తూ, గుహ పరిసరాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రోజుకు కేవలం 10వేలమంది భక్తులను మాత్రమే అనుమతించాలనే నిబంధన ఉన్నప్పటికీ, మొదటి నాలుగు రోజుల్లోనే ఏకంగా 93వేల మందికి పైగా భక్తులు గుహను సందర్శించారు. అధికారిక నమోదు లేకుండా వస్తున్న వేలాది మంది అదనపు భక్తుల వల్ల అక్కడి మౌలిక వసతులపై, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడిపెరుగుతోందని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా ఆందోళన వ్యక్తంచేశారు. అమర్‌నాథ్ మంచు లింగం ఇంత వేగంగా కరిగిపోవడానికి గ్లోబల్ వార్మింగ్ (భూతాపం),మానవ కార్యకలాపాలే ప్రధానకారణాలని శాస్త్రవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. సముద్ర మట్టానికి 3,888 మీటర్లఎత్తులో ఉన్న ఈ గుహ పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. గతంలో 2018, 2020, 2022 సంవత్సరాల్లోనూ మంచు లింగం త్వరగా కరిగినప్పటికీ ఈసారి కేవలం ఐదు రోజుల్లోనే కరిగిపోవడం పర్యావరణ విపత్తుకు అద్దం పడుతోంది.



# మేఘాలయ హనీమూన్ హత్య కేసు

# నిర్దోషినని సుప్రీంలో సోనమ్ వాదన

**న్యూఢిల్లీ, జులై 10:** మేఘాలయ హనీమూన్ హత్య కేసులో తనను తప్పుగా ఇరికించారని ప్రధాన నిందితురాలు సోనమ్ రఘువంశీ సుప్రీంకోర్టుకు తెలిపారు.మేఘాలయలో హనీమూన్ సందర్భంగా తన భర్త రాజా హత్య కేసులో ప్రధాన నిందితురాలైన సోనమ్ రఘువంశీ, తాను నిర్దోషినని సుప్రీంకోర్టులో వాదించారు. రాష్ట్ర హైకోర్టు మంజూరు చేసిన తన బెయిల్‌ను రద్దు చేయాలన్న మేఘాలయ ప్రభుత్వ అభ్యర్థనను వ్యతిరేకిస్తూ ఆమె అఫిడవిట్ దాఖలు చేశారు. తనను తప్పుగా ఇరికించారని, ప్రాసిక్యూషన్ కేసు కేవలం అనుమానం, పరిస్థితుల పైనే ఆధారపడి ఉందని సోనమ్ తన అఫిడవిట్‌లో ఆరోపించారు. ఆమెకు బెయిల్ మంజూరు చేయాలన్న హైకోర్టు నిర్ణయాన్ని మేఘాలయ ప్రభుత్వం సవాలు చేయగా, సుప్రీంకోర్టు సోనమ్ అభ్యర్థనను విచారించింది. హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా ఆమె ఇప్పటికే విడుదలయ్యారని పేర్కొంటూ, ఆమె బెయిల్‌ను రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. బెయిలు మంజూరు చేయడానికి హైకోర్టు చెప్పిన కారణాలపై ధర్మాసనానికి సందేహాలు వ్యక్తమైనప్పటికీ, ఈ దశలో జోక్యం చేసుకోకూడదని నిర్ణయించుకుంది. విచారణ సందర్భంగా, తన అరెస్టుకు గల కారణాలను తనకు తెలియ జేయలేదని, సరైన న్యాయ సహాయం నిరాకరించారని సోనమ్ తరఫు న్యాయవాది వాదించారు. గతంలో బెయిలు దరఖాస్తుల సమయంలో దిగువ కోర్టులలో ఈ అభ్యంతరాలను ఎందుకు లేవనెత్తలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మేఘాలయ తరఫున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఈకేసు 'దిగ్భ్రాంతికరం', పథకం ప్రకారం జరిగిన హత్యఅని, అరెస్టు పత్రాలలో జరిగిన ఒక అక్షర దోషం కారణంగా బెయిలు మంజూరు చేశారని వాదించారు. హత్యకు సంబంధించిన సెక్షన్ 103కు బదులుగా, అరెస్టు మెమోలో పొరపాటున భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్ 403ను పేర్కొన్నారని మెహతా వివరించారు. ఇది కేవలం ఒక గుమాస్తా పొరపాటు అని, దీనివల్ల నిందితురాలికి ఎలాంటి నష్టం జరగదని ఆయన వాదించారు. ఇలాంటి పొరపాటు అరెస్టును రద్దు చేయగలదా? బెయిలు మంజూరును సమర్థించగలదా? అనే విషయాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించవచ్చని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

# అయోధ్య విరాళాల చోరీ కేసు: 13న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, జులై 10:**అయోధ్య రామాలయం విరాళాల చోరీపై నమోదు అయిన పిటిషన్లపై జులై 13వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రామాలయ నిధుల చోరీ కేసులో అరెస్టు అయిన 8 మందిని ఒక్క రోజు కస్టడీలోకి తీసుకోవాలని జులై7వ తేదీన అయోధ్య కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, కరుణేశ్ పాండేలను రిమాండ్‌లోకి తీసుకోవాలని కోర్టు సూచించింది. జూన్ 29వ తేదీన స్థానిక కోర్టు 8 మంది నిందితులను 14రోజుల జుడిషియల్ కస్టడీకి ఆదేశించింది. అయితే ఈ అంశంపై దాఖలైన మూడు పిటిషన్లను సుప్రీంకోర్టు విచారించనున్నది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్లను పరిశీలించనున్నది.

# శబరిమల కానుకల లెక్కింపుపై హైకోర్టు కీలక ఆదేశాలు



**తిరువనంతపురం, జులై 10:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల మదింపు, భద్రతకు సంబంధించి కేరళ హైకోర్టు తాజాగా ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 80 బస్తాలలో భద్రపరిచిన అయ్యప్పస్వామి బంగారు, వెండి కానుకల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షిస్తున్న మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెటి శంకరన్‌కు అవసరమైన అన్ని సహాయ సహకారాలుఅందించాలని బోర్డును కోర్టు ఆదేశించింది.
ప్రత్యేక కమిషనర్ సమర్పించిన నివేదికను పరిశీలిస్తూ జస్టిస్ వి.రాజా విజయ రాఘవన్ ఈ ఉత్తర్వులు ఇచ్చారు. జులై 4న నిర్వహించిన తనిఖీల్లో ఆ 80 సంచులలో కేవలం బంగారం, వెండి మాత్రమే కాకుండా ఇతర సామగ్రి కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో, విలువ లేని వస్తువులను ముందుగా వేరు చేస్తే తప్ప అసలైన కానుకల విలువను నిర్ధారించడం సాధ్యం కాదని నివేదిక పేర్కొంది. ఈ వేరుచేసే ప్రక్రియకు, మదింపునకు పూర్తి సహకారం అందిస్తామని దేవస్థానం బోర్డు కోర్టుకు హామీ ఇచ్చింది. భవిష్యత్తులో స్వీకరించే విలువైన కానుకలను సురక్షితంగా భద్రపరచడానికి అనుసరించబోయే శాశ్వత విధానాన్ని తమకు తెలియజేయాలని బోర్డు స్టాండింగ్ కౌన్సిల్‌ను హైకోర్టు ఆదేశించింది. ఆలయానికి వచ్చే కానుకలను క్రమానుగతంగా మదింపు చేసి, ఒక సమగ్రమైన డిజిటల్ ఇన్వెంటరీ ద్వారా నమోదు చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేసింది. తదుపరి

# సంక్షిప్త వార్తలు

## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు

**కీవ్,జులై 10:** రష్యా ఆర్థిక జీవనాడి అయిన చమురు శుద్ధి కర్మాగారాలు, ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఉక్రెయిన్ తన డ్రోన్ దాడులను ముమ్మరం చేసింది. రష్యాలోని స్టావ్‌రోపోల్, ట్వెర్, ఉఫా ప్రాంతాలతో పాటు క్రిమియాలోని కీలక చమురు పంపింగ్ స్టేషన్‌లను తమ దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. యుద్ధాన్ని ముగించడానికి మాస్కో నిరాకరిస్తుండడం వల్లే ఈ దాడులు పెంచామని, రష్యా వెనక్కి తగ్గే వరకు ప్రతిరోజూ అక్కడ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తామని ఆయన హెచ్చరించారు.

## డిజిటల్ సంతకాలు వీసాలకు చెల్లవు..

**న్యూఢిల్లీ, జులై 10:** హెచ్1బీ వీసా పిటిషన్లు, గ్రీన్ కార్డ్ దరఖాస్తులు సహా ఇమిగ్రేషన్ ప్రయోజన అభ్యర్థనలపై దరఖాస్తుదారులు ఎలా సంతకం చేయాలన్న విషయమై అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్(యూఎస్‌సీఐఎస్) శుక్రవారం నుంచి కొత్త నిబంధనలను అమలుకు తెచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం చేతిరాతతో చేసిన సంతకాలు లేదా నకలు సంతకాన్ని(రీప్రొడ్యూస్డ్ సిగ్నేచర్) మాత్రమే అధికారులు స్వీకరించనున్నారు. కాపీ పేస్ట్ చేసిన సంతకం, ఆటో జనరేటెడ్ లేదా అనధికార సంతకంతో కూడిన దరఖాస్తును అధికారులు తిరస్కరిస్తారు.

## చైనా మెగా ప్రాజెక్టుకు భూకంపాల ముప్పు

**బీజింగ్,జులై 10:** బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ స్థాయిలో నిర్మిస్తున్న మెగా హైడ్రోపవర్ ప్రాజెక్టు భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ డ్యామ్ నిర్మాణ ప్రాంతం కింద ఒక క్రియాశీలక ఫాల్ట్ లైన్ ఉన్నట్లు చైనాకు చెందిన జియాలజిస్టులే స్వయంగా హెచ్చరించారు. దీనివల్ల ఆ ప్రాంతంలో భూకంపాలు సంభవించే, కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉందని వారి అధ్యయన నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక గత నెలలో ప్రచురితమైంది.

## బాలీవుడ్ నటుడికి 3నెలల జైలు



**న్యూఢిల్లీ, జులై 10:** బాలీవుడ్ నటుడు రాజ్‌పాల్ యాదవ్‌కు చెక్ బౌన్స్ కేసులో ఢిల్లీ హైకోర్టు మూడునెలల జైలు శిక్ష విధించింది. ట్రయల్ కోర్టు విధించిన ఆరునెలల శిక్షను హైకోర్టుతగ్గించింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ తీర్పు వెలువరించారు. అయితే, తీర్పు అమలుపై రెండునెలల స్టే విధించి, ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం కల్పించారు. ఈ తీర్పుపై రాజ్‌పాల్ యాదవ్ స్పందిస్తూ,ప్రస్తుతం నాదగ్గర డబ్బులేనందున జైలుశిక్ష అను భవించాల్సి వస్తోందన్నారు.

## ఎయిర్‌రూటులో తరలిస్తున్న కొకైన్ పట్టివేత

**న్యూఢిల్లీ,జులై 10:** భారత్‌కు విమాన మార్గంలో తరలిస్తున్న సుమారు 22 కేజీల కొకైన్‌ను అమెరికా పోలీసులు పట్టుకున్నారు. ఆ కొకైన్ విలువ సుమారు 1.5 మిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మియామీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఉన్న ఎయిర్ కార్గో వేర్‌హౌజ్‌లో ఆ కొకైన్‌ను సీజ్ చేశారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు ఆ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. ఓ పార్సిల్‌లో ఉన్న స్పీకర్లు, ఆంప్లిఫయర్స్ కింద ఆ కొకైన్ దాచారు. మ్యూజిక్ ఎక్విప్మెంట్ అన్న మార్కింగ్‌తో పార్సిల్ చేశారు.

## సర్ ఫారాలు నింపేందుకు డబ్బు డిమాండ్!

**రాంచి,జులై 10:** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పత్రాల పంపిణీ కోసం బూత్ స్థాయి అధికారిణి (బీఎల్‌వో) డబ్బులు డిమాండ్ చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. దీనితో పాటు డబ్బులు తీసుకుని సర్ ఫారాలు నింపుతున్న సైబర్ కేఫ్‌పై ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టారు.జార్ఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. గర్వా జిల్లాలో బీఎల్‌వోగా విధులు నిర్వహిస్తున్న జమీలా బీబీ,సర్ ఫారాల పంపిణీ, పూరించడం, స్వీకరించడం కోసం రూ. 50 నుంచి రూ.100 వరకు డిమాండ్ చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు.

## ఫోర్జరీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన టీచర్ల తొలగింపు

**పాట్నా,జులై 10:** బీహార్ విద్యాశాఖ రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. నకిలీ పట్టాలు, ఫోర్జరీ చేసిన విద్యా ధ్రువీకరణ పత్రాలను సమర్పించి మోసపూరితంగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సంపాదించిన 3,035మంది టీచర్లను విధుల్లోంచి తొలగించింది. 2006నుండి 2015 మధ్య కాలంలో జరిగిన ఉపాధ్యాయుల నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో గత కొంతకాలంగా లోతైన దర్యాప్తు చేపట్టింది. ఈ సుదీర్ఘ విచారణ ముగిసిన తర్వాత విజిలెన్స్ బ్యూరో సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ చర్యలకు విద్యాశాఖ పూనుకుంది.

# డిజిటల్‌రైల్వే టికెట్లు బుక్‌చేసిన మొబైల్‌లోనే చూపించాలి

**న్యూఢిల్లీ,జులై 10:** భారతీయ రైల్వే శాఖ డిజిటల్ అన్‌రిజర్వ్‌డ్ టికెట్ల విషయంలో ప్రయాణికులకు కీలక స్పష్టతనిచ్చింది. రైల్ వన్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న డిజిటల్ టికెట్లను ప్రయాణ సమయంలో తప్పనిసరిగా బుకింగ్ చేసిన మొబైల్ ఫోన్‌లోనే చూపించాలని స్పష్టం చేసింది. టికెట్ స్క్రీన్‌షాట్లు, పీడీఎఫ్ కాపీలు లేదా వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫార్వార్డ్ చేసిన కాపీలు చెల్లవని తేల్చి చెప్పింది. వీటిని ప్రయాణానికి సరైన ఆధారాలుగా పరిగణించబోమని రైల్వే అధికారులు వెల్లడించారు. డిజిటల్ టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నట్లు సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. ఇటీవల ఓ ప్రయాణికుడు వాట్సాప్ స్క్రీన్‌షాట్ చూపించగా, అధికారులు అతడికి జరిమానా విధించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రయాణికులు రైలు బయలుదేరక ముందే టికెట్ బుక్ చేసుకోవాలని, ప్రయాణ సమయంలో టికెట్ బుక్ చేసిన ఫోన్‌తో పాటు తప్పనిసరిగా అసలు గుర్తింపుకార్డును వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. రైల్వేశాఖ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా ప్రయాణికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యులందరికీ ఒకరే టికెట్లు బుక్‌చేసే సందర్భాల్లోనూ, సాంకేతిక పరిజ్ఞానంలేని వృద్ధుల ప్రయాణించేటప్పుడు ఎదురయ్యే సాధకబాధల గురించి పలువురు ప్రశ్నిస్తున్నారు. టికెట్ బుక్ చేసిన వ్యక్తి ప్రయాణంలో లేకపోతే ఇబ్బందులు తప్పవని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రయాణికుల ఆందోళనలపై రైల్వే శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.రైల్ వన్‌యాప్‌లో డిజిటల్ పద్ధతిలోఅన్‌రిజర్వ్‌డ్ టికెట్లుకొనుగోలు చేస్తే 3శాతంరాయితీ లభిస్తున్నప్పటికీ, తాజాగా ఈ నిబంధన అనేక మందికి ఇబ్బందికరంగా మారింది.

# గురుగ్రామ్‌లో ఎన్‌కౌంటర్

## నలుగురు క్రిమినల్స్ హతం

**గురుగ్రామ్,జులై 10:**ఢిల్లీసమీపంలోని గురుగ్రామ్ లో గురువారం రాత్రి పోలీసులు, నేరస్థుల మధ్య ఫైరింగ్ జరిగింది. సుమారు 60 రౌండ్ల పాటు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆ ఘటనలో నలుగురు నేరస్థులు మృతిచెందగా, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. గురుగ్రామ్‌లోని సుశాంత్ లోక ఫేజ్‌లో ఆ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం రాత్రి 9.30 నిమిషాలకు క్రైం బ్రాంచ్ పోలీసులు సమాచారం అందుకున్నారు. ఓ స్కార్పియో ఎస్‌యూవీలో సాయుధ వ్యక్తులు ఉన్నట్లు తెలిసింది. ఆ ఇంటెలిజెన్స్ ఆధారంగా క్రైం బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సువాంత్ లోక్ ఫేజ్‌లో ఉన్న ఓ వ్యాపారి ఇంటి వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. విదేశాల్లో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్ వ్యాపారి నుంచి బెదిరింపుకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అనుమానిత నిందితులను పోలీసులు చుట్టుముట్టారు. లొంగిపోవాలని ఆదేశించారు. కానీ నిందిత వ్యక్తులు విచక్షణారహితంగా ఫైరింగ్ చేశారు. ఆ కాల్పులకు కౌంటర్‌గా పోలీసులు ఫైరింగ్‌కు దిగారు. దీపక్ నందల్ గ్యాంగ్‌కు చెందిన షూటర్లు ఈ కాల్పుల్లో పాల్గొన్నారు. అందరికీ గాయాలు అయినట్లు తెలిసింది. ఓ ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. కానీ నలుగురు మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. అయిదో వ్యక్తి మాత్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు గురుగ్రామ్ పోలీసులు కూడా గాయపడ్డారు. వాళ్లను కూడా ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# ఉత్తరాదిని ముంచెత్తుతున్న భారీ వర్షాలు

## విరిగిపడుతున్న కొండచరియలు

## పెద్దసంఖ్యలో సాధారణ ప్రజలు మృతి



**న్యూఢిల్లీ,జులై 10:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాలకు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కొండ చరియలు విరిగిపడగా పలువురు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. యూపీలోని సంత్ కబీర్ నగర్, కుషినగర్, బులంద్ షహర్, షమ్లీ, ఘజియాబాద్ లలో వర్షాల కారణంగా కొందరు మరణించారు. భారీ వర్షాల ధాటికి నదులు, వాగులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తుండగా కొన్ని ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే 16 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదవ్వగా సూరత్ లో రోడ్లు జలమయమై వాగులను తలపిస్తున్నాయి. మరోవైపు ఉత్తరాఖండ్‌లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే కురిసిన భారీ వర్షాలకు అలకనంద, మందాకిని నదులు పొంగి పొర్లుతుండగా మరోసారి అతిభారీ వర్షాల హెచ్చరికలు రావడంతో అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. రుద్రప్రయాగ్ జిల్లాలో స్కూళ్లను మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్ లో 75 ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమవ్వగా 29 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు వర్షాలు, గాలులకు పాడైనట్లు గుర్తించారు. భారీ వర్షాల నేపథ్యంలో చార్ ధామ్ యాత్రకు అంతరాయం ఏర్పడింది. ఉత్తరకాశి జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో గంగోత్రి హైవే మూసుకుపోయింది. ఉత్తరప్రదేశ్ లోనూ నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఘజియాబాద్, మీరట్, హాపూర్, బులంద్ షహర్, బాఘ్ పత్, ముజఫర్ నగర్, మొరాదాబాద్ జిల్లాల్లో స్కూళ్లకు ముందుగానే సెలవు ప్రకటించారు. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.

11-7Pg6exHMNWJQE_11-7Pg6exHMNWJQE.qxd 10/Jul/26 10:36 PM Page 1



## బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో జగన్ భారీ దోపిడి

**• స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో మాజీ సిఎం జగన్ రాయలసీమ యువతకు ఉపాధి ఇస్తానని భ్రమ కల్పించి భారీ దోపిడీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని పరిశ్రమలకు భూ కేటాయింపుల పేరుతో క్విడ్ ప్రో కో ద్వారా జగన్ కోట్లు దండుకున్నారని ఆరోపించారు. బ్రాహ్మణి స్టీల్స్‌కు 14 వేల ఎకరాల ప్రజల సొత్తు, ప్రభుత్వ భూమిని కారుచౌకగా కట్టబెట్టారని విమర్శించారు. కేటాయించిన భూములను రూ.350 కోట్లకు తాకట్టు పెట్టి భారీ ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. రెడ్ గోల్డ్ ఎంటర్‌ప్రైజెస్, ఆర్ఆర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి జగతి పబ్లికేషన్స్‌కు రూ.44 కోట్లు, ఇందిరా టెలివిజన్‌కు రూ.30 కోట్లు వెళ్లిన విషయం వాస్తవం కాదా అని పట్టాభి ప్రశ్నించారు. జగన్ లూటీకి గుర్తైన 14 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని పట్టాభి వివరించారు. నాడు పరిశ్రమల పేరుతో జగన్ లూటీ చేస్తే.. నేడు పరిశ్రమలను తెచ్చి యువతకు ఉపాధి విప్లవాన్ని తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు. కియాతో ప్రారంభమైన పారిశ్రామిక ప్రగతి.. నేడు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్ వంటి గ్లోబల్ సంస్థల పెట్టుబడులతో కొనసాగుతోందన్నారు. లూటీకి ప్రతీక జగన్ అయితే.. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలకు ప్రతీక చంద్రబాబు అని కొమ్మారెడ్డి పట్టాభి పేర్కొన్నారు.

## విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులకు ప్రాధాన్యం

**• వంద శాతం ఆన్‌లైన్ బిల్లు చెల్లింపులే ఎస్‌పిడిసిఎల్ లక్ష్యం: సిఎండి శివశంకర్**



**తిరుపతి, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడిసిఎల్) పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. డిజిటల్ యుగానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు విద్యుత్ సేవలను మరింత సరళతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో వెబ్‌సైట్ ద్వారా విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపు విధానంతో పాటు అధికారిక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి, వేగవంతమైన, సురక్షితమైన, పారదర్శకమైన చెల్లింపు వ్యవస్థను అమలు చేస్తోంది. ఎపిఎస్‌పిడిసిఎల్ అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్, డైనమిక్ క్యూ ఆర్ కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర), నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించవచ్చు. అంతేకాకుండా మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ వినియోగ వివరాలు, గత బిల్లు చెల్లింపుల చరిత్రను తెలుసుకోవడంతో పాటు కొత్త విద్యుత్ సేవలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా కల్పించబడింది. ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మొత్తం 61.32 లక్షల మంది విద్యుత్ వినియోగదారులకు సంస్థ నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తోంది. ప్రతి నెలా సుమారు రూ.520 కోట్ల విలువైన విద్యుత్ బిల్లులను వినియోగదారులు చెల్లించడం జరుగుతోంది. ప్రస్తుతం మొత్తం బిల్లుల్లో 49.50 శాతం ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ శాతాన్ని దశలవారీగా 100 శాతానికి పెంచడమే సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా సంస్థ పలు చర్యలు చేపడుతోంది. ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాలు (ఇఆర్ఓలు)లో కూడా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం కల్పిస్తోంది. బిల్లుల వసూళ్లలో పారదర్శకతను మరింత పెంపొందించేందుకు, నగదు లావాదేవీలను తగ్గించేందుకు దశలవారీగా బిల్లు వసూళ్ల కేంద్రాలను మూసివేసే ప్రక్రియను అమలు చేస్తోంది.

**వినియోగదారుల్లో చైతన్యం:** 'విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. డిజిటల్ బిల్లు వసూళ్లలో పారదర్శకత పెంపొందించడంతోపాటు వంద శాతం డిజిటల్ చెల్లింపులను అమలు చేయాలని అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశాం. ఈ లక్ష్యంతో దశలవారీగా బిల్లు వసూళ్ల కేంద్రాలను మూసివేసే చర్యలు కొనసాగుతున్నాయి. డిజిటల్ చెల్లింపుల సందర్భంగా గుర్తు తెలియని లింకులు, సందేశాలు లేదా నకిలీ యాప్‌లను నమ్మి మోసపోవద్దు. విద్యుత్ బిల్లులను ఎస్‌పిడిసిఎల్ అధికారిక మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారానే చెల్లించాలని వినియోగదారులను కోరుతున్నాం. సురక్షితమైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవల కోసం వినియోగదారులు ఆన్‌లైన్ చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

## మామిడి రైతుకు ప్రభుత్వం అండ

**• తోతాపురి రైతుకు సబ్సిడీ అందించడంతో అర్హులైన ప్రతి రైతుకు న్యాయం: చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరు, జులై 10 ప్రభాతవార్త:** తోతాపురి మామిడి సాగు చేసి నష్టపోయిన అర్హులైన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల మేరకు సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తోతాపురి మామిడి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు ఉండదని, గ్రామసభలు, క్షేత్రస్థాయి పరిశీలన, గత ఏడాది వివరాలు, రైతుల ధృవీకరణ, పంట ఈకేవైసీ నమోదు వంటి అంశాల ఆధారంగా అర్హులైన రైతులను గుర్తించడం జరుగుతుందన్నారు. మామిడి పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. మామిడి రైతులకు సబ్సిడీ పంపిణీ రాష్ట్ర ప్రభుత్వ విధానాల ప్రకారం జరుగుతుందని, అర్హులైన రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామ స్థాయిలో అధికారులు సమగ్రంగా వివరాలు సేకరించి అర్హులైన జాబితాను సిద్ధం చేస్తారన్నారు. అలాగే అంతర్జాతీయ పరిస్థితులు, ఎగుమతుల మందగమనం, పల్ప్ పరిశ్రమల్లో కొనుగోళ్లు తగ్గిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకునేందుకు ఈ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగిందన్నారు. సిఎం ఆదేశాల మేరకు తోతాపురి కేజీకి రూ.4 కనీస మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో మామిడి గుజ్జు తయారీ, ఎగుమతులకు చిత్తూరు ప్రధాన కేంద్రంగా ఉండటంతో సుమారు 35 వేల రైతు కుటుంబాలు మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నా యన్నారు. తోతాపురి సాగుకు సంబంధించిన సమస్యలను అధ్యయనం చేసి తగిన పరిష్కారాలను సూచించడానికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఐసిఎఆర్ నియమించిన నిపుణుల బృందం శుక్రవారం జిల్లాలో పర్యటిస్తోందన్నారు.




## ప్రశ్న రావణ్‌పై ఉపా కేసు ఉపసంహరించాలి

**• సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు నేతలు డిమాండ్**

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశ్న యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు ప్రశ్న రావణ్‌పై మోపిన ఉపా చట్టం కేసు తక్షణమే ఉపసంహరించాలని సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అంతం చేసే ప్రయత్నం జరుగుతోందని, ప్రశ్నించే వారిపైన, విమర్శించే వారిపైన కేసులు మోపుతూ కూటమి ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోందని, ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా అనేక పరిణామాలు జరగడంపై సమావేశంలో విపక్షాల నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యల్ని పక్కదారి పట్టించేందుకుగానే ప్రశ్న రావణ్‌పై అక్రమ కేసులు మోపి, జైలుకు పంపారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో వామపక్ష, వైసిపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు, రిటైర్డ్ ఐఎఎస్, ఐపిఎస్‌లు, ప్రజాసంఘాలు, పౌర హక్కుల నేతలు, జర్నలిస్టులు, యువజన, విద్యార్థి, మహిళా సంఘాలు, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున హాజరై ముక్తకంఠంతో ప్రశ్న రావణ్‌పై ఉపా చట్టం, రాజద్రోహం కేసులు మోపడాన్ని తప్పుపట్టారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేలా కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతోందని నేతలు ధ్వజమెత్తారు.

రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వందలాదిగా ఉన్న యూట్యూబర్ల వాక్ స్వాతంత్రానికి, భావజాలానికి భంగం కలిగేలా పాలకులు వ్యవహరించడం దుర్మార్గమని తప్పుపట్టారు. ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలనేదే తమ అభిమతమని స్పష్టం చేశారు. ఎవరైనా మితిమీరి వ్యవహరిస్తే చట్టాలు ద్వారానే ఎదుర్కోవాలని సూచించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రశ్న రావణ్‌పై ఉపా కేసు నమోదుతో భవిష్యత్తులో మరిన్ని కేసులు నమోదయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రశ్న రావణ్‌పై పెట్టిన ఉపా చట్టం కేసు ఉద్దేశ్యం పూర్వకంగాను, కావాలనే రావణ్‌ను జైలుకు పంపాలనే పెట్టిన కేసేనని తేల్చిచెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ ప్రజలను డైవర్షన్ చేసేందుకు రావణ్‌పై రాజకీయ కుట్రలకు పాల్పడ్డారని, తక్షణమే ఉపా కేసు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ప్రసంగాన్నే ప్రశ్న రావణ్ అనుకరించారనీ, కానీ పవన్‌లా ప్రశ్న రావణ్ చెప్పు చూపించలేదన్నారు. దీంతో ముందస్తుగా పవన్‌పైనే కేసు పెట్టాలన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రశ్న రావణ్‌పై ఉపా చట్టం కేసు నమోదు అన్యాయం, అక్రమం, దారుణమని ఖండించారు. ఈ కేసు ముగిసేవరకు వైసిపి పక్షాన ప్రశ్న రావణ్‌కు అండగా నిలుస్తామని, విపక్షాలు చేసే ఉద్యమంలో భాగస్వాములవుతామని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షోపన్యాసం ప్రశ్న రావణ్‌పై పెట్టిన ఉపా చట్టాన్ని ఈ నెల 17వ తేదీలోపు ఉపసంహరించుకోకపోతే ఆ తదుపరి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు ప్రసాద్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బి.రామకృష్ణ, సిపిఐ(ఎంఎల్) ఎంఎల్ లిబరేషన్ నాయకులు డి.హరినాథ్, ఎస్‌యుసిఐ నాయకులు అమర్‌నాథ్, ఎంసిపిఐ(యు) నాయకులు ఖాదర్ భాషా, పిసిసి ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, జర్నలిస్టులు డానీ, అమరయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ సిఐ సాల్మన్‌రాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి శంకర్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అధ్యక్షులు పి.చంద్రానాయక్, రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చయ్య ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవానీ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, తాటిపాక మధు, విసికె పార్టీ నాయకులు వెంకట్రాముడు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.రవీంద్రనాథ్, సిహెచ్. వెంకటసుబ్బయ్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి వలరాజు, బందెల నాసర్‌జీ, ఉపాధ్యక్షులు సాయి, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్‌కె సుభాని, నాయకులు లంకా గోవిందరాజులు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఎపి మహిళా సమాఖ్య కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నాయకులు ఓర్సు భారతీ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, నాయకులు బి.రాయప్ప, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అఫ్సర్ తదితరులు హాజరయ్యారు.

## 'రావణ్‌కు ఏ విధంగా జగన్ మద్దతిస్తున్నారు'



**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశద్రోహానికి పాల్పడిన రావణ్‌కు మాజీ సిఎం జగన్ ఏ విధంగా మద్దతు ఇస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, దేశద్రోహ శక్తుల తరఫున వాదనలు వినిపించడంపై ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. రాజ్యాంగం, చట్టం, దేవతలపై కనీస గౌరవం లేకుండా మాట్లాడే వారిని వైసిపి సమర్థించడం సభ్యసమాజం తలదించుకునే చర్యగా ఆయన అభివర్ణించారు. కులాల, ప్రాంతాల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించి సమాజాన్ని ఇబ్బంది పెట్టేలా వైసిపి వ్యవహరిస్తోందని ఆరోపించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులకు నెలనెలా ముడుపులిచ్చి, ప్రజాప్రభుత్వంపై బురదజల్లేలా సంఘ విద్రోహ శక్తులను తయారు చేస్తున్నారంటూ వైసిపి నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు వారు రాక్షసుల్లా ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని విధ్వంసానికి ప్లాన్ గీసి, తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆరోపించారు.

## తిరుమల సమాచారం



## మళ్లీ కొండ కిటకిట

**• వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు**

**తిరుమల, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వారాంతం... వరుససెలవుల నేపథ్యంలో శుక్రవారం ఉదయానికి తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వరుసగా రెండవ శనివారం, ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. గత మూడురోజులు నుండి కొనసాగుతున్న ఈ రద్దీ శుక్రవారం కూడా యధావిధిగా ఉంది. సాయంత్రానికి భక్తులు వెలుపల క్యూలైన్లలో ఐదుకిలోమీటర్లు వరకు బారులు తీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి మధ్యాహ్నానికి 24గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు 45వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేల మంది భక్తులు అర్ధరాత్రి వరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. గురువారం రాత్రి వరకు 70,141మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామాన్యభక్తులు అవస్థలు వర్ణనాతీతం. 'ఏడుకొండలవాడా... ఆపదమొక్కుల వాడ అనాథరక్షకా' గోవింద అంటూ తిరుమలకు చేరుకునే సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో గదుల కోసం నిరీక్షణ తప్పడం లేదు.

## శివయ్య సేవలో కేంద్ర మంత్రి జితిన్ రామ్



**శ్రీకాళహస్తి, జులై 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శుక్రవారం కేంద్ర సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితిన్‌రామ్ మాంఝి పూజలు జరిపించుకున్నారు. కేంద్ర మంత్రికి ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అంతరాలయ దర్శనం చేసుకున్న ఆయన ఆలయ ప్రాశస్త్యం గురించి వవేదపండితులను అడిగి తెలుసుకున్నారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లను ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు సి.నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ సుబ్రమణ్యం, తహశీల్దార్ టివి సుబ్రమణ్యం, సహాయ తహశీల్దార్ అనిల్ కుమార్‌లు పర్యవేక్షించారు.

## కొండపై కష్టాలకు చెక్ ఎప్పుడు?

### అలిపిరి వద్ద ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు 'బ్రేక్' పడిందా!

**• తిరుమల శ్రీవారి భక్తుల్లోనూ వీడని సందేహాలు**





**తిరుమల, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆపద మొక్కులవాడు... అనాథ రక్షకుడు శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజు రోజుకూ రెట్టింపవుతున్న నేపథ్యంలో కొండపై దర్శనాలతో బాటు వసతి సౌకర్యం గగనంగా మారింది. రోజువారీగా 40వేల మంది భక్తులు పెరిగితేనే తిరుమలలో వసతి దొరకడం క్లిష్టసమస్య. ఈ నేపథ్యంలో దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు కొండపై కష్టాలు తొలగించి తిరుపతి అలిపిరి వద్ద ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటుచేయాలని ఏడాదిన్నర క్రిందటే ప్రతిపాదనలు సిద్ధమైనా... టిటిడి పాలక మండలి ఆమోదించినా ఇప్పటికీ కార్యరూపం దాల్చ లేదు. ఇందుకోసం అలిపిరికి సమీపంలోని ఎస్వీ శిల్ప కళాశాల స్థలంతోబాటు పరిసరాలను ఎంపికచేశారు. ఈ స్థలంలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటుతో కొండపై భక్తుల కష్టాలకు కొంత వరకు చెక్‌పెట్టవచ్చని భావించారు. అయితే ఈ ప్రతిపాదనలు వెనుక స్థల గ్రహణం పట్టిందనేది టిటిడి వర్గాల్లో దుమారం. ఈ సమయంలో కొండకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. సాధారణరోజుల్లోనూ 90వేలమంది వరకు భక్తులు వస్తుండగా వారాంతం, వరుస సెలవులు, ప్రత్యేక పర్వదినాల్లో 1.50లక్షలమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటం తెలిసిందే. వచ్చిన భక్తులకు దేవుని దర్శనం సకాలంలో చేయించే మాట ఎలా ఉన్నా కనీసం ఉండటానికి గది కూడా దొరకదంటే ఆశ్చర్యంలేదు. ఆలయం వెలుపల కిలో మీటర్లు బారులు తీరుతున్న సామాన్యభక్తులకు తాగు నీరు, అన్నప్రసాదాలు కూడా అందకపోవడం మరో విశేషం. తిరుమలకొండపై రద్దీని నియంత్రించేం దుకు వీలుగా తిరుపతి అలిపిరిలోనే బేస్‌క్యాంప్ ఏర్పాటు చేయాలనేది టిటిడి అధికారుల ఆలోచన. ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌తో యాత్రికులను అలిపిరిలోనే బసచేసేలా చర్యలు తీసుకునే వీలుకలుగుతుంది. అయితే ఇలా ఇప్పటికీ ఈ పనులకు కార్యాచరణ అమలుకాలేదు.

**తిరుమల విజన్ 2047 అమలు ఇలాగేనా!?:** తిరుమల విజన్ 2047 అమలు చేయడంలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు వసతి, దర్శన సదుపాయాలు మరింత సులభం చేయడానికి అలిపిరి వద్ద బేస్‌క్యాంపు (ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్)ఏర్పాటుకు సుమారు 15 హెక్టార్ల విస్తీర్ణం స్థలం ఎంపిక చేసింది. ఈ స్థలంలో ప్రస్తుతం శిల్పకళాశాల నడుస్తుండటంతో దాన్ని మరోచోటికి తరలించి కాలుష్యం కూడా ఉండదని భావించారు. అయితే ఈ పనులకు ఇప్పటికీ అడుగడుగునా గ్రహణం పట్టింది. ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటైతే అలిపిరి వద్దే భక్తులకు వసతి సౌకర్యంతో బాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు జారీచేసే కౌంటర్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు అన్ని సమకూర్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కూడా సూచనప్రాయంగా అంగీకరించారు. లక్షమంది వరకు తిరుమలకు భక్తులు వస్తుండటంతో ఉన్న వసతి, దర్శనం కష్టంగా మారింది. విపరీతమైన రద్దీతో శ్రీవారి దర్శనానికి 24 గంటల నుండి 30గంటల సమయం కూడా పడుతోంది. రద్దీకి అనుగుణంగా టిటిడి కొన్ని ప్రత్యామ్నాయ చర్యలు, నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందనే భక్తుల సూచనలతో అలిపిరిలోనే టౌన్‌షిప్‌కు మార్గం అన్వేషించారు. తిరుపతి అలిపిరిలో బేస్‌క్యాంపు ఏర్పాటు చేయడం వల్ల వసతి, దర్శన కౌంటర్లు అందుబాటులోకి తీసుకువస్తే సుమారు 30వేల మంది వరకు భక్తులు ఈ క్యాంప్‌లోనే ఉండేందుకు వీలుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అవసరమైన మౌలిక వసతులకు టిటిడికి అనుమతులు ఇచ్చింది. కొండపై రద్దీని నియంత్రించేందుకు వీలుగా అలిపిరిలో బేస్ క్యాంపు అవసరాన్ని గుర్తించారు. అలిపిరి పాత చెక్ పోస్టు ప్రాంతంలో సమీప స్థలాలను కలుపుకుని ఇందుకు శ్రీకారం చుట్టాలనేది ఆలోచన.

**టౌన్‌షిప్‌తోనే యాత్రికులకు సకల సౌకర్యాలు:** అలిపిరి వద్ద టౌన్‌షిప్ ఏర్పాటుచేస్తే తిరుమలకొండపై కష్టాలు తప్పినట్లే. ప్రస్తుతం తిరుమలలో 7,700 గదులు, వెయ్యికిపైగా మఠాల్లోని గదులు, ఐదు యాత్రికుల వసతి సముదాయాల్లో 10వేల వరకు లాకర్లు సదుపాయం ఉన్నాయి. 50వేల మంది వరకు భక్తులకు వసతి పొందుతున్నారు. భక్తులు కొండకు చేరు కున్నా ఆరుబయట, ఖాళీస్థలాల్లో, ఉద్యానవనాల్లో విశ్రాంతి తీసుకోవడం, తలదాచుకోవడం జరుగుతుంది. తిరుపతికి చేరుకునే ప్రైవేటు వాహనాలు, యాత్రికుల వాహనాలను అలిపిరి బేస్‌క్యాంపుకు అనుసంధానం చేసి, ఇక్కడ వసతి కల్పించడం వల్ల శేషాచలం అడవిలో కొలువైన తిరుమ లకు వాహనాల కాలుష్యం నుండి రక్షణతోబాటు, పర్యావరణ పరిరక్షణకు సులభమవుతుంది. ఇంటి గ్రేటెడ్ టౌన్‌షిప్‌లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రణాళి కలు రూపొందించి ఆమోదించడంతో టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సి ఉంది.

## తిరుపతిలో డ్రీమ్ చేజర్ ప్రొడక్షన్ చిత్రం



**తిరుపతి, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో సినిమాల షూటింగ్ మొదలైంది. యువ నటుడు, దర్శకుడు తిలక్ రాయల్ దర్శకత్వంలో డ్రీమ్ చేజర్ ప్రొడక్షన్ నం.1 బ్యానర్‌పై రూపొందుతున్న నూతన చిత్రం శుక్రవారం ఉదయం తిరుపతి కోనేటికట్ట వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ముహూర్త కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి సినీ నిర్మాత ఎన్.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టారు. బిజెపి నాయకుడు నవీన్ కుమార్‌రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, రాయలసీమ రంగస్థలి అధ్యక్షుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి తొలి షాట్‌కు 'యాక్షన్' చెప్పి చిత్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఈ చిత్రంలో తిలక్ రాయల్, లక్ష్మి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, భూషణమణి, రేణుక, రుహిక అర్జున్, గగన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సహ దర్శకులుగా శ్రీనివాస్ విక్రమ్, రామేశ్వరం, అనిల్, సినిమాటోగ్రాఫర్‌గా భరత్, అసిస్టెంట్ డైరెక్టర్లుగా మాధురి, విష్ణు, షణ్ముగన్, మహేష్, నితీష్, విజయ్, ధనుష్ పనిచేస్తున్నారు. లైటింగ్ విభాగాన్ని కిరణ్, కార్తీక్, ఫైట్ మాస్టర్‌గా నవదీప్, సంగీత దర్శకుడిగా వివాన్ సూర్య, గేయ రచయితలుగా దినకర్, రవితేజ వ్యవహరిస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో చిత్ర ప్రారంభం జరగడం శుభసూచకమని, ఈ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. నటుడు, దర్శకుడు తిలక్ రాయల్ మాట్లాడుతూ, చిత్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో, పూర్తి నిబద్ధతతో చిత్రాన్ని రూపొందిస్తున్నామని, ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే చిత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ డాక్టర్ జిఎస్ ప్రసాద్, శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పగడాల మురళి, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

**• నిందితులు ఒడిశా, తమిళనాడు వాసులు**

**కుప్పం, జులై 10 ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ పార్థసారథి పేర్కొన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాలతో తాను, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, అర్బన్ ఎస్సైలు బాబు, రామకృష్ణ కలిసి కుప్పం పట్టణం రైల్వే స్టేషన్ ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా నలుగురు యువకులు కుప్పం రైల్వేస్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా కన్పించారన్నారు. వీరిని విచారించగా వీరి నుంచి ఆరు కిలోల గంజాయి లభ్యమైందన్నారు. పట్టుబడిన నిందితుల్లో ఒడిషా రాష్ట్రంకు చెందిన అలోక్ డిగల్ (20) సాయి డిగల్ (22), తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన మౌలా (32), ప్రదీప్ (23) ఉన్నారన్నారు.
నిందితులనుంచి గంజాయితోపాటు ఓ మోటారు సైకిల్‌ను సైతం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

### సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి రంగాలలో

## భారత్ పరుగులు

**• 'ఐసర్' వార్షికోత్సవంలో పలువురు వక్తలు**



**శ్రీకాళహస్తి, జులై 10 ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలుగా సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి రంగాలలో దేశం పరుగులు తీస్తుందని కేంద్ర రక్షణ పరిశోధన శాఖాదికారి డాక్టర్ జి.సతీష్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి సమీపంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్) ఏడవ స్నాతకోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేశించి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఐఐటి, ఐసర్ ఒకేచోట ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండటం గర్వకారణం అన్నారు. దీని సాధనకు కృషి చేసిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనీయుడన్నారు. రక్షణ శాఖ భారత ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అత్యధిక యుద్ధవిమానాలు, రాడార్లు ఇతర రక్షణ సాంకేతికాలను అభివృద్ధిలో ప్రపంచంలోనే భారత దేశం ముందంజలో ఉందన్నారు. ఐసర్‌లో చదివిన విద్యార్థులు మంచి భవిష్యత్తుకు వెళ్ళాలి. తమ పరిశోధనల ఫలితాలను దేశ రక్షణకు ఉపయోగపడాలన్నారు. స్నాతకోత్సవంలో అండర్ గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ మాస్టర్స్, డాక్టోరల్ ప్రోగ్రామ్‌లలో మొత్తం 214మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఐఐఎస్ఇఆర్ తిరుపతి, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ హరి ఎస్. భర్తియా స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ఐఐఎస్ఇఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతను భట్టాచార్య, రాష్ట్ర ప్రభుత్వ డి.ఎస్.టి కార్యదర్శి హెచ్ పురుషోత్తం, ఐఐటి తిరుపతి డైరెక్టర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ పాల్గొని, పట్టభద్రులను అభినందించారు.

11-7Pg7exHMNWJQE_11-7Pg7exHMNWJQE.qxd 10/Jul/26 11:50 PM Page 1



## తండ్రి, సవతి తల్లి హత్య కేసులో కొడుకుకు జీవిత ఖైదు

**విజయనగరం, జులై 10 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా, బొండపల్లి పోలీసు స్టేషన్‌లో 2024 సంవత్సరంలో నమోదైన హత్య కేసులో నిందితుడు బొండపల్లి గ్రామం ఎస్.సి.కాలనీకి చెందిన దోల లక్ష్మణరావు (23)కు జీవిత ఖైదు, రూ.2000లు జరిమానా విధిస్తూ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.బబిత తీర్పునిచ్చారు. దోల లక్ష్మణరావు తల్లి తన చిన్నతనంలోనే చనిపోగా అతని తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. సవతి తల్లి, తండ్రి నిందితుడిని ఎందుకు పనికిరావని, ఇంట్లో నుండి వెళ్లిపొమ్మని నిత్యం హేళన చేసేవారు. దీన్ని భరించలేని నిందితుడు దోల లక్ష్మణరావు (23) 2024 ఫిబ్రవరి 23న కత్తితో తల్లిదండ్రులను నరికి చంపేశాడు. బొండపల్లి వీఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి గజపతినగరం ఎస్ఐ కె.లక్ష్మణరావు కేసు నమోదు చేయగా, అప్పటి గజపతినగరం సిఐ ఎస్.వి.ప్రభాకరరావు విచారణ చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, సమగ్రవంతంగా దర్యాప్తు పూర్తి చేసారు. అనంతరం సిఐ జి.ఎ.వి.రమణ నిందితుడిపై న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. కేసులో ప్రాసిక్యూషన్ విజయవంతంగా పూర్తి చేసి, న్యాయస్థానంలో సాక్ష్యాలను ప్రవేశ పెట్టడం, నేరం రుజువు కావడంతో నిందితుడు దోల లక్ష్మణరావు (23)కు జీవిత ఖైదు, రూ.2000 జరిమానా విధిస్తూ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.బబిత తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కేసులో నిందితుడు శిక్షింపబడే విధంగా వర్కులు చేపట్టిన పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం పోలీసుల తరుపున వాదనలను వినిపించగా, అప్పటి గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ, కోర్టు కానిస్టేబుల్ బి.రవి కుమార్, సి.ఎం.ఎస్. ఎఎస్ఐ పి.మల్లేశ్వరరావుల క్రియాశీలకంగా పని చేసారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించారు.

## తెనాలిలో భార్యను చంపిన భర్త

**తెనాలి, జులై 10 ప్రభాతవార్త:** అక్రమ సంబంధం అనుమానంతో భార్యను భర్త కత్తితో నరికి చంపేశాడు. పోలీసుల కథనం ప్రకారం, అంగలకుదురు పరిధిలోని శ్రీనగర్ కాలనీలో నివసిస్తున్న నరేంద్రబాబు అలియాస్ నాని అనే వ్యక్తి తన భార్య సంధ్యారాణిపై అనుమానంతో గొడవపడ్డాడు. గొడవ తీవ్రమవడంతో కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ఆమెను అక్కడికక్కడే చంపాడు. మృతురాలిది నూజండ్లకు చెందిన మన్నే సంధ్యారాణిగా గుర్తించారు. నిందితుడు నరేంద్రబాబు తెనాలికి చెందినవాడు. వీరికి వివాహమై 10 ఏళ్ల అవుతుంది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. హత్య చేసిన తర్వాత నిందితుడు మృతురాలి జుట్టును కూడా కత్తిరించాడు. అనంతరం ఇంటికి బయట నుంచి గడియ పెట్టి నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాడిన కత్తితో సహా లొంగిపోయాడు. సమాచారం అందుకున్న తెనాలి రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

## చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్



**తిరుమల, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో యాత్రికుల ముసుగులో నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్దనుండి రూ.60వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఇటీవల చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈనెల 6వతేదీ జార్ఖండ్ కు చెందిన ఒక భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థమై తిరుమలకు వచ్చాడు. తిరుమలలోని ఎఎన్‌సి గది 414నిలో బస చేసి గదికి తాళం వేసి శ్రీవారి దర్శనానికి వెళ్ళారు. తిరిగి వచ్చే లోపు గదిచ కిటికీ ద్వారా ప్రవేశించి సుమారు 95వేల రూపాయలు నగదు చోరీ చేశారు. దీనిపై బాధితుడు తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. సాంకేతిక ఆధారాల ద్వారా ముద్దాయిని గుర్తించారు. తిరుపతి రూరల్ మండలానికి చెందిన ఉప్పు గోవర్ధన్ (25) రెండు నెలల క్రితం తిరుమలలో శానిటేషన్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ దొంగతనానికి పాల్పడ్డాడు, ఇతడు గతంలో కూడా పలు దొంగతనం కేసులలో అరెస్టై విచారణ ఎదుర్కొంటున్నాడు. శ్రీవారి భక్తులు తాము తీసుకున్న వసతి గదుల నందు విలువైన వస్తువులు ఉంచి వెళ్ళవద్దని, గదులు, విడిచి వెళ్లే సమయంలో తలుపులు, కిటికీలు సక్రమంగా తాళం వేసి వెళ్ళాలని కోరారు. విలువైన నగదు, ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను నిరక్ష్యంగా ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## విజయవాడలో గంజాయి పట్టివేత, ముగ్గురు అరెస్టు

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పట్టుకున్నారు. రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి పట్టుకున్నారు. విజయవాడలో ఈగల్, జీఆర్పీ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో 31.5 కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

## దుర్గమ్మ దర్శనానికి వెల్లువెత్తిన భక్తజనం



**ఇంద్రకీలాద్రి, జులై 10 ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దర్శనానికి శుక్రవారం భక్తులు వెల్లువలా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం సహాయ కమిషనర్ రంగారావు క్యూలైన్ల నిర్వహణను క్యూలైన్లను స్వయంగా పర్యవేక్షించారు. శుక్రవారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సాధారణ భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 30 గంటల వరకు అంతరాయ దర్శనం నిలిపివేశారు. అలాగే, ఇదే సమయంలో వీఐపీ దర్శనాలు అన్నీ కూడా పూర్తిగా నిలిపివేసి సామాన్య భక్తులకు పెద్ద పీట వేశారు.



**దుర్గమ్మ సేవలో హోం మంత్రి అనిత:** దుర్గమ్మని శుక్రవారం హోం మంత్రి అనిత దర్శించు కున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రంగారావు, ధర్మకర్తలు మండల సభ్యులు బడేటి ధర్మరావు మంత్రికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు.

**27 నుండి శాకంబరి ఉత్సవాలు:** ఆలయంలో 27 నుండి 29 వరకు శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మ శాకంబరి మాతగా దర్శనమిస్తారని ఆలయంలోని మూలవర్లతో పాటు ఉపాలయాల్లో కూడా శాకంబరి అలంకరణ నిర్వహిస్తామన్నారు. సకల లోకాలు సుఖసంతోషాలతో వర్ధిల్లటానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి, ఆకలి దప్పుల బాధలు రాకుండా శ్రీ అమ్మవారిని భక్తులు ప్రార్థిస్తారని తెలిపారు.

**15 నుండి ఆషాఢమాస ఉత్సవాలు:** దుర్గమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ ఆషాఢమాసంలో భక్తులు ఆరాధించే ఆషాఢమాస ఉత్సవాలు ఈనెల 15 నుండి ఆగస్టు 12 వరకు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శ్రీ అమ్మవారికి ఆషాఢమాస సారెను పలు భక్తబృందాలు అందిస్తాయని, ఆషాఢమాస ఉత్సవాల్లో భక్తులు పాల్గొనాలన్నారు.

# గోదావరి వరదలకు సన్నద్ధం

- రుద్రమకోటలో ఎస్‌డిఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్
- ప్రాణరక్షణ చర్యలపై ప్రత్యక్ష విన్యాసాలు
- వరద ప్రభావిత మండలాల్లో అప్రమత్తతకు అధికారుల పిలుపు



**ఏలూరు, జులై 10 ప్రభాతవార్త బ్యూరో:** వర్షాకాలం నేపథ్యంలో గోదావరి నదికి వరదలు వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఏలూరు జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నాహాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా వేలేరుపాడు మండలం రుద్రమకోట గ్రామంలోని గోదావరి నది తీరంలో శుక్రవారం ఎపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్‌ఎఫ్), జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. వరదల సమయంలో ప్రాణనష్టం జరగకుండా వేగంగా స్పందించడం, నీటిలో చిక్కుకున్న వారిని సురక్షితంగా రక్షించడం, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి అత్యవసర పరిస్థితులను ఈ మాక్ డ్రిల్‌లో ప్రతిరూపంగా ప్రదర్శించారు. పడవలు, లైఫ్ జాకెట్లు, రెస్క్యూ తాళ్లు, ఇతర ఆధునిక పరికరాలను ఉపయోగించి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ప్రత్యక్ష విన్యాసాలు చేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చాయి. ఈ కార్యక్రమాన్ని వేలేరుపాడు తహసీల్దార్ శ్రీనివాసరావు, కుక్కునూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాల సురేష్ బాబు, వేలేరుపాడు ఎస్ఐ నవీన్ కుమార్ పర్యవేక్షించారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఎస్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక బృందాలు పాల్గొని వరదల సమయంలో చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

**గోదావరి పరివాహక గ్రామాలపై ప్రత్యేక దృష్టి:** ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల గోదావరి పరివాహక గ్రామాలు వరదల ప్రభావానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎగువ ప్రాంతాల్లో కురిసే భారీ వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం పెరిగితే ఈ ప్రాంతాల్లో అప్రమత్త చర్యలు అత్యంత కీలకంగా మారుతాయి. ఈ నేపథ్యంలో ముందస్తు సన్నాహాల్లో భాగంగానే మాక్ డ్రిల్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:** వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అధికారుల హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు సూచించారు. వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని, విద్యుత్ తీగలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామస్థులు స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

**సమన్వయమే విజయానికి మూలం:** పోలీసు, రెవెన్యూ, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఇతర శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే విపత్తుల సమయంలో ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. మాక్ డ్రిల్ ద్వారా సిబ్బందిలో అత్యవసర స్పందన సామర్థ్యం పెరగడంతో పాటు, విపత్తు నిర్వహణపై మరింత స్పష్టమైన అవగాహన ఏర్పడిందని పేర్కొన్నారు. వర్షాకాలం మొత్తం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, అవసరమైతే తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని అధికారులు వెల్లడించారు.

# స్వల్పకాలిక పంటలే సాగుచేయాలి

- ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాలు తక్కువే
- రైతులకు పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన



**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో:** ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షపాతం, దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతులు ముందస్తు సన్నద్ధతతో వ్యవసాయాన్ని చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లకుండా ఉలవలు, పెసలు, సజ్జలు లాంటి స్వల్పకాలిక పంటలు రైతులు వేసుకోవాలని, చెరువులు, చెక్ డ్యాములోని నీటిని వినియోగించుకుని పంట ఎండబెట్టకుండా ఉండేందుకు రెండు, మూడు రక్షకతడులను ఇవ్వాలని, రిస్క్ తగ్గించుకొనే పంటలు, పండ్ల తోటల సాగుకు రైతులు చొరవ చూపాలని శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. శుక్రవారం అనంతపురంలోని అక్సియన్ ఫ్రాటర్నా ఏకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అనంతపురం ప్రాంతంపై ఎల్‌నినో ప్రభావం' అంశంపై శుక్రవారం ఒకరోజు సదస్సులో ఈ మేరకు పలు సూచనలు చేశారు. ఆ డా. బండి వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్, ఐసిఎఆర్–క్రిడా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఎల్‌నినో ప్రభావం రుతుపవనాల అనంతరం కూడా కొనసాగవచ్చని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వాతావరణ మార్పులకు అనుగుణమైన పంటల సాగు విధానాలను అనుసరించాలని, ప్రభుత్వం సకాలంలో తగినచర్యలు చేపట్టాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా దీర్ఘకాల, మధ్యకాల, స్వల్పకాల పంటలను సమన్వయంతో సాగు చేయాలని సదస్సు సిఫార్సు చేసింది. విత్తనాలు ఆలస్యమైతే ఉలవలు, పెసలు, మినుములు, చిరుధాన్యాలు వంటి కరువు తట్టుకునే పంటలను సాగు చేయాలని నిపుణులు సూచించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం (ఏఆర్‌ఎస్), రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం. విజయ్ శంకర్ బాబు, ఎఫ్ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లారెడ్డి, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం పండ్ల తోటల శాస్త్రవేత్త తిరుపతి రెడ్డి, బెంగళూరు ఐఐఎస్‌ఇ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఎన్.హెచ్. రవీంద్రనాథ్, ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ డీన్ డా. టి.యలమందారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సాల్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డా. బి.ఎస్. సుష్మ (ఐఐఎస్‌సి), డా. ఎం.విజయ్ శంకర్‌బాబు, డా. జి.నారాయణస్వామి, డా. సి.రాధాకుమారి (ఏఆర్‌ఎస్, రేకులకుంట), రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సిఇఒ భానుజా, డా. చంద్రాయుడు (కెవికె, కళ్యాణదుర్గం), డా. హెచ్.ఎస్. నాయక్ (ఎల్‌ఆర్‌ఎస్, సిద్ధరాంపురం), నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనూరాధ, జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, ఎపిఎంఐపి, రైతు సాధికార సంస్థ, డబ్ల్యూఎంఎ, ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్ సెక్యూరిటీ, సేక్రీస్, సిసిడి, రెడ్స్, జన జాగృతి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూడు ఎక్సలెన్సీ సెంటర్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం

- సిఎం చంద్రబాబు నాయుడు, సహచర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డిఎస్‌బివి స్వామి

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** సాంఘిక సంక్షేమ ఆధ్వర్యంలో మూడు ఎక్సలెన్సీ సెంటర్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సహచర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా మధురవాడ, గుంటూరు జిల్లా తాడికొండ, తిరుపతి జిల్లా కోటలో ఎక్సలెన్సీ సెంటర్లు ఈ విద్యా సంవత్సరం నుంచే ఏర్పాటు చేయనున్నాం. ఎక్సలెన్సీ సెంటర్లలో విద్యార్థులకు ఇంటర్ తో పాటు ఐఐటీ, నీట్, జేఈఈకి ఉచిత శిక్షణ అందిస్తాం. ఒక్కో ఎక్సలెన్సీ సెంటర్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఎంపీసీ, బైపీసీలకు 150 మంది చొప్పున ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 300 మందికి ప్రవేశం కల్పిస్తాం. ప్రవేశాల్లో బాలికలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. ఈ ఎక్సలెన్సీ సెంటర్ల నిర్వహణకు టెండర్లు పిలిచి అర్హత కలిగిన వారికి అప్పగిస్తాం. పర్యవేక్షణ మాత్రం ప్రభుత్వానిదే. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ఎక్సలెన్సీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని అందుకను గుణంగా పేద విద్యార్థులకు కార్పొరేట్‌కి దీటుగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్న ప్రజా ప్రతినిధులు

- నేతలకే మొదట కౌన్సెలింగ్ ఇవ్వాలని ఎస్పీని కోరా
- రిజర్వేషన్ పోరాట సమితి నేతల బిసి నాగరాజు ఆవేదన



**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో:** ప్రజా ప్రతినిధులే వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని, రౌడీలను పెంచి పోషించే ప్రజా ప్రతినిధులకు మొదట కౌన్సెలింగ్ ఇవ్వాలని అనంతపురం జిల్లా ఎస్పీని కలిసి కోరినట్లు రిజర్వేషన్ పోరాట సమితి నేతల బిసి నాగరాజు డిమాండ్ చేశారు. ఇష్టాను సారం తిట్టుకునే నాయకులకే ఎమ్మెల్యేలు, ఎంపి టికెట్లను, ప్రధాన పార్టీల నేతలు చంద్రబాబు, జగన్ ఇస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. నేతలు ఇష్టాను సారం నోటికి వచ్చినట్లు మాట్లాడే వారి ప్రెస్‌మీట్లను మీడియా బాయ్‌కాట్ చేయాలని సమాజానికి నష్టం చేకూర్చే విధంగా ప్రజా ప్రతినిధులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆ భాషను సోషల్ మీడియా యదావిధిగా ప్రసారం చేస్తే సమాజానికి నష్టం చేసిన వారు అవుతారని ఈ విషయంలో సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలని బిసి నాగరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చిన తర్వాత అక్కడే విలేకర్లతో మాట్లాడారు. తాడిపత్రి మొదలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజా ప్రతినిధులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిజిఆర్ఎస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధతో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గం పరిధిలోని మాచవరం బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈకార్యక్రమం లో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, జేసి ఇలక్కియా ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా రెవెన్యూ సేవలు, ప్రభుత్వ పథకాలు, ఉపాధి కల్పన, పోలీస్ శాఖకు సంబంధించి మొత్తం 61 అర్జీలు రాగా వాటిని వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో ఇప్పటికే ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించామని, ఇప్పుడు విజయవాడ తూర్పు నియోజకవర్గంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నాణ్యమైన పరిష్కారం చూపిస్తున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకు ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ జులై నెలలో విజయవాడ తూర్పు నియోజకవర్గంలో నాలుగుచోట్ల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణలో భాగంగా గత వారం ఆలోనగర్‌లో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించామని వాటిలో చాలా వరకు పరిష్కారమైనట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం చొరవతో సూపర్ స్ట్రక్చర్ నుండి వందలాది కుటుంబాలకు ఊరట లభించిందన్నారు. మాచవరం జాగీర్దార్ పేరుతో 22ఏలో ఉన్న దాదాపు 80 ఎకరాల భూ సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కారం లభిస్తుండటం పట్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## తొలి మోడల్ పుష్కర గ్రామంగా తీపర్రు

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 10 ప్రభాతవార్త:** రాబోయే 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని తదేకం ఫౌండేషన్ సహకారంతో నిడదవోలు నియోజకవర్గంలోని 'తీపర్రు' గ్రామాన్ని ఆదర్శ పుష్కర గ్రామంగా, స్థానిక ఘాట్‌ను మోడల్ ఘాట్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తీపర్రు మోడల్ విలేజ్ పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేసే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అదే విధంగా గోదావరి తీరంలో ప్రతి గ్రామంలో ఈ తరహా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 'మా గోదావరి సంక్రాంతి2027' పేరిట రానున్న జనవరి నాటికి తీపర్రు నమూనాతో ముక్కామల, ముక్తేశ్వరం, కుండలీశ్వరం, కొవ్వూరు తదితర గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయనున్నామన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఏ ఘాట్‌లో స్నానం చేసినా అదే పుణ్య ఫలం లభిస్తుందని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పుష్కరాలకు ముందే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరం సంకల్పం 'స్వచ్ఛ గోదావరి పవిత్ర పుష్కరాలు'ను క్షేత్రస్థాయిలో నిజం చేసే ఆదర్శ గ్రామంగా తీపర్రును నిలుపుతామని స్పష్టం చేశారు. మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షకు అనుగుణంగా తీపర్రు ఘాట్‌ను మోడల్ ఘాట్‌గా ఎలా సిద్ధం చేయాలి? అలాగే 'నీరి' అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ సహకారంతో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత, కాలుష్య రహిత ప్రాంతంగా ఎలా మార్చాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తదేకం ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అందులో భాగంగా గ్రామ చెరువు పునరుద్ధరించడం, నీటి గుర్రపు డెక్క తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. గ్రామంలో ఫ్లెక్సీలు లేకుండా ప్లాస్టిక్ రహిత ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా యాత్రికులు, పర్యాటకులు తమ గోదావరి దర్శనాన్ని గుర్తుంచుకునేలా 'ఐ లవ్ గోదావరి మా తీపర్రు' పేరుతో రెండు సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 25 హోమ్ స్టేలకు సన్నాహాలు చేస్తామన్నారు.

## ఎస్ఐఆర్‌ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆత్మకూరు (నెల్లూరు), జులై 10 ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. డిజిటలైజేషన్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటికే 84శాతం డిజిటలైజేషన్ పూర్తి కావడంపై లెక్టర్ అధికారులను అభినందించారు. మిగిలిన డిజిటలైజేషన్ ప్రక్రియను శని, ఆదివారాల్లో కూడా వేగవంతంగా పూర్తిచేయాలని బిఎల్‌ఒలు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జాడతెలియని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓటర్లు, డిజిటలైజేషన్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించి తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ బి.పావని, తహసిల్దార్ పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఒ, ఇతర అధికారులు, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## 'సర్' వేగవంతం చేయండి: ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

**బుచ్చి (నెల్లూరు), జులై 10 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అలాగే 'సర్' ప్రోగ్రామ్‌ని త్వరితగతని పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని ఆమె క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి అర్జీ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అనంతరం కోవూరు నియోజకర్గంలో సర్ ప్రోగ్రామ్ పురోగతిని పరిశీలించారు. కోవూరు మండలంలో 75 శాతం, కొడవలూరులో 72.39, ఇందుకూరుపేటలో 72.2 శాతం, బుచ్చిరూరల్ 71.2 శాతం విడవలూరులో 67.54 శాతం పూర్తి కాగా బుచ్చి టౌన్‌లో కేవలం 63.4 శాతం మాత్రమే పూర్తి అయిందని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని నాయకులందరు ఈకార్యక్రమంలో చురుక్కుగా పాల్గొని ఏ వార్డులో సర్ ప్రోగ్రామ్ వెనుక బడకుండా పూర్తి స్దాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, దొడ్ల కోదండరామిరెడ్డి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఎం.వి శేషయ్య, మురళీ, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ వైద్యశాల నిర్మాణాన్ని పరిశీలించిన గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త:** అమరావతిలో నిర్మితమవుతున్న బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలను గేట్స్‌ఫౌండేషన్ ఇండియా కంట్రీ డైరెక్టర్ అర్చన వ్యాస్, సిఒఒ రావి శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాజెక్టు ఛీఫ్‌జనరల్ మేనేజర్ బాలసుబ్రమణ్యం ప్రాజెక్టుకు సంబందించిన పలు వివరాలను అర్చనకు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలనిసంస్థ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి అర్చన సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో ఎందరో క్యాన్సర్ పేషంట్‌లకు సేవలు అందిస్తున్న బసవతారకం క్యాన్సర్ వైద్యశాల వైద్యులు, సిబ్బందితోపాటు సంస్థ చైర్మన్ నందమూరి బాలకృష్ణను ఈసందర్భంగా అర్చన అభినందించారు. వైద్యశాల ప్రాజెక్టు ప్రతినిధులు అర్చనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసారు.

## పిఆర్‌సి అమలు కోసం 14న ర్యాలీ: ఆప్టా

**విజయవాడ, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పిఆర్‌సి కమిటీ నియమించి, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎంజి మెహది ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన గళం వినిపించాలని పిలుపునిచ్చారు.

## కులమే లేని ఎఫ్ఐఆర్‌లో కులాన్ని అంటగట్టిన అడ్వకేట్ శ్రవణ్: కిరణ్ రాయల్

**తిరుపతి, జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జనం కోసం, వారి సంక్షేమం కోసం పనిచేస్తున్న డిసిఎం పవన్ కళ్యాణ్‌ని టార్గెట్ చేసే జోకర్లలో శ్రవణ్ ఒక్క జోకర్‌లా తయారయ్యాడని జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ ఎద్దేవాచేశారు. కులమే లేని ఎఫ్ఐఆర్ లో కులాన్ని అంటగట్టిన అడ్వకేట్ శ్రవణ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ రెడ్లను కాపులు అని అంటున్నారని, ఈ విషయంగా కావాలంటే విజయ్ సాయిరెడ్డి, జగన్మోహన్ రెడ్డిని అడిగి తెలుసుకో అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జడా శ్రవణ్ లిల్లీపుట్ కాదు సిల్లిపుట్ అని కామెంట్స్ చేశారు. సిల్లీ పుట్ శ్రావణ్ జైలుకి వెళ్లడానికి తహతలాడుతున్నాడని, రూ.25 కోట్లు ఎన్నికల్లో ఖర్చు పెట్టామని చెబుతున్న శ్రవణ్ ఆ రూ.25 కోట్లు ఎలా వచ్చాయనేది ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వల్లే సుగాలిప్రీతి ఘటన భయటకు వచ్చిందని కిరణ్‌రాయల్ గుర్తుచేశారు. సిల్లీపుట్ అడ్వకేట్ జడా శ్రవణ్ పబ్లిసిటీ కోసమే పవన్ కళ్యాణ్ టార్గెట్ చేస్తూ.. డ్రామాలు ఆడుతున్నాడని కిరణ్ రాయల్ విమర్శించారు.

11-07pg10_11-07pg10.qxd 10/Jul/26 11:04 PM Page 1




అంబరాన్నంటిన ఫ్రాన్స్ ఆనందం

# ఫ్రాన్స్ సెమీస్ హ్యాట్రిక్

**బోస్టన్, జూలై 10:** నిరుటి రన్నరప్ ఫ్రాన్స్ సాకర్ వరల్డ్‌కప్-2026లో దూసుకుపోతోంది. 2022లో ఖతార్‌లో తృటిలో చేజారిన కప్‌ను ఈసారి సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగిన హాట్ ఫేవరెట్ ఫ్రాన్స్... ఆ దిశగా సెమీఫైనల్‌లో చేరింది. బోస్టన్ వేదికగా జరిగిన తొలి క్వార్టర్ ఫైనల్‌లో మొరాకోపై 2-0 గోల్స్‌తో చిత్తుచేసింది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడో సారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది.

### పెనాల్టీ మిస్ చేసిన ఎంబాపె

మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడు ఆట ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. చివరకు 30వ నిమిషంలో ఫ్రాన్స్‌కు గోల్ చేసే అవకాశం చిక్కింది. మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లిన ఎంబాపెను... ప్రత్యర్థి డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి ప్రమాదకరంగా అడ్డుకున్నాడు. దీంతో రెఫరీ.. ఫ్రాన్స్‌కు పెనాల్టీ ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో అడ్డుకున్నాడు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి ఇరు జట్లు గోల్ లేకుండా నిలిచాయి.

### ఎంబాపె, ఉస్మాన్ డెంబెలె గోల్స్

రెండో అర్ధభాగంలో మొరాకో వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. 60వ నిమిషంలో ఎంబాపె... బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ కార్నర్‌లోకి పంపాడు. ఈఅద్భుత గోల్‌తో ఫ్రాన్స్ 1-0ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంతో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలె... దూసుకొని అందించిన పాస్‌ను నెట్‌లోకి పంపి ఫ్రాన్స్‌కు రెండో గోల్ అందించాడు. రెండు గోల్స్‌తో వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డినా ఫలితం లేకపోయింది.



గోల్డెన్ బూట్ రేసులో ఎంబాపె

# నార్వేకు పరీక్ష.. ఇంగ్లాండ్‌కు సవాల్




**మియామి, జూలై 10:** ఫిఫా ప్రపంచకప్‌లో మరో ఆసక్తికర పోరు నేడు జరగనుంది. మియామివేదికగా జరగనున్న క్వార్టర్ ఫైనల్లో నార్వే, ఇంగ్లాండ్ జట్లు తలపడనున్నాయి. భారత కాలమాన ప్రకారం శనివారం అర్ధరాత్రి తర్వాత రెండున్నర గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానుల చూపంతా ఇప్పుడు ఈ మ్యాచ్‌పై నిలి చింది. మ్యాచ్ ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### సంచలనాల నార్వే

ఈ పోరు కేవలం రెండు జట్ల మధ్య పోటీ మాత్రమే కాదు, ప్రపంచంలోని అత్యుత్తమ స్ట్రైకర్లలో ఇద్దరైన ఎర్లింగ్ హాలాండ్, హ్యారీ కేన్ మధ్య జరిగే ప్రతిష్ఠాత్మక ద్వంద్వ యుద్ధంగా మారింది. ఇరు జట్లు ప్రీ క్వార్టర్ ఫైనల్లో అద్భుత విజయాలు సాధించిన జోష్‌లో ఉండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. నార్వే ఈ టోర్నీలో అందరినీ ఆశ్చర్యపరిచింది. గ్రూప్-ఐలో ఇరాక్‌పై 2-0గోల్స్‌తో గెలుపు బోణీ చేసిన నార్వే... సెనెగల్‌తో మ్యాచ్‌ను 1-1తో డ్రా చేసింది. చివరి లీగ్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ చేతిలో 0-2తో ఓడింది. గ్రూప్-ఐలో ఫ్రాన్స్‌తో కలిసి నాకౌట్‌కు వచ్చిన నార్వే.... రౌండ్ ఆఫ్ 32లో ఐవరీకోస్ట్‌పై 2-1తో నెగ్గింది. ఇక ప్రీ క్వార్టర్ ఫైనల్లో అయితే ఈసారి ఫేవరెట్లలో ఒకటైన ప్రపంచ ఛాంపియన్స్ బ్రెజిల్‌ను 2-1తో ఓడించి తొలిసారిగా క్వార్టర్ ఫైనల్ చేరుకుంది. ఆ మ్యాచ్‌లో హాలాండ్ రెండు గోల్స్ చేసి నార్వే జట్టును ముందుండి నడిపించాడు.

### అనుభవమే అండగా ఇంగ్లాండ్

మరోవైపు హాట్ ఫేవరేట్లలో ఒకటైన ఇంగ్లాండ్...ఈ వరల్డ్ కప్‌లో స్థాయికి తగ్గ ఆటతీరు కనబరుస్తోంది. ఇప్పటివరకు అజేయంగా ఉంది. గ్రూప్-ఎల్ లో పనామాపై 2-0గోల్స్‌తో, క్రొయేషియాపై 2-0గోల్స్‌తో నెగ్గిన ఇంగ్లాండ్... ఘనాతో గోల్ లెస్ డ్రా చేసుకుంది. గ్రూప్-ఎల్ అగ్రస్థానంతో నాకౌట్‌కు వచ్చిన ఇంగ్లాండ్... రౌండ్ ఆఫ్ 32లో డీఆర్ కాంగోపై 2-1తో గెలుపొందింది. ఇక అతిథ్య మెక్సికోను దాని సొంత గడ్డపై 3-2తో ఓడించి ఉత్కంఠ విజయంతో క్వార్టర్ ఫైనల్ వచ్చింది. కోచ్ థామస్ టుచెల్ వ్యూహాలు, కెప్టెన్ హ్యారీ కేన్ నాయకత్వం జట్టుకు పెద్ద బలంగా నిలుస్తున్నాయి.

### హాలాండ్ వర్సెస్ కేన్ హ్యారీ

ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ హాలాండ్-కేన్ హ్యారే. హాలాండ్ ఇప్పటికే ఈ టోర్నీలో ఏడు గోల్స్ చేసి అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. మరోవైపు కేన్ కీలక సమయాల్లో గోల్స్ సాధిస్తూ ఇంగ్లాండ్‌కు విజయాలు అందిస్తున్నాడు. ఇద్దరూ క్లబ్ ఫుట్‌బాల్ ఇంగ్లాండ్‌లోనే ఆడటం ఈ పోరుకు మరింత ఆసక్తి తీసుకొచ్చింది.

చరిత్ర పరంగా చూస్తే ఇంగ్లాండ్‌కే ఆధిక్యం ఉంది. ఇరు జట్లు ఇప్పటివరకు 12 సార్లు తలపడగా ఇంగ్లాండ్ ఏడు విజయాలు సాధించింది. నార్వే రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. అయితే ఈసారి నార్వే గత రికార్డులను మార్చే సంకల్పంతో బరిలోకి దిగుతోంది. అనుభవం, సమతూకమైన జట్టు కూర్పు కారణంగా ఇంగ్లాండ్ స్వల్ప ఫేవరెట్‌గా కనిపిస్తోంది. అయితే హాలాండ్, ఓడెగార్డ్ వంటి ఆటగాళ్ల మ్యాచ్‌ను ఏ క్షణంలోనైనా మలుపుతిప్పే సామర్థ్యం కలిగి ఉండటంతో నార్వేను తక్కువ అంచనా వేయలేం. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీస్‌లో అర్జెంటీనా -స్విట్జర్లాండ్ మ్యాచ్ విజేతతో తలపడనుంది. అందుకే ఈ క్వార్టర్ ఫైనల్‌ను అత్యంత ఆసక్తికర పోరుగా అభిమానులు ఎదురుచూస్తున్నారు.


# స్మృతి ట్రిపుల్ సెంచరీ; లార్డ్స్‌లో శతకం మిస్



**లండన్, జులై 10:** లార్డ్స్ వేదికగా భారత్ -ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య జరుగుతున్న ఏకైక టెస్ట్‌లో ఓపెనర్ స్మృతి మంధాన అరుదైన ఘనత సాధించింది. భారత్ తరపున 300అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన మూడో మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. 2013లో బంగ్లాదేశ్‌పై టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మంధాన.. ఇప్పటివరకు అన్ని ఫార్మాట్లలో కలిపి 300 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 9 టెస్టులు, 120 వన్డేలు, 171 టీ20 లున్నాయి. మహిళల క్రికెట్ చరిత్రలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా హర్మన్ ప్రీత్(374) అగ్రస్దానంలో ఉండగా..తర్వాత స్థానాల్లో సూజీ బేట్స్ (370), ఎలీస్ పెర్రీ(349), మిథాలీ రాజ్(333) ఉన్నారు.

కాగా సిడ్నీ టెస్ట్‌లో భారత్ విమెన్స్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 275 మార్కు దాటింది. స్మృతి మంధాన(108 బంతుల్లో 83) తృటిలో సెంచరీ చేజార్చుకోగా.. కెప్టెన్ హర్‌ప్రీత్(58), దీప్తీశర్మ (56) అర్ధసెంచరీలతో రాణించారు. జిమీ రోడ్రిగ్స్ 35 రన్స్ చేసింది.

## తొలిసారి వింబుల్డన్ ఫైనల్లో జ్వెరెవ్



లండన్: జర్మనీ రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ తొలిసారి వింబుల్డన్ ఫైనల్లో ప్రవేశించాడు. తొలి సెమీఫైనల్లో బ్రిటిష్ వైల్డ్‌కార్డ్ ఆటగాడు ఆర్థర్ ఫెరీని 7-6, 6-2, 6-4 తేడాతో ఓడించాడు. సొంతగడ్డపై ఫైనల్ చేరాలన్న ఫెరీ ఆశలకు బ్రేక్ వేశాడు. మొదటి సెట్ చెమటోడ్చి నెగ్గిన ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ జ్వెరెవ్... తరువాతి రెండు సెట్లను అలవోకగా కైవసం చేసుకున్నాడు. 2గంటల 14 నిమిషాల్లో మ్యాచ్ ముగించాడు. జ్వెరెవ్‌కు ఇది అయిదో గ్రాండ్ స్లామ్ ఫైనల్.

## భారత్‌లో బిగ్‌బాష్ లీగ్ ఆరంభ మ్యాచ్

**మెల్‌బోర్న్, జులై 10:** ఆస్ట్రేలియా టీ20 టోర్నీ బిగ్ బాష్ లీగ్ ప్రారంభ మ్యాచ్ డిసెంబర్ 12న చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరగనుంది. 2026-27 సీజన్ మొదటి మ్యాచ్‌ను భారత్‌లో నిర్వహించబోతున్నట్లు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, భారత ప్రధాని మోడీ సంయుక్తంగా చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కోర్చర్స్ జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియా వెలుపల జరగబోతున్న మొట్ట మొదటి బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ ఇదే. అలాగే భారత్‌లో నిర్వహించబడుతున్న తొలి విదేశీ క్రికెట్ లీగ్ మ్యాచ్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. మిగతా బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్‌లు ఆస్ట్రేలియాలోనే డిసెంబర్ 15 నుంచి యథావిధిగా జరుగుతాయి.

# ఫ్రాన్స్ కెప్టెన్ నయా చరిత్ర
## సెంచరీ క్లబ్‌లో ఎంబాపె


**బోస్టన్, జులై 10:** క్వార్టర్ ఫైనల్లో మొరాకోపై చేసిన గోల్‌తో ఫ్రాన్స్ కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున ఇప్పటివరకు ఎంబాపె వ్యక్తిగతంగా 64 గోల్స్ చేశాడు. మరో 36గోల్స్‌కు అసిస్టులు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని కిలియన్ ఎంబాపె అందుకున్నట్లు అయింది.

సాకర్ ప్రపంచకప్‌లు (2018, 2022, 2026)లలో ఎంబాపె గోల్స్ సంఖ్య 20కి చేరింది. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్ టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు. ప్రస్తుత 2026 ప్రపంచకప్‌లో ఎంబాపెకు ఇది 8వ గోల్. దీంతో మెస్సీతో కలిసి ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా గోల్డెన్ బూట్ రేసులో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# 7.26 బిలియన్ డాలర్లు పెరిగిన ఫారెక్స్ ఖజానా

**న్యూఢిల్లీ, జులై 10:** దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఈనెల3తో ముగిసిన వారంలో 7.26 బిలియన్ అమెరికన్ డాలర్లు పెరిగి 674.193 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం వెల్లడించింది. అంతకుముందు వారంలో దేశ ఫారెక్స్ నిల్వలు 5.654 బిలియన్ డాలర్లు తగ్గి 666.933 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయి అయిన 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అనంతరం మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు పెరగడం, రూపాయిపై ఒత్తిడి అధికమవడం వల్ల ఆర్‌బీఐ డాలర్ల విక్రయం ద్వారా విదేశీ మారక మార్కెట్లో జోక్యం చేసుకోవాల్సి రావడంతో ఫారెక్స్ నిల్వలు వరుస వారాల పాటు తగ్గుముఖం పట్టాయి. విదేశీ మారక నిల్వలను పరిరక్షించేందుకు విదేశీ పర్యటనలను తగ్గించాలని, ఇంధన వినియోగాన్ని పరిమితం చేయాలని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను నివారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 11 నుంచి పలు సందర్భాల్లో దేశ ప్రజలకు విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈనెల 3తో ముగిసిన వారానికి సంబంధించిన ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం, ఫారెక్స్ నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 4.51 బిలియన్ డాలర్లు పెరిగి 545.578 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అమెరికన్ డాలర్ల రూపంలో లెక్కించే ఈ విదేశీ కరెన్సీ ఆస్తుల్లో యూరో, పౌండ్ స్టెర్లింగ్, జపాన్ యెన్ వంటి ఇతర ప్రధాన కరెన్సీల విలువల్లో వచ్చిన పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుంది.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నికరలాభం 2020 కోట్లు




**ముంబై:** ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే బ్యాంక్ నికర లాభం 26.8శాతం పెరిగి రూ.1,593కోట్ల నుంచి రూ.2,020కోట్లకు చేరుకుంది. బ్యాంకు ప్రధాన ఆదాయమైన నికర వడ్డీ కూడా 14.5శాతంవృద్ధి చెంది రూ.3,292 కోట్ల నుంచి రూ.3,770 కోట్లకు పెరిగింది. రుణాలపై వచ్చే ఆదాయం స్థిరంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణమని బ్యాంకు తెలిపింది. ఆపరేటింగ్ పనితీరు కూడా మెరుగుపడింది. ఆపరేటింగ్ లాభం ఏడాది ప్రాతిపదికన 21.3 శాతం పెరిగి రూ.2,570 కోట్ల నుంచి రూ.3,117 కోట్లకు చేరుకుంది. ఇతర ఆదాయం 25 శాతం పెరిగి రూ.825 కోట్ల నుంచి రూ.1,029 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి వరుసగా రెండో త్రైమాసికంలోనూ 1.45 శాతం వద్దనే కొనసాగగా, నికర ఎన్‌పిఎలు కూడా 0.13 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. ఈ త్రైమాసికంలో కేటాయింపులు రూ.840 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో ఇవి రూ.867 కోట్లు ఉండగా, గత త్రైమాసికంలో రూ.617 కోట్లుగా నమోదయ్యాయి. జూన్ 30, 2026తో ముగిసిన త్రైమాసికంలో కోవిడ్19కు సంబంధించిన అత్యవసర ప్రొవిజన్లలో రూ.250 కోట్లను తిరిగి రద్దు చేసినట్లు బ్యాంక్ తన నియంత్రణ సంస్థలకు సమర్పించిన నివేదికలో వెల్లడించింది.

## ఐదు ఐపీవోలకు సెబీ గ్రీన్ సిగ్నల్




**ముంబయి, జులై 10:** మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా శుక్రవారం ఐదు కంపెనీల ఐపీవో ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. టోన్స్ ఇమేజింగ్ ఇండియా లిమిటెడ్, మాగ్రీ రిటైల్ లిమిటెడ్, రెంటోమోజో లిమిటెడ్, జెట్‌వర్క్ మాన్యుఫ్యాక్చరింగ్ బిజినెస్ లిమిటెడ్, గుజరాత్ విక్టరీ ఫోర్జింగ్స్ లిమిటెడ్ సంస్థలకు సంబంధించిన డ్రాఫ్ట్ పత్రాలపై సెబీ అబ్జర్వేషన్ లెటర్ జారీ చేసింది. సెబీ పరిభాషలో ఇది తుది ఆమోదంగా పరిగణిస్తారు. జెట్‌వర్క్ మాన్యుఫ్యాక్చరింగ్ బిజినెస్‌జెట్‌వర్క్ ఐపీవోలో తాజా ఈక్విటీ షేర్ల జారీ తో పాటు ప్రస్తుత వాటాదా రులు విక్రయించే ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉండే అవకాశం ఉంది. ఐపీవో పరిమాణం, కంపెనీ విలువ వంటి తుది వివరాలు బుక్ బిల్డింగ్ ప్రక్రియ ద్వారా నిర్ణయించబడతాయి. కంపెనీలో ప్రస్తుతం ఖోస్లా వెంచర్స్, బైలీ గిఫోర్డ్, రాకేష్ గంగ్వాల్, యాక్సెల్, పీక్ శ్రీజు, గ్రీన్‌ఓక్, లైట్‌స్పీడ్ వంటి ప్రముఖ పెట్టుబడిదారులు ఉన్నారు. జెట్‌వర్క్ సాంకేతికత ఆధారిత తయారీ వేదికను నిర్వహిస్తోంది.

పరిశ్రమల నుంచి వచ్చే డిమాండ్‌ను వివిధ సరఫరాదారులు, తయారీ యూనిట్లతో అనుసంధానం చేస్తుంది. టోన్స్ ఇమేజింగ్ ఐపీవోలో ప్రమోటర్ వాటాదారులు 19.60 లక్షల ఈక్విటీ షేర్లు, ప్రమో టర్ గ్రూప్ వాటాదారు 3.39 లక్షల షేర్లు, ఇన్వెస్టర్ వాటాదారులు 1.56 కోట్లకు పైగా ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రస్తుతం అరవింద్ లక్ష్మీకుమార్, అంకిత్ కుమార్, సిసీలియా డిసౌజా సంస్థ ప్రమోటర్లుగా ఉన్నారు. ప్రపంచ రక్షణ రంగ ప్రాజెక్టులు, ఉత్పత్తుల రూపకల్పన, నిధుల సమీకరణలో వీరికి విశేష అనుభవం ఉంది. గుజరాత్ విక్టరీ ఫోర్జింగ్స్ ఐపీవోలో 65 లక్షల వరకు తాజా ఈక్విటీ షేర్ల జారీ, 1.32 కోట్ల వరకు ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్‌తో వస్తోంది. ఒక్కో ఈక్విటీ షేరు ముఖ విలువ రూ.10గా నిర్ణయించారు.




# స్టాక్ మార్కెట్లలో జోష్
## ర్యాలీ తీసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, జులై 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. అన్ని రంగాల్లో కొనుగోళ్ల జోరుతో నిఫ్టీ 24,200 మార్క్‌ను అధిగమించి ముగిసింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా మంచి ర్యాలీ నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఈలోని రంగాల వారీ సూచీల్లో నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ మినహా మిగిలిన అన్ని సూచీలు లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంక్ షేరు 10శాతానికి పైగా పెరిగి నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలో అగ్రగామిగా నిలిచింది. టీసీఎస్ జూన్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం, ఐటీ రంగంలో డిమాండ్ మెరుగుపడుతున్నట్లు సంస్థ సంకేతాలు ఇవ్వడంతో ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి.

ముడి చమురు ధరలు తగ్గడం, రూపాయి బలపడటం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 827.57 పాయింట్లు పెరిగి 77,569.39 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 244.10 పాయింట్లు లాభపడి 24,206.90 వద్ద స్థిరపడింది. వరుసగా రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ మొత్తం 1.35శాతం, నిఫ్టీ 1.33శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.36 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 1.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.85 శాతం లాభపడటం నిఫ్టీకి ప్రధాన బలంగా నిలిచింది. విస్తృత మార్కెట్లో ప్రధాన సూచీల కంటే మెరుగైన ప్రదర్శన కనిపించింది. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 1.40 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.20 శాతం పెరిగాయి. మార్కెట్‌లో కొనుగోళ్ల ర్యాలీ స్పష్టంగా కనిపించింది.

ఎన్‌ఎస్‌ఈలో 2,339 షేర్లు లాభపడగా, 973 షేర్లు నష్టాల్లో ముగిశాయి. మరో 98 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. కమోడిటీలు, కరెన్సీ మార్కెట్‌సెప్టెంబర్ 2026 డెలివరీకి బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 10 సెంట్లు తగ్గి 76.20 డాలర్లకు చేరింది. భారత్ 10 సంవత్సరాల ప్రభుత్వ బాండ్ రిటర్నులు 6.754శాతం నుంచి 6.711 శాతానికి తగ్గింది. విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో డాలర్‌తోపోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. రూపాయి విలువ గత ముగింపు 95.4700తో పోలిస్తే 95.3200వద్ద ట్రేడైంది. ఆగస్టు 5,2026 డెలివరీకి ఎంసీఎక్స్ బంగారం ఫ్యూచర్స్ ధర 0.74 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,44,222కు చేరింది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన షేర్లుటాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేరు 0.90 శాతం పెరిగింది. ఇండియన్ బ్యాంక్ షేరు 10.11 శాతం ఎగసింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 2.43 శాతం లాభపడింది. ముత్తూట్ మైక్రోఫిన్ షేరు 13.19 శాతం జంప్ చేసింది. ఆనంద్ రాఠీ వెల్త్ 2.12శాతం పెరిగింది. హ్యుందాయ్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ నుంచి అంతర్జాతీయ కాంట్రాక్టు దక్కడంతో అయాన్ ఎక్స్ఛేంజ్ ఇండియా షేరు 17.38శాతంఎగిసింది. నికర లాభం 59.9 శాతం తగ్గడంతో ఐమ్‌కో ఎలెకాన్ షేరు 1.72 శాతం పడిపోయింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుంచి రూ.18.54 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందడంతో రైల్‌టెల్ కార్పొరేషన్ షేరు 2.31 శాతం పెరిగింది. సుమారు 51.98 మిలియన్ డాలర్లు విలువైన అంతర్జాతీయ ఆర్డర్ దక్కడంతో హెచ్‌ఎఫ్‌సీఎల్ షేరు 0.57 శాతం లాభపడింది. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో ప్రమోటర్లకు చెందిన 41.33 శాతం వాటాను రూ.1,550 కోట్ల నగదు ఒప్పందంతో కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించడంతో అపోలో మైక్రో సిస్టమ్స్ షేరు 2.57 శాతం పెరిగింది. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ షేరు 3.92 శాతం క్షీణించింది.

# ఐదేళ్లలో 5 వేలు జీసీసీలు సాధ్యమే




కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 10:** దేశంలో 2030 నాటికి ఐదువేల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్న లక్ష్యం సాధ్యమేనని, వాస్తవికమైనదేనని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జీసీసీల తదుపరి విస్తరణ మెట్రో నగరాలకే పరిమితం కాకుండా రెండు, మూడోశ్రేణి నగరాలకు విస్తరించడంపైనే ఆధారపడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. సీఐఐ నిర్వహించిన జాతీయ జీసీసీ బిజినెస్ సమ్మిట్‌లో ప్రసంగించిన కేంద్ర ఆర్థికమంత్రి.. ప్రపంచంలోని ఫార్చ్యూన్2000 కంపెనీలలో దాదాపు మూడింట రెండొంతుల సంస్థలు ఇంకా భారత్‌లో జీసీసీలను ఏర్పాటు చేయలేదని, దీంతో ఈ రంగంలో వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన పలు విధానపరమైన సంస్కరణలు జీసీసీల విస్తరణకు ఊతమిస్తాయని తెలిపారు.

ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్ విధానాన్ని సరళీకరించడం, సేఫ్ హార్బర్ నిబంధనలను విస్తరించడం, అడ్వాన్స్ ప్రైసింగ్ మెకానిజాన్ని వేగవంతం చేయడం, సిటీ ఎకనామిక్ రీజియన్లు, యూనివర్సిటీ టౌన్‌షిప్‌లు, అర్బన్ చాలెంజ్ ఫండ్ వంటి చర్యలు జీసీసీల పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడతాయని నిర్మలా సీతారామన్ చెప్పారు. జీసీసీలు కేవలం అగ్రశ్రేణి నగరాలకే పరిమితం కావొద్దని పేర్కొన్న సీతారామన్, చండీగఢ్, వారణాసి, విశాఖపట్నం వంటి నగరాలు కూడా జీసీసీ కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం దాదాపు 10 రాష్ట్రాలు ప్రత్యేక జీసీసీ విధానాలను ప్రకటించాయని ఈ సదస్సులో 14కు పైగా రాష్ట్రాలు పాల్గొనడం ప్రాంతీయ ప్రభుత్వాల ఆసక్తిని ప్రతిబింబిస్తోందని ఆమె తెలిపారు. విజ్ఞాన ఆధారిత పరిశ్రమలకు అనుకూలమైన ప్రత్యేక పారిశ్రామిక వాతావరణాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులతో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు.

దేశంలోని జీసీసీలు ఏటా సుమారు 100 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయని వెల్లడించారు. ఇప్పటికే ఫోర్బ్స్2000 జాబితాలోని 500కుపైగా కంపెనీలున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీలలో దాదాపు సగం భారత్‌లోనే ఉండగా, రోజుకు సగటున ఒక కొత్త జీసీసీ దేశంలో ప్రారంభమవుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభమవుతున్న కొత్త జీసీసీలలో సగానికి పైగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారితంగా పనిచేస్తుండటంవిశేషమని కేంద్రమంత్రి చెప్పారు.




# మ్యూచువల్ ఫండ్లలో 29వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 10:** దేశీయంగా చురుకుగా ఉన్న ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరిగాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా ఆంఫీ విడుదల చేసిన డేటాచూస్తే జూన్‌లో యాక్టివ్ ఈక్విటీ ఫండ్లలో రూ.28,973.41 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. మే నెలలో ఈ మొత్తం రూ.22,907.77 కోట్లుగా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు నమోదైన అత్యల్ప నెలవారీ ఈక్విటీ పెట్టుబడులు మే నెలలోనే నమోదయ్యాయి. మొత్తం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో నికర ఉపసంహరణలు జూన్‌లో రూ.52,948.78 కోట్లకు తగ్గగా, మేలో అవి 64,021.17కోట్లుగా ఉన్నాయి. జూన్ నెలలో దాదాపు అన్ని ఈక్విటీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెరిగాయి. ముఖ్యంగా మిడ్‌క్యాప్ ఫండ్లు పెట్టుబడిదారులను అత్యధికంగా ఆకర్షించాయి.

లార్జ్‌క్యాప్ ఫండ్లలో జూన్‌లో రూ.2,067.48 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. మేలో ఈ మొత్తం రూ.1,592.93 కోట్లుగా ఉంది. మిడ్‌క్యాప్ ఫండ్లలో జూన్‌లో రూ.6,090.17 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మేలో ఇవి రూ.4,385.06కోట్లుగా నమోదయ్యాయి. స్మాల్‌క్యాప్ ఫండ్లలో జూన్‌లో రూ.5,601.96 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. అంతకుముందు నెలలో రూ.6,263.56 కోట్లుగా ఉండటంతో స్వల్ప తగ్గుదల కనిపించింది. ఫ్లెక్సీక్యాప్ ఫండ్లలో జూన్‌లో రూ.5,231.31 కోట్ల పెట్టుబడులు నమోదుకాగా, సెక్టోరల్, థీమాటిక్ ఫండ్లలో కూడా పెట్టుబడులు పెరిగి జూన్‌లో రూ.1,469.26 కోట్లకు చేరాయి. డెట్ మ్యూచువల్ ఫండ్లలో గత నెలలో రూ.1.09 లక్షల కోట్ల నికర విత్‌డ్రాలున్నాయి. ఓవర్‌నైట్ ఫండ్ల నుంచి జూన్‌లో రూ.10,579.58 కోట్లు విత్‌డ్రాకాగా లిక్విడ్ ఫండ్ల నుంచి రూ.42,293.29 కోట్ల నికర ఉపసంహరణలు నమోదయ్యాయి. హైబ్రిడ్, ప్యాసివ్ ఫండ్ల పరిస్థితిహైబ్రిడ్ పథకాలలో జూన్‌లో రూ.12,892.76కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. మేలో ఇవి రూ.16,538.47 కోట్లుగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14